(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఆ ఇనిస్టిట్యూషన్ ఒప్పుకోలేదు, ఈ ఇన్‌స్టిట్యూషన్ ఒప్పుకోలేదు అనే చానికంటె సైట్ ఎలాట్ చేసి ఫైనాన్షియల్ ఎయిడ్ యిండివిడ్యుయల్‌గా ఎలాట్ చేసి కట్టుకోడానికి అవకాశం యిస్తే వేగం జరిగిపోతుంది. ఎవరి లెస్ట్‌తో వారు చేసుకుంటారు కంట్రాక్టరుకు యివ్వడం, వారి తాలూకు లాభం, బేరసారాలు యివన్నీ మా మీద పెట్టకుండా డైరక్టుగా సైట్ యిచ్చి లోన్ యిచ్చే ఎరేంజ్‌మెంట్ చేస్తారా?

(శ్రీ డి. సత్యనారాయణ :—చాలప్రధానమైన డిమాండ్, శాసనసభ్యుల గృహనిర్మాణ కార్యక్రమాన్ని ఎవరు చేపట్టాలి అనే ఆలోచన లేకుండా ఒక శంఖుస్థాపన జరిగింది. రెండవ శంఖుస్థాపన జరిగింది. మూడవ శంఖుస్థాపన జరిగింది. మూడు ఉగాదులు జరిగిపోయాయి హైదరాబాద్ నగర నిర్మాణ సంస్థకు అప్పగించారు. వారు ఏదో ప్లాన్స్ తయారు చేసి మూడపవంతు డబ్బు ఇనిషియల్‌గా కట్టాలి అన్నారు. ఇంతవరకు ఏమి జరగలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నది. ఒక యించ్ కదల లేదు. స్థలం గృహ నిర్మాణానికి అనుకూలంగా లేదు కాబట్టి ఇళ్ల నిర్మాణం ఖరీదు పెరిగింది. ఆ భూమిలో ఒకే రకం యిళ్ల నిర్మాణం జరగదు. ఎక్కడైతే హెచ్.ఐ.జి., ఎక్కడైతే ఎమ్.ఐ జి, యిళ్ళు కట్టడానికి వీలు ఉంటుందో అక్కడ ఆ సైవ్ యిళ్ళకు కేటాయించండి. స్థలాలు ఎవరికి కావాలో వారికి స్థలాలు కేటాయించండి, దీనికి ఏదైనా తుది నిర్ణయం చేయడానికి గాని డబ్బు వాపసు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

11-00 a.m.

(శ్రీ ఎన్. విజయరామరాజు :—మిస్టర్ స్పీకర్, సర్ ప్రభుత్వం వారు ఆనాడు—శాసనసభ్యులకు మేము గృహాలు కట్టి యిస్తాము—అన్నారు, ఆ ప్రకారం మేము రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ కూడా కట్టడం జరిగింది. ఆనాడు మాకు వాగ్దానం చేసి, ఇన్‌స్టాల్‌మెంట్సు కట్టించుకుని, యీనాడు ప్రభుత్వం శాసన సభ్యులకు గృహాలు కట్టి యివ్వడంలో ఎందుకు వెనక్కి పోతున్నదో అర్థం కావడం లేదు. ఇది క్లియర్‌గా ప్రభుత్వం శాసన సభ్యులను కూడా బ్లాక్ మెయిల్ చెయ్యడం కిందకు వస్తుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :—అధ్యక్షా, మంత్రిగారు—జూబిలీ హిల్స్‌లో సైట్—రాక్ పరిగా లేదు, విజయవాడ రోడ్డులో కట్టడానికి ప్రపోజల్ వున్నదని అన్నారు. జూబిలీ హిల్స్‌లో కట్టడానికి వీలు లేకపోతే, అక్కడ ప్లాట్స్ అయినా కావలసిన వారికి ఇచ్చెయ్యాలి. ఎవరికి హౌసెస్ కావాలో వారికి వేరే ప్రపోజల్ పెట్టవచ్చు. మొట్టమొదట-కట్టడానికి వీల్లులేని వారికి, ప్లాట్స్ అయినా ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. సుందరయ్య .—అధ్యక్షా, డబ్బు లేనటువంటి, బాధపడుతున్నటువంటి-ఇప్పుడు వున్న కాలం పూర్తి అయిన తరువాత మళ్లీ గావడానికి అవకాశం లేని ఎం.ఎల్.ఏస్‌కు, ఎమినిటీస్ క్రింద, వారికి సహాయం చెయ్యాలనే ఉద్దేశంతో అటువంటి వారికి ఇళ్ళు కట్టియిస్తే ప్రజలకు కొంతవరకైనా సమాధానం చెప్పుకోవచ్చు. అదిగాకుండా, ఎం. ఎల్. ఏస్ అందరికీ—వారి నియోజకవర్గంలోను, హైదరాబాద్ సిటీలోను మూడు నాలుగు ఇళ్ళు వుండి, ఆస్తులు వున్నటువంటి వారికి కూడా కలిపి, ఎం.ఎల్.ఏస్ అందరికి ఇళ్ళు కట్టించే పథకం తీసుకురావడం ప్రభుత్వం చేసిన మొదటి పొరపాటు. ఇది ఏ కారణవల్లనైతేనేమి వదులుకున్నప్పుడు ప్రభుత్వాన్ని అభినందించడం పోయి, మాకు కూడా ఇవ్వమని అడగడం వల్ల—లెజిస్లేటర్సుకు నీతి నియమాలున్నాయా అని ప్రజలు తీట్టుకోవడానికి అవకాశం మేర్పడుతుంది. ఇది ప్రజలకు అసహ్యంగా కనబడుతుంది. కావాలనుకున్నవారు, డబ్బువున్న వారు కలిసి కోఆపరేటివ్ సొసైటీగా ఏర్పాటు చేసుకోవడం వేరు. రెండు మూడు ఇళ్లు వున్నవారితో సహా అందరికి ప్రభుత్వ డబ్బు ఖర్చుపెట్టి ఇళ్లు కట్టే పథకం మానుకోవడం మంచిది. ఇది తప్పు పద్ధతి, మానుకోవాలని మరొకసారి చెబుతున్నాను.

(శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట):-అధ్యక్షా, రౌద్రినామ సంవత్సరంలో యిది మొదలు పెట్టారు. రౌద్రి అయిపోయింది. దుర్మతి వస్తున్నది. మంచి బుద్ధితో చేపట్టి చెయ్యవలసిందిగా లెజిస్లేటర్సు అడుగుతున్నారు. సుందరయ్యగారు అక్కర్లేదని చెప్పారు. కొంతమంది డబ్బులు చెల్లించారు; దానికి ఇంటరెస్టు లేదు. మీరు సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవడం అవసరం. డబ్బులు వాపసు ఇవ్వడమో లేక స్థలం ఇవ్వడమో; ఒక నిర్ణయం త్వరగా తీసుకుంటారా?

(శ్రీ వి. బి. తిరుమలయ్య (విశాఖపట్నం):—అధ్యక్షా, వెంగళరావుగారు ఉన్నప్పుడు వంద రూపాయలు కట్టడం జరిగింది. చెన్నా రెడ్డిగారి ప్రభుత్వంలో పది వేల రూ.లు కట్టి ఒక సంవత్సరం అవుతుంది. దానికి నష్టపరిహారం కట్టి ఇస్తారా లేక వెంటనే నిర్మించి ఇస్తారా? మూడా కట్టి ఇస్తుందని డబ్బు తీసుకున్నారు. అది ఇవ్వడు పోయిందా? అందులో ఎంతమంది డబ్బు కట్టారు? ఎంత జమ అయింది? ఆ వివరాలు చెప్పాలి.

(శ్రీ కాల్ రెడ్డి అంకారెడ్డి (డిచ్‌పల్లి):—అధ్యక్షా, ప్రైవేట్ పార్టీస్ కోఆపరేటివ్ సొసైటీస్‌గా ఏర్పడి కాలనీస్ ఏర్పాటు చేసుకోడానికి అవకాశం కల్పిస్తున్నప్పుడు శాసనసభ్యులతో డబ్బు కట్టించుకుని, ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కలుసుకున్నప్పటికి, ఎందుకని లెజిస్లేటర్సుకు కట్టకుండా పూరుకున్నారో మంత్రిగారు చెప్పాలి.

(శ్రీ బి. నిరంజనరావు:—అధ్యక్షా, రోజు రోజుకి ధరలు పెరుగుతున్నాయి. కనీసం రేపు ఉగాది నాటికైనా దీనిపై ప్రభుత్వం ఒక స్థిరమైన అభిప్రాయాన్ని తెలియజేస్తుందా?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—అధ్యక్షా, దీనికి సంబంధించి ఒక కాబినెట్ సబ్-కమిటీని వేశాము. ఏ సభ్యుడయినా తాను కట్టిన డబ్బు వాపసు తీసుకోదలచుకుంటే అందుకు ఆక్షేపణ లేదు.

(శ్రీ ఎ. రాజారాం:—తీసుకోము.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—హుడా వారు మొదట ఇచ్చిన స్కీమును రిమోడిఫై చేశారు. రిమోడిఫై ఐన తరువాత ఆయా ప్లెప్ వారి హౌసెస్ నిర్మాణం ఖర్చు వివరాలు మారాయి. వాటిని ఒప్పుకుంటారా? అని అడగడం అది ఒప్పుకోకపోతే డబ్బు వాపసు తీసుకోమని చెప్పడం జరిగింది. చాలా మంది వాపసు తీసుకున్నారు. వాపసు తీసుకున్నందువల్ల వారి దరఖాస్తులు కన్సిడర్ చెయ్యమని కాదు. సుందరయ్యగారు వెలిబుచ్చిన దృక్పథం విషయంలో-ఇతర కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీస్‌కు సంబంధించి ప్రభుత్వం ఏవిధంగా సహకారం అందజేస్తున్నదో అదే పద్ధతిలో దీనికి కూడ అందజేయాలనేగాని, వారు చెప్పిన దృక్పథం పద్ధతిలో ఏ మాత్రం కాదని మనవిజేస్తున్నాను. ఆ పరిధిలోనే వీలైనంతవరకూ శాసనసభ్యులకు సిటీలో, గృహవసతి కల్పించాలనీ, ఉద్దేశం. తద్వారా కన్‌జెషన్ కూడా రిలీవ్ అవుతుందని ప్రయత్నిస్తున్నాం.....

re: (2) Fire Accident at Sarvapuram Village, Mulug Taluk, Warangal District

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్దనరెడ్డి):—అధ్యక్షా, వరంగల్లుజిల్లా, ములుగు తాలూకా, సర్వాపూరు గ్రామంలో 28-2-1981 తేదీన అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 167 గుడిసెలు, 5 పాఠీక పక్కా ఇళ్లు, 25 పశువుల కొట్టాలు, 18 గడ్డి వాములు దగ్ధమయ్యాయి. మానవ ప్రాణ నష్ట మేమీ సంభవించలేదు. కాని 42 పశువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. రూ. 8,88,050 ల మొత్తం ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేసారు. మొత్తం 172 కుటుంబాలకు నష్టం వాటిల్లింది. వీటిలో 84 కుటుంబాలు హెచ్యూలు తెగకు, 114 కుటుంబాలు వెనుకబడిన తరగతులకు, 24 కుటుంబాలు ఇతరులకు చెందినవి. బాధితులకు ఒక్కొక్కరికి వెంటనే రూ. 150 ల సహాయాన్ని మంజూరు చేయడం జరిగింది. ఇంతే కాకుండా వారికి ఆహార ధాన్యాలను కూడా ఏర్పాటు చేసారు. అట్టి అగ్ని ప్రమాద బాధితులకు పునరావాసం కల్పించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిపై నిర్ణయం తీసికొన్నదన్న వెంటనే వీరికి పునరావాసం కల్పించే చర్యలు తీసికోబడతాయి.

(శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఇది హైరిబల్ గ్రామం. అడవికి సమీపంగా ఉన్నది. వీరిచ్చేరు. 150 లు సరిపోవు. ఉచితంగా కలప ఇచ్చే సౌకర్యం కలగజెయ్యాలి. అలాగే, ముఖ్యమంత్రిగారి ప్రత్యేక నిధి నుంచి గాని, మరొక రకంగాగాని పెద్దయెత్తున సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

re: Non-release of Thungabhadra Water to the Pennar/Kanigiri Reservoir.

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—నేను కలెక్టరుతో మాట్లాడి కలవ ఏర్పాటు చేస్తాను. చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి కూడ సహాయం అందజేయవలసిందిగా కలెక్టరుగారు కూడ అడిగారు. ఆది కూడ ఆలోచన చేస్తాం.

re: (3) No-release of Tungabhadra Water to Pennar/Kanigiri Reservoir

Sri G. V. Sudhakar Rao :—Mr. Speaker Sir, As a result of the special efforts made by the Principal Secretary, Irrigation and Power and Chief Engineer, Major Irrigation and General, Andhra Pradesh additional waters are being supplied to the Pennar delta has been got through the Tungabhadhra Reservoir from 28-2-1981 to supply to Pennar Delta ayacut and improve the the conditions for drinking water to the villages. Additional water from Tungabhadra River is being drawn into K.C. Canal at the rate of 2,820 cusecs from 2-3-1981 at Tungabhadhra Dam. This becomes 2,300 cusecs at Sunkesla due to river regeneration. While the actual entitlement of the K. C. Canal is only 17,000 cusecs. actual requirement is 21,000 cusecs including river regeneration. Additional water of thousand cusecs were into the Pennar River at Adinimmayapalli ayacut to the Kondu River from 7-3-1981. 11-10 a.m

Instructions were given to the Executive Engineer, Kurnool Division, Nandyal who is incharge of the K.C. Canal system to let out water into Pennar river on top priority by preventing wasteful withdrawals in K.C. Canal The Superintending Engineer., Irrigation Circle, Chittoor has also been instructed to take all precautionary measures to prevent any unauthorised drawal of water en route.

The subject was disussed by the Principal Secretary. Irrigation and Power, Chief Engineer. Major Irrigation and General. Andhra Pradesh is the Chairman and the Secretary and other Officers of the Tungabhadra Board met on 9-3-1981 at Hyderabad,and it was agreed to continue release of additional waters to Pennar delta through the K.C. Canal at the rate of thousand cusecs upto 18-3-1981.

The Water released into the Pennar river has been absorbed by the dry river bed and farmers have also drawn some water, and with great difficulty some water is allowed into Somasila project upto 15-3-1981 afternoon. Additional water being released from Tungabhadra resevoir upto 18-3-1981 is included the supply of water at Nellore Anicut upto 26-3-1981. By releasing additional waters from Tungabhadra Reservoir into Pennar River, it is hoped that the ayacut under Pennar Delta which is suffering will be benefited to a large extent, while at the same time providing water for domestic use along the river.

I have the latest information Sir. The following is the latest information further received from the Chief Engineer, Major Irrigation and General who is camping at Cuddaph late in the night which is given below as supplementary statement on the issue :

During the investigation of the Chief Engineer, Major Irrigation and General at Kurnool Cuddapah Canal for about a length of 15 miles of K. C. Canal tail end, with a view to gather more information regarding additional supply of water to Nellore delta, it is observed that a quantity of about 700 to 900 cusecs is being left in Koonur river from Rajoli anicut and a quantity of 700 cusecs is released at Adinimmayapalli let out into the Pennar for the last 3 days from 12-3-1981. More supplies could not be released due to the following reasons : (1) Unauthorised ayacut of 25.000 under K. C. Canal, 10,000 in Kurnool District and 15,000 in Cuddapah district ; (2) 246 numbers unauthorised pumpsets are working along the Pennar river beyond Rajoli Anicut (3) it is taking a longer time for the water to travel in to Pennar river than anticipated due to drysandi bed. As the information so far the water raised 16 miles below the dam and it is expected to reach Sangam anicut by 16-3-1981 noon. Water released earlier 203 to 300 cusecs were travelling very slow due to absorption by sandy river bed.

(శ్రీ జి. సుందరరామయ్య (ఆలూరు) :—ఇంతవరకు రాలేదని దానికి కారణాలు చెప్పారు. చాలా కన్విన్సింగ్‌గా చెప్పారు. లేటెస్టు సమాచారం కూడా ఇచ్చారు. About the correctness, I do not know whether the Minister's notice is drawn to it or not. It is already damaged and some crop is already fully damaged and some crop is half damaged and some crop is 3/4 ths damaged and in this position... పెన్నార్ నది నుంచి నెల్లూరు డెల్టాలోనికి నీరు తీసుకురావడానికి ఇన్ని అవస్థలు ఉన్నాయనే విషయం ఇంతకు ముందే తెలియదా ? ఫిబ్రవరి 26 వ తేదీన జరిగిన చర్చలలో పెన్నారు నదిలో నీరు నెల్లూరు డెల్టాకు రావాలంటే ఎంత అవస్థ ఉందో చర్చించారు. అప్పుడు మంత్రిగారు చెప్పారు నేడు నెల్లూరుకు నీరు ముందుగానే వస్తుందని చెబితే ఎందుకు రాలేదని అంటారు కనుక పది రోజులు పడుతుంది అన్నారు. అంతకు ముందగానే రెండు మూడు రోజులలోనే అందవచ్చును అన్నారు. ఇటువంటి అంచనాలు వేసినప్పుడు ఈ అవస్థలున్నాయని తెలియదా ? లేక సర్‌ప్రైజింగ్‌గా ఇప్పుడే మీ దృష్టికి వచ్చాయా ? The Chief Engineer has reported that an extent of 43,000 acres required water supply by the end of February 1981 to save the standing crop. This is the statement given by the Hon'ble Minister. And now, the end of February has gone and now it is 16th March ఫిబ్రవరి చివరకు పెట్టవలసిన తడి పెట్టకుండా మార్చి 16 వరకు అంటే ప్రైవ

మిగులుతుందా ? లొట్ట పోసుకునే పైరు మిగులుతుందా ? ప్రభుత్వం ఎంతగా హామీలు ఇచ్చిన తరువాత———

Still the Government has not supplied and it is the responsibility of the Government to pay for the damages. I want to finally bring it to the notice of the Minister and request to announce now for the damages accrued to the ryots will be paid by the Government.

(శ్రీ జి. వి. సుధాకరరావు :—గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. నెల్లూరు జిల్లాలో పంటలు ఎండిపోయాయి, ఎండిపోతున్నాయి. ఈ ఇబ్బందులన్నీ మంత్రిగారికి తెలియవా, వాగ్దానాలు ఎందుకు చేసారు అన్నారు, నేను వాగ్దానాలు ఏమీ చేయలేదు. ఒకటే చెప్పాను నెల్లూరు జిల్లాకు సాధ్యమైనంత తొందరగా తుంగభద్రా డాం నుంచి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని, అందులో కొంత వరకు సఫలీకృతుం ఐనాము, సాధ్యమైనంత తొందరగా నీరు వంపే ప్రయత్నం చేస్తున్నాము. మధ్యలో అనేక ఇబ్బందులున్నాయని కూడా చెప్పాను. నీరు ఇవ్వడం పొరపాటు అని గౌరవ సభ్యులంటే నేను ఇంక చేసేదేమీ లేక అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. నీరు ఇవ్వలేదని కె.సి. కెనాలు వారు ఒక ప్రక్క నిందిస్తున్నారు, మరొక ప్రక్క మాకు పంట పోతున్నది. తుంగభద్ర నీరు ఇవ్వాలని నెల్లూరు డెల్టా వారంటే అటువంటి ప్రయత్నం చేసి నీరు ఇస్తే అక్కడ చేర లేదు. నీవు ఏమీ చేస్తున్నావని వారు దూషిస్తున్నారు. వారి వారి రెండు దూషణల మధ్య ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు. పంటలు నష్టమైనవి అంటున్నారు. దీనికి ప్రభుత్వంవద్ద ఏ విధానమైతే ఉన్నదో అ పాలసీ ప్రకారం చేస్తారు. ఇవన్నీ యాంటిసిపేట్ చేయలేదా అంటే యాంటిసిపేట్ చేసే పది రోజులని చెప్పాను. రెండు నుంచి అన్నాను, డేట్ ఏమీ చెప్పలేదు. ఈ మధ్య ఎంత ఆయకట్టు అన్ ఆథరైజ్డుగా ఉందో, పంప్ సెట్స్ ఎట్లా ఉన్నాయో, పెన్నార్ బేసిన్‌లో నీరు ఎట్లా ఇంకుతాయో ఇటువంటివి అన్నీ ఆంచనాలు వేస్తే పెన్నార్ డెల్టాకు నీరు ఇవ్వడానికి లేదని చెప్పవలసి ఉంటుంది. అట్లా నిరాశ కలిగించకుండా సదుద్దేశంతో ప్రభుత్వం ఏని చేసి ఇటువంటి ఆరోపణలకు అవకాశం కలిగించడమైనది.

(శ్రీ వి. కేశవయనరెడ్డి (నందికొట్కూరు):—రాయలసీమ ప్రాంతం అనా 11-20 a.m
దిగా కరువు కాటకాలకు గురవుతున్న విషయం అందరికి తెలుసు. అక్కడ వర్షాలు లేవు. నెల్లూరు జిల్లాకు నీరు తీసుకురావాలనే మిషతో కె.సి. కెనాలులో వున్న తూములను ప్రాటిలే చేయడం, కొన్ని స్లూయిసెస్ మూసివేయడం జరుగుతున్నది. పెన్నలోకి 2000 క్యూసెక్కుల నీరు వదిలితే నెల్లూరుకు 1000 క్యూసెక్స్ నీరు చేరుతుంది. మిగతాది వేస్ట్ అవుతున్నది. రాయలసీమలో పైర్లు దెబ్బతింటున్నాయి. కె. సి. కెనాలు నీరు నెల్లూరుకు తీసుకుపోవడం సబబైనది కాదు. తీవ్రంగా ఈ విషయం ఆలోచిస్తారా?

(శ్రీ జి. వి. సుధాకరరావు:—329 క్రింద గౌరవ సభ్యులు ఇదివరకే ప్రశ్నించారు, సమాధానం చెప్పాను. అప్పుడు ఈ విషయం లేవతీయలేదు. కె. సి.

కెనాలుద్వారా పారే నీరు 2100 క్యూసెక్కుల నుంచి ఒక్క క్యూసెక్కు నీరు వాడకుండా ఎక్కువగా వున్న నీటినే తెచ్చి నెల్లూరుకు యిస్తున్నామని మనవి చేస్తున్నాను.

(శ్రీ జి సుందరరామయ్య :— 2 వేల క్యూసెక్కుల నీరు వదిలితే 1000 క్యూసెక్కుల నీరు నెల్లూరుకు చేరుతుంది. మిగతా 1000 వేస్ట్ అవుతుంది అని నా సోదర సభ్యులు అన్నారు. ఆ విధంగా చూస్తే పై లెవల్ కెనాలునుంచి నీరు వదలక్కర్లేదు. సీపేజి లాసెస్ చూసినా నీరు వదలక్కరలేదు. అదంతా ఎడారిలా వుండవచ్చు. అది ఆమోదయోగ్యమైన సూత్రం కాదు. వెన్నా డెల్టా నష్టపోయింది. ఈ అస్యూరెన్స్ పుల్ ఫిల్ కానందువల్ల అయిన నష్టానికి నష్ట పరిహారాన్ని రైతులకు చెల్లించడం న్యాయం. ప్రామిసెస్ చేస్తున్నారు కాని నీరు రావడం లేదు అనే అపవాదు ప్రభుత్వానికి కలుగుతుంది. కనీసం ప్రభుత్వం కమిటీ చేసినదాన్ని అయినా పుల్ ఫిల్ చేయునప్పుడు నష్ట పరిహారాన్ని యివ్వవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ జి. వి. సుధాకరరావు:— గౌరవ సభ్యులు పదేపదే అస్యూరెన్స్ అంటున్నారు. ఈ సభముందు చెప్పింది అస్యూరెన్స్ కాదు, ప్రయత్నం అని మనవి చేస్తున్నాను. ప్రయత్నాలకు అస్యూరెన్సులకు తేడా వుంది. నీరు యిస్తామని చెప్పి నందువల్ల కొత్త పంట తయారు అయినదా? ఈ అస్యూరెన్స్ ఇవ్వకపోతే రైతులు చేసుకొనే ప్రయత్నంలో యిబ్బంది వచ్చినదా? ఎట్లా అయినా పంట ఎండిపోయే పరిస్థితి వుందా లేదా? ఎండిపోయే పరిస్థితులలో నీరు యిచ్చి కాపాడాలని అనుకొనడం పొరపాటా? నెల్లూరు జిల్లా రైతులు వచ్చి అస్యూరెన్స్ యివ్వడం వల్ల మేము మా పటలను పెట్టుకొన్నాము, మీరు అస్యూరెన్స్ యివ్వకపోతే వ్యవసాయం చేయకపోదుము. దానిని ఆధారం చేసుకొని వ్యవసాయం ప్రారంభించాము అని, ఈ అస్యూరెన్సు ఆధారంగా వారు నష్టపడుతున్నట్లయితే తప్పకుండా ప్రభుత్వం వారికి సహకారం చేయడానికి ప్రయత్నం చేస్తుంది. పంట ఆక్కడ వుంది. ఉన్న పంటను కాపాడడానికి ప్రభుత్వం సహకరిస్తుంది కాని ఎలాంటి అస్యూరెన్సు యిచ్చి రైతులను నష్టము చేయాలని కాని, ఈ అస్యూరెన్స్‌ద్వారా రైతులు మోసపోయారని కాని కాదు

(శ్రీ జి. సుందరరామయ్య :— ఈ అస్యూరెన్స్‌ని 26 ఫిబ్రవరి నాడు ఈ సభలో యివ్వకముందే ప్రభుత్వంలో భాధ్యతగల పదవులలో వున్న వారు అస్యూరెన్స్ యిచ్చారు. తుంగభద్ర నీరు యిస్తాము ఎరువులు వేసి పైరు సక్రమముగా పెట్టుకోవాలని అస్యూరెన్స్ యిచ్చారు. అందువల్ల రైతులు ఏప్రిల్, మే నెలలకు కోతకు వచ్చే పైర్లు వేశారు. భాధ్యతగల పదవులలో వున్నవారు యిచ్చిన అస్యూరెన్స్‌ని గవర్నమెంటు లెక్కలోకి తీసుకొంటుందా? లేదా?

Sri E. Ayyapu Reddy :—Otherwise the main object itself will be affected.

(శ్రీ జి.వి. సుధాకరరావు :—కొన్ని ప్రాంతాలలో ఊడ్పులంటారు, కొన్ని చోట్ల నాట్లు వేయడం అంటారు. నెల్లూరు ప్రాంతములో ఏమి అంటారో తెలియదు తుంగభద్ర నీరు యిస్తామని అస్యూరెన్స్ యిచ్చిన తరువాతనే నెల్లూరు రైతులు పంటలు మొదలు పెట్టడం నిజమైతే, ఒక వేళ అట్టి అస్యూరెన్స్‌ను ఇవ్వకపోతే వారు బీడు పెట్టి వుండేవారు అవేది నిజమైతే ఆది వేరే ప్రశ్నను ఏ మంత్రిగారు ఆ అస్యూరెన్స్‌ని ఎక్కడ, ఏ సందర్భంలో ఇచ్చారో. ఆ అస్యూరెన్స్ పరిణామంగా రైతులు పంటలను వేసుకొనడం మొదలు పెట్టినట్లయితే వివరంగా తీసుకురావచ్చు. వానరకు అయితే చెడిపోయే పంటను సాధ్యమైనంతవరకు కాపాడాలనే సదుద్దేశ్యంతో చేసిన ప్రయత్నమే. రైతులను నష్టపరచాలని కాదు. రైతులు దురాశతో కొత్త పంటలను పెట్టుకోవాలని చెప్పింది కాదు.

re : (4) The non-payment of Bills to the Contractors under Food for Work Programme.

(శ్రీ ఖాట్టం (శ్రీరామమూర్తి :— అధ్యక్ష, ఈ సావధాన తీర్మానానికి సమాధానం సభముందు పెట్టడం జరిగింది.

STATEMENT PLACED ON THE TABLE

The Food for work programme in the State has been implemented from 1978-79 onwards. The Goverment of India have released 4,81,900 mts. of Food grains under Food for Work Programm during the period 1980-81 as indicated below :

Year	Under Normal F.F.W.P. (in mTs.)	Under Cyclone (in mTs.)	Under Spl. FFWP. Drought (in mTs.)	Total	Value of Food-grains (Rs.in crores)
1978-79	1,26,000	———	———	1,26,000	15.12
1979-80	1,28,000	67,900	97,000	2,92,900	42.47
1980-81	33,000	———	30,000	63,000	9.77
Total :	2,87,000	67,9000	1,27,000	4,81,900	67.36

2. The Government of India have introduced National Rural Employment Programme fromDecember, 1980 onwards replacing Food for Work Programme. Uuder N.R.E.P., the Government of India will provide cash-assistance to meet wage componert and meterial component in additional to the supply of foodgrains. This programme has been included in the Sixth Five Year Plan. The Government of Idia have allotted 42,000 MTs. of common rice and Rs. 236.50 lakhs towards wage component and Rs. 739.00 lakhs towards material

component. Under the guidelines of N.R.E.P. the resources received from the Government of India have to be allotted to the Districts, based on population giving weightage of 75% to marginal farmess and agricultural labourers and 25% to incidence of poverty. Considering the sereve drought conditions in 14 districts of this state, the State Government have decided that the entire quantity of foodgrains and wage-component recieved under N R.E.P. may be allotted to these districts Accordingliy they have been allotted to 14 districts. The meterial component recieved from the Government of India has however been allotted to all the districts as the Covernment India have no objection to utliies this amount on the on-going works taken up under Food for Work Programme. Annexure I will indicate the district-wise allottment of the resources received from Government of India underN.R.E.P. during 80-81. Anticipating that the releases of foodgrains would continue during 1980-81 as in the previous years the State Government have put on ground a large number of works under Food for Work Programme. But the Government of India have released only 63,000 M.Ts. during 1980-81.

In the orginal guidelines issued by the Government of India under Food for Work Programme, there was no stipulation prohibiting the engagement of contractors in the execution of works. As such contractors were engaged for execution of works under Food for Work Progromme as in the case of other works. In March, 1979, the Government of India have issued instruction to the State Governments for stopping the practice of engaging contractors in the execution of works under Food for Work Programme. These inctructions were received by the State Government in May, 1979. By that time a large number of works were already put on ground duly entering in to agreement with the contractors. Thus the contractors could not be eliminated due to contractual obiligations, as any contrary move would have resulted in litigation. The Bills of the contractors to the extent of foodgrains received i.e., 63,000 M.Ts. (valued about Rs. 976.50 lakhs) under Food for work Programme during 1980-81 were settled. The balance work carried out by the contractors could not be paid as the foodgrains received from the Government of India were not sufficient enough to settle the Bills. The Chief Engineer (Panchayati Raj) has reported that the value of work done by the contractors but not paid works out of Rs. 903.44 lakhs. Thus an amount of Rs- 903.44 lakhs is yet to be paid to the contractors engaged under Food for Work Programme but not Rs. 80.00 crores as referred to n the Call Attention Notice No. 84. A statement showing district wise break up of the pending bills is in Annxu,e II. The list of pending bills in respect of Vizianagaram, Divi and Huzurabad taluks referred to in C.A. Notice No. 106 is furnished in Annexure-III.

re: Non-payment of bills to the contractors under Food for Work Programme.

The State Government approched the Government of India to provide additional assistance to enable the State Government to settle the pending bills in respect of the works taken up under Food for Work Programme. This matter is being pursued vigorously with the Government of India.

[Annexure-I

ANNEXURE-I

STATEMENT SHOWING THE DISTRIBUTION OF GRANTS AND GRANTS UNDER M.R.E. PROGRAMME FOR THE YEAR 1980-81.

S. No.	Name of the District	Allotment of Foodgrains to District Collector	Allotment of Food grants to APSC Coop Fin. Corp.	Allotment of Food grains to C.C.F. for afforestation	One KG Component (Rs.in Lakhs)	Material Component (Rs.in Lakhs)	State Funds (Rs.in Lakhs.)
	DROUGHT DISTRICTS						
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	Kurnool	4234	493	—	23.83	24.49	10.00
2.	Cuddapah	3259	493	—	18.35	23.02	10.00
3.	Anantapur	5346	493	100	30.10	24.61	10.00
4.	Chittoor	3464	493	98	19.51	37.66	10.00
5.	Nellore	3457	493	99	19·48	29.92	10.00
6.	Prakasam	2878	—	23	16.21	30.46	10.00
7.	Mahboobnagor	2030	492	104	11.43	26.73	10.00
8.	Nalagonda	3352	—	26	18.87	28.43	10.00
9.	Ranga Reddy	691	—	60	3.89	13.50	10.00
10.	Medak	2446	493	112	13.77	25.85	10.00
11.	Karimnagar	2316	—	30	13.04	37.97	10.00

12.	Warangal	2367	—	10	13.33	31.26	10.00
13.	Nizamabad	822	—	28	4.63	23.12	10.00
14.	Adilabad	1138	—	60	6.41	17.73	10.00
15.	C. C. F.	—	—	—	3.975	13.20	
16.	APSCCF Corp. Ltd., Hyderabad	—	—	—	19.675	60.70	—
	NON-DROUGHT DISTRICT						
1.	Srikakulam	—	—	—	—	35.36	10.00
2.	Visakhapatnam	—	—	—	—	25.66	10.00
3.	Vizianagaram	—	—	—	—	30 51	10.00
4.	East Godavari	—	—	—	—	47.48	10.00
5.	West Godavari	—	—	—	—	38.37	10.00
6.	Krishna	—	—			42.49	10.00
7.	Guntur					51.36	10.00
8.	Khammam					18.82	10.00
Total for non-drought districts						290.55	80.00
Grand Total (Drought and non-drougat Districts)		37800	3450	750	236.50	739.00	220.00

ANNEXURE–II

LIST OF PENDING BILLS UNDER FOOD FOR WORK PROGRAMME

Sl. No.	Name of the District	Value of Work done but not paid		
		Cash	Grain Value	Total
		Rs. in lakhs	Rs. lakhs	Rs. in lakhs
1.	Srikakulam	9.93	19.63	29.56
2.	Vizianagaram	0.31	0.36	0.67
3.	Visakhapatnam	12.89	48.08	60.97
4.	East Godavari	6.16	10.27	16.43
5.	West Godavari	7.69	28.06	35.75
6.	Krishna	5.22	21.14	26.36
7.	Prakasam	14.10	26.98	41.08
8	Nellore	7.44	11.62	19.06
9.	Cuddapah	3.12	0.94	4.06
10.	Kurnool	9.07	15.07	24.14
11.	Anantapur	4.56	4.94	9.50
12.	Chittoor	17.77	57.13	74.90
13.	Guntur	16.75	68.97	85.72
14.	Khammam	3.17	8.00	11.17
15.	Warangal	4.87	35.22	40.09
16.	Karimnagar	8.98	4.33	13.31
17.	Adilabad	4.06	45.08	49.14
18.	Nalgonda	16.00	42.24	58.24
19.	Mahabubnagar	7.06	16.90	23.96
20.	Medak	96.10	63.95	160.05
21.	Nizamabad	14.77	49.41	64.18
22.	Ranga Reddy	9.58	45.52	55.10
	TOTAL	279.60	623.84	903.44

ANNEXURE—III

LIST OF PENDING BILLS IN RESPECT OF VIZIANAGRAM, DIVI, HUZURABAD TALUKS :

(Rupees in Lakhs)

Sl. No.	District / Taluk.	Cash	Grain	Total .
1.	Vijayanagaram District.			
	Vijayanagaram Taluk:			
	Z.P.Works:			
	(a) Gantyada	0.367	0.493	0.86
	(b) Nellimarla	——	——	——
	Total :	0.367	0.493	0.86
2.	Krishna Dist-			
	Divi Taluk:			
	Z.P.Works:			
	(a) Avanigadda Sub-Divn.	0.246	1.881	2.127
	(b) Challapalli "	2.020	2.666	4.686
	Total:	2.266	4.547	6.813
3.	Krimnagar Dist:			
	Huzurabad Taluk:			
	P.S.Works:			
	(a) Huzurabad	0.30	0.65	0.95
	(b) Bheemadevarapalli	0.15	0.43	0.58
	Total:	0.45	1.08	1.53

శ్రీ వి. శివరామకృష్ణారావు :— దీనిపైన అర్ధగంట చర్చకు అవకాశం యివ్వాలి అధ్యక్షా.

శ్రీ పూల సుబ్బయ్య :— అర్ధగంట చర్చకు అవకాశం యివ్వాలి.

చైర్మన్ :—బి.ఎ.సి. ముందు పెడదాము. అక్కడ నిర్ణయం తీసుకొన బడుతుంది.

శ్రీ పి జనార్దనరెడ్డి :—అధ్యక్షా, మాది ఒక కాల్ అటెన్షన్ నోటీసు వుంది. ఈ రోజున తీసుకోంటా మని మాకు ఆఫీసు కమ్యూనికేషన్ కూడ పంపివుంది.

Chairman :—It was admitted. It will come up.

PAPERS LAID ON THE TABLE

Annual Report of M/s. Praga Tools Ltd For The Year 1979 80

Sri E. Ayyapu Reddy:—Sir, on behalf of the Minister for Major Industries, I beg to lay on the Table a copy of the Annual Report of M/s. Praga Tools Limited for the year 1979-80 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619 (A) (2) of the Companies Act, 1956

20th Annual Report of Tungabhadra Steel Products Ltd. For The Year 1979-80.

Sri G.V. Sudhakara Rao —Sir, I beg to lay on the Table a copy of the 20th Annual Report for the year 1979-80 of Tungabhadra Steel Products Limited together with the Audit Report thereon for the year 1979-80 under section 619 (A) (2) of the Indian Companies Act, 1956.

Annual Report of The A.P. Housing Board For The Year 1979 8

Sri K. Satyanarayana Raju (Minister for Housing):-Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the A P. Housing Board for the year 1979-80 as required under section 93 of the A.P Housing Board Act, 1956.

Annual Programme, Budget and The Schedule of The Staff of The A.P. Housing Board For The Year 1980-81.

Sri K. Satyanarayana Raju:—Sir, I beg to lay on the Table a copy of the Annual Programme, the Budget and the Schedule of the Staff of the A P Housing Board for the year 1980 81 and supplementary financial statement, as required under section 26 read with section 25 of the A.P. Housing Board Act, 1956.

Chairman:—papers laid on the Table.

PAPER PLACED ON THE TABLE

G. O. Ms. No. 365 M.A dt. 3-6-1980

Smt. B. Sarojini Pulla Reddy:—Sir I beg to place on the Table a copy of G.O. Ms. No 365, M.A dt. 3-6-1980 sanctioning financial assistance to the non teaching employees in the Municipal Council who retired prior to 1-4-1961 pursuance of the assurance given while answering L. A. Q. No. 5912 (starred).

Chairman:—Paper placed on the Table,

Copy of G.O. laid on the Table of House in compliance with Assurance of Minister (Municipal Administration) while Answering L.A.Q, No. 5912 (Starred)

Government of Andhra Pradesh

ABSTRACT

Financial Assistance—Municipal Councils –Sanction of financial assistance to the Non-teaching employees in Municipal Councils, who retired prior to 1-4-1961 Orders—Issued.

Housing Municipal Administration & Urban Development Department

G.O (Ms) No. 365 M.A. Dated the 3rd June, 1980.

READ the following:—

(1) From the Director of L.F. Audit. Lr. Roc. 8444/133/N3 78, dated 62-4-1978.

(2) From the Director of Municipal Admn., Lr. Roc. 3561/ 78-K4, dated 1-11-1979.

ORDER:

The Non-teaching Municipal employees, who retired prior to 1 4 1961 are not now in receipt of any retirement benefits. Numerous representations have been received by the Government for sanction of financial assistance to the non-teaching Municipal employees who retired prior to 1-1-1961 on par with teaching Employees.

2. The Government have examined the request and they hereby order that the non-teaching Municipal Employees, who retired prior to 1-4-19 1 and who are now living shall be paid financial assistance at a flat rate of Rs 100/-p.m. with effect from the date of this order. This financial assistance shall not be paid if the person is in receipt of any other pension like old age pension Freedom Fighters Pension, etc.

3. The retired non-teaching municipal employees who are eligible for the financial assistance in terms of para 1 above, should apply to Government in Housing Municipal Administration and Urban Department for sanction of the financial assistance in the form appended to this order.

4. This order issues with the concurence of the Finance and Planning Department vide their U.U. No: 2418./491/Pen, 1/80-1 dated 28-5-1980.

(By Order and in the Name of the Governor of Andhra Pradesh)

P. Ramayya Naidu,
Addl, Secretary to Government.

To

All the Commissioners and Spl, Officers in the State,

APPENDIX (FORM)

1. Full Name (in block letters)
2. Father's Name Husband's Name:
3. Post held on the date of retirement:
4. Name of the Municipality in which retired:
5. Date of retirement:

I certify that the above particulars are correct and that I am not in receipt of any pension.

SIGNATURE AND DATE.

Certificate By The Municipality

Certified that Sri/Smt. _____

retired in this Municipality as _____

on the Afternoon of _____ (date)

11.30 a.m.

MUNICIPAL COMMISSIONER
Municipality.

PRESENTATION OF PETITIONS

Sri K. Narasimha Reddy:—I beg to present two petitions.

Chairman:—Two petitions are presented. They are referred to the Committee on Petitions.

MESSAGES FROM THE LEGISLATIVE COUNCIL

Chairman :—I receive the following messages from the Chairman of the Legislative Council.

1. In accordance with Rule 141 (1) of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Council I transmit a copy of the Andhra Pradesh General Sales Tax Bill 1681, L.A.Bill 2 of 1981 which was passed by the Legislative Assembly on 2nd March 1981 and transmitted to the Legislative Council for its recommendations duly signed by me and says that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill (Sd.) Mukhasir Shaw, Chairman, A. P. Legislative Council.

2, In accordance with the Rule 147 of the Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Council I transmit a copy of the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1981, L.A. Bill 3/81 as passed and agreed to by the Legislative Council on the 13th March 1981 without any amendment and signed by me, Yours faithfully, (Sd) Mukshasir Shaw, Chairman, A.P. Legislative Council.

GOVERNMENT BILL

ANDHRA PRADESH LOKAYUKTA AND UPA LOKAYUKTA BILL, 1981

Sri E. Ayyapu Reddy :—Sir, I beg to move;

That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta Bill, 1981.

Chairman:—Motion moved.

The question is :

That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta Bill, 1981.

The Motion was adopted and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) for 1981-82

Demands for Grants:

Social Welfare. Tribal Welfare, Women and Child Welfare

(శ్రీ పి. జనార్దన రెడ్డి :—అధ్యక్ష మహాశయా, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రభుత్వం యొక్క శ్రద్ధ మనకు కొట్టవచ్చినట్లు కనపడుతుంది. బడ్జెటులో దామాషా పెరిగినట్లు కనపడుతుంది గాని ఫిజికల్ టర్మ్స్‌లో చూస్తే దినదినం దిగజారిపోతున్నది. జనాభా పెరుగుతున్న సమయములో బడ్జెటు దామాషాగా పెరిగే అవకాశం వుండాలి కాని దినదినం బడ్జెటులో తగ్గింపులు కనబడుతున్నాయి. ఇంత పెద్ద దేశములో వుమెన్ వెల్ఫేరుకు సంబంధించి చూస్తే స్టేటు హోమ్స్ నాలుగు ఏర్పాటు చేశారు. హోమ్స్ ఫర్ ఎడ్జ్ వుమెన్ రెండు. ఎంత విడ్డూరమో అర్థం చేసుకోవాలి. మొన్న వడగండ్ల వానవల్ల ముఖ్యంగా యీడు తిరిగిన స్త్రీలు చాలా మందికి గాయాలు తగిలి హాస్పిటల్‌లో వుండడం జరిగింది. హోం ఫర్ ఏజ్డ్ వుమెన్ రీజియన్‌కు ఒకటి అయినా రెండు అయినా వుండవలసి వుండెను. పోతే బ్యాక్‌వర్డు క్లాసెస్‌లో యింకా మూడు నాలుగు కులాలు చేర్చవలసినవి వున్నవి రీహాబిలిటేషను స్కీమ్ను ఫర్ ఫిజికల్లీ హ్యాండికేప్డ్ క్రింద 1979–80లో 29 లక్షల 98 వేలు ఖర్చు చేయబడినవి. ఈ సంవత్సరము 21 లక్షల 95 వేలు ఖర్చు పెట్టారు. రెండు సంవత్సరాలకు పూర్వము 80 లక్షలు వుంచే ఇప్పుడు 21 లక్షలకు దిగజార్చారు. అంటే ఏ విధంగా మన ప్రోగ్రెస్ జరుగుతుందో మనం అర్థం చేసుకోవాలి. అదే విధంగా హాస్టల్సు విషయం చూడండి. వ్యవసాయ కార్మికుల విషయం చూడండి. బేక్‌వర్డు క్లాస్ వారికి షెడ్యూల్సు కులాల వారికి నౌకర్లు యివ్వడములో చూడండి. పోయిన సంవత్సరములోకన్నా యీ సంవత్సరము చాలా తక్కువ బడ్జెటు పెట్టడం జరిగింది. ఏ డిపార్టుమెంటులో చూసిన సరైన బేక్‌వర్డు క్లాస్, షెడ్యూల్ క్లాస్ క్యాండిడేట్స్ లేక పోస్టులను ఖాళీగా వెడుతున్నామంటున్నారు. ఎడ్యుకేషను

డిపార్టుమెంటు గాని, అగ్రికల్చర్ డిపార్టుమెంటు గాని. ముఖ్యంగా అగ్రికల్చర్ డిపార్టుమెంటులో కొన్ని వందలు ఖాళీలు వున్నవి. ఎందుకంటే ఎస్.సి నుండి బి.సి. నుండి క్యాండిడేట్సు రావడం లేదు, మేము భర్తీ చేయడం లేదు అంటున్నారు. క్యాండిడేట్సు ఎందుకు రావడం లేదు? ఎక్కడైతే ఇంక్రిమెంటింగుకు సెలక్టచేస్తామో అక్కడ లోపం ఉంటున్నది. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో కాని ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో కాని ఎడ్యుకేషను డిపార్టుమెంటులో కాని – ఏ డిపార్టుమెంటులో అయినా ఇంక్రిమెంటింగుకు సెలక్షను చేసేటప్పుడే ఈ దామాషా హరిజనులకు పోవాలి, ఈ దామాషా గిరిజనులకు పోవాలి, ఈ దామాషా బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి పోవాలి, ఈ దామాషా ఎకనామిక్‌లీ బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి పోవాలి అని చూస్తే ఇక్కడ కవర్ చేయగలుగుతాము. 10 సంవత్సరాలనుంచి కొన్ని డిపార్టుమెంట్సులో క్యాండిడేట్సు దొరకక ఆ పోస్టులు ఫిలప్ కావడంలేదు. లాండు సీలింగుకు చేసే సేవలాగే ఈ షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు ట్రైబ్సుకు, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు సేవ చేస్తున్నారు. ఫిగర్సు చూపించడానికే కాని అసలు సర్వీసెస్‌కు వచ్చేటప్పటికి అక్కడ ఏమి జరగడం లేదు. ఈ షెడ్యూల్డ్ కాస్టు, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు సంబంధించిన మంత్రులను ఒక విషయం కోరుతున్నాను. ఇంక్రిమెంటు సెలక్షన్ సమయంలో పకడ్బందిగా చేస్తే క్యాండిడేట్సు దొరకుతారు. స్కూల్సులో జరుగుతున్నది కాని ఇంక్రిమెంటులో జరగడంలేదని మనవి చేస్తున్నాను. ఈనాడు దేశంలో బ్యాక్‌వర్డు క్లాసెస్, షెడ్యూల్డు క్లాస్ రిజర్వేషన్స్‌మీద పెద్ద దుమారం లేచింది. దీనిని ఎవరు లేపారంటే – 30 సంవత్సరాల నుంచి పరిపాలించిన పెద్దలే లేపారు. ఈ 30 సంవత్సరాలలో ఈ తరగతులకు ఏమి జరిగిందని చూస్తే అంతా పెద్ద సున్నాయే. ఈ ఉద్యమం గుజరాత్‌లో బయలుదేరిందని అంటున్నారు. అక్కడ కూడా అధికార పార్టీ వారే దానికి నాయకత్వం వహిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పుడు అది రాజస్తాన్‌కు, ఉత్తర ప్రదేశ్‌కు కూడా పోయింది మన రాష్ట్రంలో తిరుపతి యూనివర్శిటీలో గోడల మీద వ్రాయడం జరుగుతున్నది.ఇది ప్లాన్డు వ్యవస్థ పాలకపక్షంవారు చేస్తున్నారు, దీనిని ఎక్కడో ఒకచోట తట్టుకోవాలని మనవి చేసున్నాను ప్రభుత్వం తట్టుకోక పోయినా ప్రజలు తట్టుకుంటారు. కాన్‌స్టిట్యూషన్‌లో గ్యారంటీలు ఉండగా ఇది ఎందుకు జరుగుతున్నది. ఎవరిది ఈ పోరపాటు? దీని మీద ఆలోచిస్తే 30 సంవత్సరాలు విడవకుండా పరిపాలించిన పరిపాలకులే దీనికి కారకులు. ఇక్కడ 17వ తేదీన బ్రహ్మాండమైన షెడ్యూల్డు కాస్ట్, బ్యాక్‌వర్డు క్లాసెస్ ప్రొసెషను తీసారు. దీనిని ఎందుకు రానివ్వాలి? ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ రిజర్వేషన్సు పెట్టుకుందాము వాస్తవంగా చూస్తే విద్యార్థి లోకంలో నిరుద్యోగం, ఆర్థిక పరిస్థితి దిగజారడంవల్ల అన్ని కులాల విద్యార్థులలో నిరాశ నిస్పృహా ఎర్పడింది దానిని ఎంతవరకు చేయలేమో అంతవరకు కులాల పేరిట, ప్రాంతాల పేరిట, పార్టీల పేరిట కొట్లాడుకుంటాము. బ్యాక్‌వర్డు ఏరియాస్‌ను అభివృద్ధి చేయుటకు 8 బోర్డులను వేసారు.ఆ 8 బోర్డులు నిర్వీర్యంగా ఉన్నాయి.వట్టి చైర్మన్లు మిగిలారు

40 a.m.

అలాగే కలాల వారీ ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ కార్పొరేషన్సు నిర్వీర్యంగా ఉన్నాయి వారి దగ్గరకు ఎవరయినా వెళితే మార్జినల్ మనీ ఇస్తాముకాని మిగిలిన మనీ బ్యాంకువారు ఇవ్వడం లేదని అంటున్నారు. ఈ విధంగా ప్రజలను మోసపుచ్చడం జరుగుతున్నది. నేను ఉదాహరణకు రిక్షా పుల్లరు విషయం చెబుతాను. ఆ రిక్షా పుల్లరు షెడ్యూల్డు కాస్ట్‌వాడో, లేక బ్యాక్‌వర్డ్ క్లాస్‌వాడో, లేక ఆర్థికంగా వెనుకబడిన తరగతికి చెందినవాడో కావచ్చు. అతను ఏ కాస్టుకు సంబంధించినవాడో ఆ కార్పొరేషనులోనే దరఖాస్తు పెట్టుకోవాలని అంటారు. ఆ విధంగా కాకుండా ఏ కార్పొరేషను అయినా ఆ రిక్షా పుల్లరుకు ఆర్థిక సహాయం చేసేట్లు మనం వ్యవహరించాలి. ఇంకొక కార్పొరేషనుకు పోవలసిన అవసరం లేకుండా ఏ కార్పొరేషనులో దరఖాస్తు పెట్టుకుంటే వారే డబ్బు చెల్లించేట్లు ఉండాలి. లేకపోతే అతను బ్యాంకులచుట్టూ తిరిగి చివరకు ఏ హోటల్‌లోనో చాకిరీకి కుదిరి రెండు రూపాయలు సంపాదించుకొంటున్నాడు. కాని అతనికి రిక్షా దొరకడం లేదు అదే విధంగా హైదరాబాద్ సిటీలో సెట్ విన్ చుట్టూ తిరిగి, తిరిగి నిరుత్సాహపడి ఊరుకున్న పరిస్థితి ఉంది. ప్రతి జిల్లాలో ఇండస్ట్రీస్ పెట్టుకొనుటకు వెయ్యి, రెండు వేల దరఖాస్తులు వచ్చాయి. ఎక్కడా కూడా 10, 20 మందికి తప్ప ఇండస్ట్రీస్ పెట్టుకొనుటకు డబ్బు దొకినట్లు, ఇండస్ట్రీస్ పెట్టినట్లు లేదు. దీనికి కారణం ఏమిటో ఆలోచించాలి. కాబట్టి మీరు ఈ బోర్డులన్నింటిని కూర్చొని రెవ్యూ చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. ఎక్కడ ఈ లోపాలు ఉన్నాయి, గ్యారంటీలు ఇచ్చినా బ్యాంకు ఎందుకు ముందుకు రావడం లేదు అనే విషయాల గురించి ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుంది. ఏదయినా స్కీముకు ఎవరు ఎంత అప్లికేషను పెట్టుకుంటే దానికి బ్యాంకు గ్యారంటీ ప్రభుత్వమే ఉండాలని మనవి చేస్తున్నాను. అట్లాగలేని పరిస్థితులలో నేను ఒకతనికి పూచీ పడ్డాను. నేను పూచీ పడితే అతనికి బ్యాంకు డబ్బు ఇచ్చింది. ఇచ్చిన తరువాత వాడు దివాళా తీసాడు. ఇప్పుడు ఆ బ్యాంకువాడు కోర్టుకు పోవలసిన అవసరం ఏర్పడింది. నన్నే కట్టమంటున్నారు. ఈ విధంగా పూచీ ఉన్న వారిని ఎంతమందిని కోర్టుకు ప్రభుత్వం పంపదలచుకున్నది? ఎంతమందిని జైలుకు పంపించదలచుకున్నారు? మీకు సీరియస్‌నెస్ లేదు. మీరు ఎంతమందికి నిర్మాణాత్మక కార్యక్రమాలు జిల్లాలలో ఇచ్చారంటే 10, 15 మందికన్నా ఎక్కువ ఇవ్వలేదు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిష్టరుగారు స్టేట్‌మెంట్‌లో 8 వేల ప్యాక్టరీలు మూత పడ్డాయని ప్రకటించారు అదే విధంగా ఖాదీబోర్డువి అన్నీ మూతపడినట్లు ప్రకటించారు. మనం ఆర్థికంగా వెనుకబడిన వారికి, హరిజనులకు ఏమి చేశాము అంటే ఏమీ లేదు. చూపిస్తే కొంత మంది విద్యార్థులకు ఏమైనా చూపించగలుగుతారు. చదువుకున్న తరువాత ఉద్యోగం లేకపోతే వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జడాలు పడుతున్నారు దానికి మీరు ఏమి ఆలోచిస్తున్నారు. 30 సంవత్సరాలు అయిన తరువాత కూడా సమాజంలో ఏమీ జరిగినట్లు కనిపించడం లేదు. మొన్న వెనుకబడిన తరగతుల

విద్యార్థులు సోషల్ వెల్ఫేరు సెక్రటరిగారి దగ్గరకు పోయారు. పోయి మాకు హాస్టల్ సౌయిఫండు దొరకడం లేదని చెప్పారు. అసలు ఎంతమందికి ఇస్తున్నారు అందులో ఎకనామికల్లి బ్యాక్ వర్డు విద్యార్థులకు ఇస్తున్నారా లేదా? అసలు దానికి సంబంధించిన పాలసీ స్టేట్ మెంటు లేదు. వెల్ఫేర్ స్కీమ్స్ బడ్జెటు అని చెడుతున్నారు కాని ఈ దేశంలో ఆర్థికంగా వెనుకబడినవారికి ఇన్ని ఉద్యోగాలు ఇచ్చామని ఏమీ వివరణ లేదు డిపార్టుమెంటులో డైరక్టరుకు ఇంత జీతం, క్లర్కుకు ఇంత జీతం అని వ్రాసారు. కాని గత సంవత్సరం ఇంతమందికి ఇచ్చాము, ఈ సంవత్సరం ఇంతమందికి ఇవ్వబోతున్నామని ఏమీ వివరణలేదు. ఇందులో వారి జీతాల గురించి వ్రాసారు. అది చాలదు. దీనికి సంబంధించిన ఆఫీసర్సును కూర్చోబెట్టుకొని ఎంత బడ్జెటు ఉంది, ఎంత మందికి ఇవ్వగలుగుతాము, సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎంత తెచ్చుకోగలము అని డిస్కస్ చేసినట్లు ఏమీ లేదు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఇతర రాష్ట్రప్రభుత్వాలు బాగా డబ్బు తెచ్చుకొంటున్నాయి.ఈ మంత్రులు బాగా పని చేస్తామని శపథం చేసారు. ఇందిరాగాంధిగారి 20, 5 పాయింటు ప్రోగ్రాంను అమలు చేస్తామని అన్నారు. ఇంతకుముందు సంజయ్ గాంధీ మా యువనాయకుడనేవారు. అది అయిపోయింది ఇప్పుడు రాజీవ్ గాంధీ అని గోడలకు ఎక్కుతున్నాయి. కాని బ్యాక్ వర్డు క్లాసెస్ వారికి సేవ చేస్తామనేదానిలో శ్రద్ధ తక్కువై పోతున్నది. ఈ బడ్జెట్ ఏమోగాని వీరి బొమ్మలు ప్రింటు చేసుకోడానికే బడ్జెటు సరిపోతుంది ఆంధ్రదేశంలో మంత్రుల బొమ్మలు ముఖ్యమంత్రి అంజయ్యగారి బొమ్మలు అన్నీ తీసి చూస్తే లెక్క నెలలో 10 లక్షలకు వచ్చింది. కోట్లు మీద ఈ గాంధీ ఆగాంధీ బొమ్మలు వేయడానికి ఖర్చు చేస్తే బ్యాక్ వర్డ్ క్లాసెస్‌కి మీరేమి చేస్తారు, తరువాత ఉత్సవాలపేర్ల మీద కోట్ల డబ్బు ఖర్చు చెడుతున్నారు.అదే డబ్బు మీరు ఖర్చుచేస్తే మెడ్యూల్డ్ కాస్టు హాస్టల్సు వస్తాయి. మా ప్రాంతంలో ఏమీ హాస్టల్సులేవు. 10 సంవత్సరాలుగా నేను ఎం ఎల్.ఏగా ఉండి చూస్తున్నాను. ఒక్క హాస్టలు పెట్టలేదు. ఒక్క విద్యార్థికి స్కాలర్ షిప్ ఇవ్వలేదు. ఒక్కనికి ఇచ్చిన భూమిలో బావి త్రవ్వింది ఏమీ లేదు ఇటువంటి వాటికి బాగా బడ్జెట్ కేటాయించాలని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం దీనికి ఇంకా మూడింతలు అయినా తీసుకొని, ఇంకా బడ్జెట్ ఎక్కువ చేసుకొని ఈ పనులు బాగా చేసే అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

11.50a. m. (శ్రీ బి. మల్లీశ్వరిరావు(సికింద్రాబాదు కంటోన్మెంటు):— అధ్యక్షా ఇప్పుడు ప్రవేశపెట్టబడిన ఈ పద్దులకు నా ప్రమోదం తెలుపుతూ కొన్ని సూచనలు చెబుతాను. ఆ నాడు మనకు స్వరాజ్యం వచ్చినప్పుడు రు.3.4 కోట్లు ప్రజలు ఉండే వారు. దానిలో 1 1/2 కోట్లు లిటరేట్సు 2.4 కోట్లు ఇల్లిటరేట్సు, 1978లో మొత్తం 7 కోట్ల జనాభాలో 2.4 కోట్లు లిటరేట్సు ఉంటే 4 కోట్లు ఇల్లిటరెట్సు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో 7 కోట్లు జనాభా ఉన్నారు. ఇందులో బలహీన వర్గాల కొరకు కేటాయించిన డబ్బు జనాభా పద్ధతిలో చూస్తే సక్రమమైన పద్ధతిలో జరగలేదు, సాంఘిక సంక్షేమ పథకానికి, ఆరోగ్యము విద్య పరమైన పథకాలకి

అని అన్నారు. సోషల్ సెక్యూరిటీ విషయంలో ఇప్పటికి ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. ఎన్నో మాన భంగాలు జరుగుతున్నాయి. అయినప్పటికి ఏ విధంగా శిక్ష విధించాలి ఏమి చేయాలి అనే విషయంలో ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. ఈ కార్యక్రమాలు అమలు జరపడంలో ఒలింపిక్ ఇన్ వాల్యుమెంటు చేయకుండగానే ఈ పథకాలు రూపొందించారు. 1980-81 తరువాత ఇళ్ళ స్థలాలకు కేటాయించలేదు. దీనికి సంబంధించి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదు. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుని రీ ఆర్గనైజ్ చేయాలని గతంలో మాట్లాడి ఒక నివేదికను కూడా రూపొందించారు. కాని ఇంకా ఆ డిపార్టుమెంటును రీ ఆర్గనైజు చేయలేదు. స్టాఫ్ ఎప్పుడో 1968-69 లో శాంక్షను చేయబడినది. కొత్తగా ఇన్స్పెక్టర్లుని గాని, ఆర్గనైజర్లుని గాని వేయలేదు. ఆ డిపార్టుమెంటు రీ ఆర్గనైజేషను ఇంకా జరగలేదు. డిపార్టుమెంటు చాలా కష్టపడుతున్నది. సంబంధించిన పనులు అవడం లేదు.ఎడ్యుకేషను డిపార్టుమెంటుకి కేటాయించిన మొత్తం ఈ హాస్టల్సుకి కేటాయించింది సద్వినియోగము అవుతున్నదా, దుర్వినియోగం అవుతున్నదా చూడాలి. ఆ విద్యార్థులు సరిగా చదువుకుంటున్నారా లేదా, వారు ఏ సబ్జెక్ట్సులో వీక్ గా ఉన్నారు అనేది చూసి అయా సబ్జెక్ట్సులలో వారికి స్పెషల్ కోచింగ్ ఇచ్చి అక్కడ నుంచి ఉపాధ్యాయుడిని నియమించి చేయకపోతే ఆ డబ్బు వృధాగానే ఖర్చు అవుతోంది కొన్ని హాస్టల్సుకు భవనాలు లేవు. కొన్ని స్టూడెంట్సు మేనేజిమెంటు హాస్టల్సు పెట్టారు. అవి సక్రమమైన పద్ధతిలో జరగడం లేదు, కొంతమంది ఇంటిదగ్గరనే ఉండి స్కాలర్ షిప్పు తీసుకుంటే వారు సరిగా చదువరు. ఆ డబ్బు దుర్వినియోగం అవుతోంది. వారికి కూడా హాస్టలు భవనం ఏర్పాటు చేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషను సరిగా ఫాలో కావడం లేదని ఇక్కడ కూడా వచ్చింది. ఏ డిపార్టుమెంటులోగాని, యూనివర్శిటీలలోగాని కాకతీయ యూనివర్శిటీలోగాని, ఉస్మానియా యూనివర్శిటీలోగాని వెంకటేశ్వరా యూనివర్శిటీలోగాని సరిగా రిజర్వేషను అమలు జరగడం లేదు. దీనిని పరిశీలించి రూల్ ఆఫ్ రిజర్వేషను సక్రమంగా ఫాలో అయ్యేట్లు చూసి ఆ ప్రకారం వారికి ప్రాతినిధ్యం లభించేట్లు చూడాలి సోషల్ సెక్యూరిటీ విషయంలో ఒక జిల్లాకు కేటాయించిన డబ్బు సక్రమంగా వినియోగబడడం లేదు. బ్రాట్ ఫార్వర్డ్, కేరీ ఫార్వర్డ్ అవుతోంది. అ హీనవర్గాలకు ఎన్నో అన్యాయాలు అవకతవకలు జరుగుతున్నాయి. నష్టపోయినవారికి నష్టపరిహారము సరిగా అందిడం లేదు. నష్ట పరిహారము ఇప్పించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి ఫైనాన్సు కార్పొరేషనులో మార్జిన్ మని మాత్రమే ఇస్తారు, బ్యాంకులు సరిగా లోన్సు ఇవ్వడం లేదు. ప్రతి జిల్లాకు 5000 యూనిట్సులను అమలుచేస్తామని ఒక కార్యక్రమం ప్రభుత్వం తీసుకున్నారు. అది సక్రమమైన పద్ధతిలో జరగడంలేదు. రిజర్వు బ్యాంకు కూడా మెడ్యూల్డు కాస్టు ఫైనాన్సు కార్పొరేషనుకు తగినంత డబ్బు కేటాయించినట్లయితే దాని ద్వారా వీరి ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి అవకాశం ఉంటుంది. రిజర్వు బ్యాంకు మెడ్యూల్డు కాస్టు ఫైనాన్సు కార్పొరే

పనుకే మొత్తం ఇచ్చి ఆ స్కీములను పరిశీలించి ప్రపోజల్స్ పరిశీలించి ఏ స్కీముకి అవసరమో దానికి డబ్బు ఇవ్వాలి. స్కీములను పరిశీలించడానికి ఇండస్ట్రియల్‌గా అనుభవం ఉన్న అధికారులను నియమించాలి. 5000 కాటుం కాలకు అనేదాంట్లో రంగారెడ్డి జిల్లాలో ఎన్నో అప్లికేషనులు ఉన్నాయి. ఎన్నో అప్లికేషనులు పరిశీలించారు. వానిని తనిఖీ చేసి డి. ఎస్. ఓ. వెళ్ళి పరిశీలించారు. స్కీము పరిశీలించిన తరువాత డబ్బు కేటాయించ లేదు అవి ఇంకా పెండింగులో ఉన్నాయి బ్యాంకులలో. మార్జిన్ మనీ కాక, ఎస్. సి. కార్పొరేషన్ ద్వారా చేయిస్తే బాగుంటుంది గ్రామ స్థలాల విషయంలో పట్టణాభివృద్ధి సంస్థగాని హౌసింగ్ బోర్డు గాని గృహ నిర్మాణం చేస్తే బాగుంటుంది. వారికి డబ్బు కేటాయించాలి. మార్జిన్ మనీ బ్యాంకుల ద్వారా కాకుండా ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఇస్తే ఈ గృహనిర్మాణ పథకాలు సక్రమంగా జరుగుతాయి. నా నియోజక వర్గంలో 800 ఇళ్లు నిర్మించాను. అవి కట్టించేటప్పుడు ఋణాలు సేకరించడం చాలా కష్టమయింది. కనక ఈ హరిజనులకు మార్జిన్ మనీ బ్యాంకుల ద్వారా కాకుండా సైనాన్సు కార్పొరేషన్ ద్వారా ఇప్పిస్తే బాగుంటుంది సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో చాలా తక్కువ మంది ఆఫీసర్లు ఉండడం వల్ల పనులు త్వరగా జరగడం లేదు జిల్లాలో ల్యాండు ఎక్విటిషను ఆఫీసరు ఒకరే ఉన్నాడు. బి.సి., ఎస్.సి.ల స్కాలర్‌షిప్స్ విషయంలో ఒకరు ఉన్నారు. వాటిని పరిశీలించడానికి ఇన్స్‌పెక్టర్లు గాని సూపర్‌వైజర్లు గాని లేరు. వారికి ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లు ఈ సంవత్సరం కాకుండా వచ్చే సంవత్సరం దొరుకుతున్నాయి. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఫీజులు వెంటనే దొరకడం లేదు. అందువల్ల సిబ్బందిని ఎక్కువ చేయడానికి మంత్రి పూనుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

12-00 noon

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు (రాపూరు):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, స్త్రీ సంక్షేమం శాఖల పద్దుల మీద చర్చ జరుగుతున్నది. దీనిలో ముఖ్యంగా సాంఘిక సంక్షేమం గురించి మనం చర్చించవలసి ఉన్నది అంటే గిరిజన, స్త్రీ సంక్షేమం వదిలివేయాలని కాదు. ఈ సాంఘిక సంక్షేమంలో కనీసం ఈ చెప్పులుడిన వారు అందరికి కూడా—ఈ హరిజనులకు, గిరిజనులకు అందరికి కూడా—కూడు, గుడ్డ, నీడ ఇవ్వాలని ఉద్దేశం, మొదట నీడ ఇవ్వడంతో మొదలు పెట్టాలి. నీడ ఉంటే ఎక్కడన్నా కొంత అడుక్కొని తెచ్చుకొని నీడలో కూర్చుని తినడానికి వీలుంటుంది. దానికోసం ఈ వద్దులో ఎక్కువగానే కేటాయించడం జరిగింది. ప్రప్రథమంగా స్థలసేకరణలో కొన్ని ఇబ్బందులను గురౌతున్నాము. ప్రభుత్వం సేకరించడానికి పూనుకున్న స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించుకొని విడుదల చేయకుండా చేస్తున్నారు. పట్టా భూముల విషయంలో వారు హైకోర్టుకు వెళ్ళి వాటిని స్తంభింపచేయడం జరుగుచున్నది. ప్రత్యేకంగా ఇటువంటి కేసులు ఎక్కడికక్కడ పరిష్కారం చేసే పనై నటువంటి పంథా అనుసరించాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. హైకోర్టులో

చూడా ఈ కేసులకు ఒక లాయర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి—వారికి వేరే కేసులు ఇవ్వకుండా—వాటిని పరిష్కరించడానికి ఒక గిరుపు ఏర్పాటు చేస్తే తప్ప ఆ కేసులు త్వరగా అవుతున్న వద్దతిలో పరిష్కారం కావు కనుక అటువంటి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసి సరయినటువంటి పద్ధతి అవలంబించి ఈ వేదలకు ఇళ్ళ స్థలాలు త్వరితగతిని దొరికేట్లు చూడవలసిందిగా మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఈ ఇళ్ళ స్థలాల నేకరణ విషయం చాలా సీరియస్‌గా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇళ్ళ నిర్మాణానికి రూ. 400 లు అందులో రూ. 200 ధన రూపంలోను రూ. 200 ధాన్య రూపంలోను ఇస్తున్నాము. ఇప్పుడు దానిని రూ 1000 కి పెంచడం జరిగింది. అది ఎంతో ఆనందదాయకమైన విషయం. ఈ వెయ్యి రూపాయలు ఏ రూపంలో ఇస్తారో తెలియదు. రూ. 500 ధన రూపంలోను, రూ. 500 ధాన్యం రూపంలోను అయివుంటుందని అనుకొంటున్నాను. పల్లెలలో నివాసయోగ్యమైన ఇళ్లు ఏర్పాటు చేసుకోవడానికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. దీనిని త్వరగా చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు ఎక్కువ డిమాండు పెరుగుతున్నది. రూ. 400 ఉన్నప్పుడు ఎక్కువ జనం రాలేదు. వెయ్యి రూపాయలు అంటే ఎక్కువ మంది ఇది వినియోగించుకోడానికి రావచ్చు. ఇప్పుడు మనం కేటాయించిన నిధులు తక్కువ కావచ్చు సప్లిమెంటరీ బడ్జెటులో అయినా ఎక్కువ కేటాయించి ఈ డిమాండును నెట్టుకునేట్లుగా చూడాలని కోరుతున్నాను. వీటికి ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న కాలనీస్‌లో ఎక్కువగా పూరి గుడిసెలు ఏర్పాటు చేస్తున్నారు. వాటిలో ఒక కమ్యూనిటీ హాలు గాని దేవస్థానం గాని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు తలదాచుకునేందుకు ఏర్పాటు చేయాలి. సుందరరామమ్యగారు చెప్పారు వారి నియోజకవర్గంలో వరుసగా వాన కురిసిందని, ఒక్కొక్కటి 10 కిలోలరాళ్లుకూడా పడ్డాయని అటువంటప్పుడు ఒక కమ్యూనిటీ హాలు గాని దేవస్థానం గాని ఉంటే వారు అందులో తలదాచుకునే అవకాశం ఉంటుంది. దానికోసం తొందరలోనే—ఇతర సౌకర్యాలతో పాటు—బావులు, ఎలక్ట్రిసిటీ, రోడ్లు, ఇంటింటికి దీపం—ఇలాంటి వాటితో పాటు కమ్యూనిటీ హాలు కూడా ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇంకా కొన్ని ప్రోగ్రాములు ఏర్పాటు చేశారు. నీడ తర్వాత కూడు, గుడ్డ ముఖ్యమైనవి. కోవరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీలు పెట్టాము. అందులో 70 శాతం బాగానే పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఇంకోపథకం ఏర్పాటు చేసి-ప్రతి కుటుంబానికి-దారిద్ర్య రేఖ క్రింద ఉన్నవారికి రూ. 500 లతో ఒక స్థాయికి తీసుకువచ్చి—వారు నెలకు రూ. 200 అదనంగా తమ ఆదాయానికి జోడించుకునే ఏర్పాటు చేయాలి. అక్కడి స్థానిక పరిస్థితులనుబట్టి బర్రెలో, ఒండిఎడ్లనో, గొర్రెలనో, బావో, ఆయిల్ ఇంజనో వారు పెట్టుకుంటే బాగుంటుంది. ఈ విధంగా ఆలోచించి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. కానీ ఇలాంటి విషయాలలో బ్యాంకులు ముందుకు రావడం లేదు. అందువల్ల ఇటువంటి స్కీములు దెబ్బతింటున్నాయి. ఇదివరకు ఏ బ్యాంకులు ముందుకు రావడం జరగవందువల్ల ఎవరూ ఎలాంటి పనులు చేసే అవకాశం లేకుండా పోయింది. బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో

వెనక్కు పోయినందువల్ల ఎవరికైతే అభ్యున్నతికి తోడ్పడలేకపోతున్నామో వారికి సరైన విధంగా తోడ్పడలేకపోతున్నాము. ఎస్.ఎఫ్.డి.ఎ., ఎస్. సి., బి.సి., కార్పొరేషన్ కొంత సూర్జిన్ మనీ విడుదల చేస్తున్నారు. ఈ సంస్థల ద్వారా మనం సగం డబ్బును సమకూరుస్తున్నా, మిగతా సగం డబ్బు ఇవ్వడానికి బ్యాంకులు వెనక్కు పోతున్నందువల్ల ఈ ఆర్థిక సహాయాన్ని కూడా వారు అందుకోలేకపోతున్నారు. అవసరమైతే బ్యాంకుల మీద వత్తిడి తీసుకువచ్చి ఎలాగైనా సరే వారి సహాయం తీసుకోవాలి 50 శాతం మనం ఇచ్చేది విడుదల చేస్తే మిగతాది ఎక్కడైనా తెచ్చుకొని చేసుకుంటారు కాబట్టి మొత్తం ఫండ్స్ మురిగిపోకుండా ఉంటుంది ఇది ఆలోచించాలని కోరుతున్నాను. హాస్టల్సులో కొంత పక్షపాతం జరుగుతున్నది. దాని విషయం ఆలోచించాలి. ఎక్కడైతే హాస్టల్సు ఉన్నాయో అక్కడ స్కూల్సులో పిల్లల సంఖ్య ఒక స్టాండర్డుగా ఉంటున్నది ఆ సంఖ్య పడిపోవడం లేదు. హాస్టల్సు లేనిచోట్ల— ఎక్కడ హాస్టల్సు ఉంటే అక్కడికి పిల్లలు వెళ్ళి చేరిపోవడంవల్ల ఇక్కడి స్కూల్సులో సంఖ్య పడిపోవడం జరుగుతున్నది. అందువల్ల ఇక్కడ అగ్రకులాల
12-10 p. m. వారైనా కమ్మవారు, రెడ్లు మొదలైనవారు చదువుకునేందుకు కూడా వీలులేకుండా ఈ హాస్టల్సు లేని స్కూల్సులో వెళ్ళిపోయి ఇబ్బంది కలుగుతున్నది అందుచేత గ్రామీణ ప్రాంతాలలో ఇది చాలా ఉపయోగాన్ని, సంచలనాన్ని కలిగిస్తున్నది అందువల్ల ప్రతి హైస్కూలుకు ఒక హాస్టలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేయాలి. అట్లా కాకుండా పోతే హాస్టల్సు ఉన్నచోటే జనము కేంద్రీకృతం కావడం, ఒత్తిడి వెరగడం అక్కడనే అనేక సంస్థలు విలసిల్లడం దానివల్ల కొన్ని ప్రాంతాలకు విస్మరించడం జరుగుతోంది. నావరకు నేను చెప్పాలంటే 1972 నుంచి ఒక హాస్టలు నేను అడుగుతూనే ఉన్నాను. కాని తొమ్మిది సంవత్సరాల నుంచి వచ్చిన మంత్రులు ఇస్తామని చెప్పినా ఎవరూ ఇచ్చిన మాటను పోలేదు. ఇప్పుడు రంగారావు గారు, లక్ష్మణదాసు గారు ఇద్దరు మంత్రులు ఉన్నారు. కాబట్టి ఒక హరిజన హాస్టలు, ఒక వెనుకబడిన తరగతుల హాస్టలు ఇస్తారనుకుంటున్నాను. నా నియోజకవర్గంలో రెండు హరిజన హాస్టల్సు ఉన్నాయి. కాని వెనుకబడిన తరగతుల హాస్టలు లేదు. అందుచేత వీరిద్దరూ చెరొక హాస్టలు ఇస్తారనుకుంటాను, ఇది స్వార్థమే అనుకోండి. తొమ్మిది సంవత్సరాల నుంచి ఒక హాస్టలు ఇవ్వకపోయినా సంవత్సరానికి ఒక 10 శాతం హాస్టల్సులో సీట్లు పెంచడం మాత్రం జరుగుతోంది.

ఈనాడు దేశములో ఈ రిజర్వేషన్సు ఒక సంచలనాన్ని సృష్టిస్తూ ఉంది. దీని విషయములో చాలా రాష్ట్రాలలో ఇది ఆందోళన తెస్తున్నది. రిజర్వేషన్సు లేకుండా పోవడం అనేది సరయిన విషయం కాదు, అది న్యాయం కూడా కాదు. రిజర్వేషన్సు ఒక్క పరిమితి వరకు ఇస్తూ పోవడం మంచిది-ఇది నా వ్యక్తిగతమైన అభిప్రాయం. దీని గురించి ఎవరు ఏవిధమైన అభిప్రాయముతో ఉన్నా నేను బాధ్యుడిని కాదు, పార్టీ విషయము కాదు. ఒక కుటుంబానికి ఒకేసారి మనము ఆదాయం చేసే దానికి ప్రయత్నము చెయ్యాలి. ఒకాయన కలక్టరుగా ఉంటూ,

ఆయన యస్.సి. అయినంత మాత్రాన లేక బి.సి. అయినంత మాత్రాన అయనకు ఇచ్చిన రిజర్వేషన్ను, రాయితీలు ఆయన బిడ్డలకు ఇవ్వడంలో న్యాయం కనపడదు. కలక్టరుగా ఉన్నవారిని, పాకీ పని చేసేవారిని సమానముగా చూడకేము. కలక్టరు పిల్లలకు, పాకీ పనివాని పిల్లలకు పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఆ తారతమ్యాలు గమనిస్తూ దీనికి ఎక్కడో ఒక ఫుల్ స్టాప్ వాకపోయినా మరొక విధంగా డైవర్ట్ చేసి మరొక విధంగా వైకివచ్చే దానికి అవకాశం కల్పించాలి. బి.సి. హాస్టల్సు ఏర్పాటు చేసినాడు. వారికి ఫస్ట్ మార్కులను బట్టి హాస్టల్సులో వసతి కల్పిస్తాము అంటున్నారు. ఎందుకంటే మార్కులు ఎక్కువ రావాలంటే వారి తల్లిదండ్రులు చదువుకున్న కుటుంబానికి చెందినవారై ఉండాలి లేదా వారు ఏదైనా ట్యూషన్ చెప్పించుకొనే అవకాశం ఉండాలి. దీనివల్ల ధనవంతుల బిడ్డలకు హాస్టలులో సీట్లు వస్తున్నాయి. పిల్లలకు 45 శాతం, 50 శాతం మార్కులు అని పరిమితము పెట్టినప్పుడు అయన ఒక ఉన్నత కుటుంబానికి చెందిన వాడయితే, ఫలము ఏదైనా వారికి లభిస్తోంది అలా కాకుండా ఎస్.సి, ఎస్.టి మనము ఏ నిర్ణయము తీసుకుంటామో అదే విధంగా తక్కువ మార్కులు వచ్చిన పిల్లలకు కూడా సీట్లు కల్పించడానికి ఏర్పాటు చేయాలి అట్లానే ఎకనామిక్లీ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారికి గత సంవత్సరం ఆదేశాలు, మరల ఇచ్చినారు. నేను చెప్పినటు వంటి పద్ధతిలో అయిదు మైళ్ళకు ఒక హైస్కూలు, ప్రతి హైస్కూలు ఒక హాస్టలు ఏర్పాటు చేస్తే ఈ బి.సి.లను గుర్తించకపోయినా మేము ఏమి అనుకోము. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :-అధ్యక్షా, ఈ పద్దును సమర్థిస్తూ మన ఆంధ్ర ప్రదేశ్ రజతోత్సవ అవతరణ సందర్భములో ప్రభుత్వం ఈ అట్టడుగున పడిన కులాల వారికి, వర్గాల వారికి కొంత సహాయము చేయడానికి చేపట్టిన కార్యక్రమం భూమి పట్టాలు, ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వడం మొదలైనవి ముఖ్యముగా సిటీలో చేసినటువంటి వాటికి నేను అభినందిస్తున్నాను. నిన్న లచ్చన్న గారు అన్నారు. ఏదో కులం ప్రస్తావన తీసుకువచ్చారు. కులం కాదు ముఖ్యం హృదయం. ఈ అట్టడుగున ఉన్న, పడిన వర్గాలకు సహాయం చేయాలనే హృదయం ఉన్న ఒక వ్యక్తి ముఖ్యమంత్రి కావడం నిజంగా ఈ రాష్ట్రము యొక్క ఆదృష్టముగా నేను భావిస్తున్నాను. ఎప్పుడూ మన వెంకయ్యనాయుడు గారు అంటూ ఉంటారు-వేను మాట్లాడే భాష ముఖ్యమంత్రిగారికి తెలుస్తుందా అని. ప్రజల హృదయాలలో ఉన్న భాష కొంతవరకు ఆయన తెలుసుకోగలడన్న విషయము మాత్రం నేను విశ్వసిస్తున్నాను. ఈ సంవత్సరం అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా పరిగణించాము. ఈ సందర్భములో మన మనస్సు, హృదయము ఆదురదృష్టవంతులై న ప్రసరించి వారి సంక్షేమము కొరకు రాష్ట్రముగా, ప్రజలుగా, శాసనసభ్యులుగా మన బాధ్యత ఏది ఉందో దాని విషయములో కొంతవరకు మనము చర్చించుకొని కార్యక్రమాలను నిర్వహించ

వలసిన బాధ్యత మనపైన ఉన్నది. వాళ్ళకి ఉద్యోగాలు కల్పించి వారిని సమాజములో సమానముగా ఒక కాంప్లెక్స్ అనేది లేకుండా సమానముగా ఇంటిగ్రేటెడ్ అయిపోయేటట్లు చూడటానికి మనము కార్యక్రమాలను నిర్వహించవలసి ఉంటుంది. శిక్షణ పొందిన అంగవికలాంగులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రానికి చెప్పింది. దీనిని ఖచ్చితముగా అమలుజరపవలసిన బాధ్యత మనపైన ఉంది. దీని మేరకు ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

మన రాష్ట్రములో డెఫ్ అండ్ డమ్బ్ ట్రెయినింగు ఇన్స్టిట్యూట్ ఒక్కటి మాత్రమే హైదరాబాదులో ఉంది. వికలాంగులకు శిక్షణ ఇవ్వడానికి ఇన్స్టిట్యూషన్స్ కు శిక్షణ ఇవ్వడానికి కొన్ని ఇన్స్టిట్యూషన్స్ కావలసిన అవసరం ఉంది. వీటిని పెట్టడానికి కేంద్రప్రభుత్వాన్ని మనము కోరాలి. వీరికి తగిన వృత్తులు కల్పించడానికి ఏర్పాట్లు చేయాలి. వీటి ద్వారా వారికి పునరావాసం కల్పించడానికి తగిన సంస్థలను పారంభించవలసి ఉంది. ఇలాంటి టీచర్స్ ట్రెయినింగ్ సెంటర్స్ కోసం ప్రయారిటీ బేసిస్ మీద ఫండ్స్ రిలీజ్ చేయమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ప్రార్థించవలసిన అవసరం ఉంది. హేండికేప్ అన్నప్పుడు మెన్ గురించే ఆలోచిస్తున్నాము కాని హేండికేప్ట్ వుమెన్ అండ్ చిల్డ్రన్ గురించి ఆలోచించవలసిన అవసరం కూడా ఉంది There is only provision for three Homes for the handicapped. ప్రతి జిల్లాకు ఒక హేండికేప్డు హోమ్ ఉండవలసిన అవసరం ఉంది. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు కూడా ముందుకు వస్తున్నారు. మొన్న ఈ మధ్యనే వల్లిమ గోదావరి జిల్లాలో ఒక ఎక్స్-ఎం.పి. గారు నేను కొంత డబ్బు ఇస్తాను, స్థలం కూడా ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను మీరు ఏర్పాటు చేయండని అడిగారు. ఆ విధంగా ముందుకు వచ్చే వారి సహాయం కూడా తీసుకొని ప్రభుత్వం ప్రతి జిల్లాలోను ఇలాంటి కేంద్రము ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

ట్రెయినింగ్ ఫర్ బ్లైండ్ వుమెన్ – ఇది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు చేపట్టాలి. ఈ హేండికేప్డ్ విమెన్‌కు స్కూల్సులో టీచర్సు గాను, ఫ్యాన్సుగాను, అక్కరుకు స్వీపర్సు గాను ఉద్యోగాలు కల్పిస్తే 40 వేల మంది స్త్రీలకు పునరావాసం కల్పించగలుగుతారు. ఈ విషయం ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేయాలి. ప్రయివేటు, ఎయిడెడ్ స్కూల్సు కూడా ఈ విషయంలో సహకరించవచ్చు. పూనమల్లిలో హేండికేప్డ్‌కు ట్రెయినింగు సెంటరు ఉంది. అలాంటిది మన రాష్ట్రములో కూడా ప్రారంభించాలి. వారు మేము కుంటివారము, గ్రుడ్డివారము అనే ఒక భావముతో లేకుండా వారు కూడా సమానముగా, ఇంటిగ్రేట్ అయిపోయి వారిలో ఒక అవయవం లోపం ఉన్నట్లు, కళ్లు లేకపోతే కాళ్ళు లేకపోతే వారి మేధస్సు ఇంకా ఎక్కువగా చురుకుగా పనిచేస్తూ ఆ లోపం ఇంకో విధంగా భర్తీ అవుతుంది. అటువంటప్పుడు సమాజం వారి శక్తిని ఉపయోగించుకోవాలి. సూర్‌దాసు గురించి మీకు తెలుసు. అయన ఒక మహాభక్తుడు, కవి, ఆయన గుడ్డివాడు. ఆయనను ఎవరో పాపం మీరు గుడ్డివారు కదా అంటే లేదు ఈ పాపపు ప్రపంచము చూడలేక నేనే కళ్ళు

లోపలికి తీసుకెళ్తాడు అన్నాడు. మరి ఏదో ఒక్కడ్డివారిని కుంటివాడని చులకనగా చూడనక్కరలేదు. ఇక వికలాంగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా వారు తిరిగిరాకుండా వారికి కారణాలు ఏమిటని పరిశీలించి, డైసెబిలిటీ ప్రివెన్షన్ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. 1981లో ఇప్పుడు మనం జనాభా లెక్కలు సేకరిస్తున్న సందర్భంలో ప్రతీ ఒక్క వికలాంగులు ఎంతమంది ఉన్నారనే సమాచారం సేకరించాలి, అలాగే వారిలో వారిలో అన్ ఎంప్లాయిడ్ ఎంతమంది, ఎంప్లాయిడ్ ఎంతమంది ఉన్నారనే వివరాలనుకూడా సేకరించవలసిన అవసరం వుంది. అలాకాకుండా అన్ని విషయాలలోనూ వారికి రిజర్వేషన్ కల్పించాలి. ఇక ఎక్సైజ్ విషయం తీసుకుంటాం. నేను ఆ కాంట్రవర్సీలోకి పోదలుచుకోలేదు కాని మరో తెలంగాణా, ఆంధ్ర ఉద్యమాలు నడిపాం. మొన్న నా వద్దకు ఒక ఎక్సైజ్ వచ్చాడు, వాడు తెలంగాణా ఉద్యమ సందర్భంలో ఆతని కాలికి గుపాల్ గడ్డ ఎగిరిందట, ఆ ఆతని కాలును తీసివేసారట. మన్న మొన్నటి ఉద్యమంలో కూడా జరిగాయి కాబట్టి ఇలాంటి అల్లర్లు జరిగినప్పుడు మనకి గుర్తుండి పోతాయి ఆంగవిహీనులైనవాళ్ళు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు వాళ్ళకు ఆర్థికసహాయం లింబ్స్ అనుకూలంగాని ముదలయిన ఎయిడ్స్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఇట్టి అది మనం చేయవలసివుంది. ఇది పోతే ఒక సమాజంలో స్త్రీకి ఉన్న స్థానాన్ని బట్టి ఆ సమాజం ఉన్నత స్థితిలో ఉందా లేక వెనకబడిన స్థితిలో ఉందా అన్న విషయం నిర్ణయించబడుతుంది. ఇప్పుడు స్త్రీ అబలా సబలా లేక ఎక్కువా, తక్కువా అన్నది కాదు. ఈనాడు భారత రాజ్యాంగంలో స్త్రీలకు పొందుపరచబడిన అవకాశాలను, హక్కులను వినియోగించవలసిన బాధ్యత ప్రత్యేకంగా స్త్రీలపై ఉంది. కుర్రవాడయినప్పటికి సంజయ్‌గాంధీ రు ప్రజాసేవ పెట్టినట్లే. అలాంటి కార్యక్రమంలో ప్రధానమైంది వరకట్నాన్ని నిషేధం. మన్న నా వద్దకు ఒక్క అమ్మాయి వచ్చింది, ఆమెకు నలుగురు పిల్లలు కలిగిన తరువాత ఆమె భర్త తనకు ఇస్తానన్న ఐదు లేదా ఎనిమిది వేలు ఇవ్వలేదనే నెపంతో వాళ్ళను వదిలి పెట్టి వెళ్ళిపోయాడు నలుగురు పిల్లలున్న ఆ అమ్మాయికి ఉద్యోగం లేదు. ఈ వరకట్నం పిశాచానికి రోజు రోజుకూ ఎంతో మంది బలియిపోతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక స్త్రీ చనిపోతోంది. కిరోసాయిలు పోసుకొని చనిపోతున్నారని మన పత్రికలలో చూస్తునేవున్నాం. నిజంగా చూస్తే వాళ్ళను తగలబెడుతున్నారు. దీనికి మనం చేయగలిగిందేమిటి? ఈ హౌస్‌లోనే చూశారట్లయితే కొంతమంది వివాహం కాని ఎం.ఎల్.ఏలు ఉన్నారు. వారు కట్నం లేకుండా వివాహం చేసుకోవటానికి చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన వారిని చూసేందుకు కొన్ని హోమ్స్ ఉన్నాయి. మొన్న నేను తిరుపతిలో ఉన్న ఒక హోమ్ కు పోయి చూస్తే అక్కడ గ్రాడ్యుయేట్స్ అయిన అమ్మాయిలు ఉన్నారు. కట్నం లేకుండా, కులమత ప్రసక్తులు లేకుండా వారిని చేసుకొనడానికి పిల్లలు తయారౌతారా? ఇట్ ఈజ్ ఎ చాలెంజ్ ఫర్ దెమ్.

అసలు కట్నం అనేది పోవాలంటే ఉద్యోగాలలోగానీ ఇతర విషయాలలోగానీ స్త్రీలకు ఈక్వల్ రైట్స్ ఉండి, ఒక స్టేటస్ ఉన్నప్పుడే కట్నం పిశాచి అనేది ఆటోమేటిక్‌గా పోతుంది. స్త్రీలకు ఏంప్లాయిమెంట్ విషయంలో కేంద్రంలో లేబర్ డిపార్టుమెంట్ క్రింద అడ్వయిజర్ కమిటీ ఆన్ ఉమెన్ ఎంప్లాయిమెంట్ అనే ఒక కమిటీ ఉంది. దానికి లేబరు డిపార్టుమెంట్ చైర్మన్‌గా లేక వేరే అధికారి చైర్మన్‌గా ఉన్నాడు, అలాంటి కమిటీని మనరాష్ట్రంలోకూడా లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ డిపార్టుమెంటులో ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఇకపోతే రేప్స్, మర్డర్స్ అన్నవి రోజూ చర్చకు వస్తున్నాయి. వీటిని అరికట్టడానికి ఏమి చేస్తున్నారు? మనం ఏమి చేయకపోతే వివరాలు ప్రజలే చట్టాన్ని తమ చేతులోకి తీసుకొనే ఒక పరిస్థితి ఏర్పడుతుంది. బాగేవట్‌లో అదే జరిగింది. దాన్ని చట్టం ఉంచి ఉండేదో లేదో తెలియదుగాని ఈ లోపలే వాణ్ణి కాల్చి చంపారు. మరి ఇటువంటి పరిస్థితి వచ్చేవరకు అలాగే ఉండక కఠినమైన చర్యలు తీసుకునే విషయం తీవ్రంగా ఆలోచించవలసి వుంటుంది. అంతేకాకుండా స్త్రీలకు సెల్ఫ్-డిఫెన్స్ కోరికు ట్రెయినింగ్ ఇవ్వడానికి సెంటర్సు ఏర్పాటు చేయవలసి వుంది. గర్ల్స్‌కు స్కూల్సులోనూ, కాలేజీలోనూ జూడో లేక కరాటే వంటి విద్యలలో ట్రెయినింగ్ ఇవ్వాలి. కెప్టెన్ లక్ష్మి పిల్లలు గీత, సంజయ్‌లు చంపబడ్డప్పుడు మనకు గమనింపించింది? అయ్యో, వీళ్ళకు ఏ కరాటేషో లేక జూడో వచ్చివుంటే వీరుండగులను తన్నేవాళ్ళుకదా అనిపిస్తుంది అందువల్ల స్త్రీలకు సెల్ఫ్-డిఫెన్స్ ట్రెయినింగ్ సెంటర్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇకపోతే రమీజాబీ కేసులో ప్రభుత్వం వేసిన ముక్తదర్ కమిటీ తన రిపోర్టును ఇచ్చింది. కాని ఆ రిపోర్టు ఇచ్చిన తరువాత ఏమైంది? ఆ కేసు విచారణ ఇక్కడ జరిగితే మాకు న్యాయం జరగదు కాబట్టి ఆ కేసును రాయచూర్‌కు చేయమని సర్కిల్ ఇనస్పెక్టర్ సింగ్ మరియు ఇతర పోలీసులు కోరితే అందుకు సుప్రీంకోర్టు అంగీకరించి కేసును రాయచూర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అలా జరిగితే సాక్షులు ఇక్కడినుంచి అక్కడికి పోగలుగుతారా? అందువల్ల కోర్టులు కూడా ప్రాక్టికల్‌గా ఉండాలి. It is not that we cannot discuss what judgement was given This House has a right to discuss. ఈ కేసును రాయచూర్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తే ఏమైంది? ఇక్కడినుంచి సాక్షులుపోలేరు. కొంతమంది పోతూ ఉంటే వాళ్ళను బెదరించారు. దాని ఫలితంగా ఆ కేసులో ఎవడు కల్ప్రిట్‌గా ఉన్నాడో వాడు నిర్దోషి అని తీర్పు ఇచ్చారు. మరి ఇన్ని ప్రాణాలు ఎందుకుపోయాయి? కాబట్టి ఇటువంటి పాక్టికల్ డిఫికల్టీస్ కూడా ఉన్నాయి ఈ మధ్యనే మదనపల్లిలోనో మరెక్కడో ఒక పోలీస్ ఆఫీసరు ఒక అమ్మాయిని తన దగ్గరకు పంపించమని ఆ అమ్మాయి తండ్రితోనే అంటే ఆ ఊళ్లోని గర్ల్స్ట్రాజెట్స్ అంతా కలిసి వాడి ఇంటిమీద రెయిడ్ చేసి వానిని తన్నారు. మొన్ననే మనం సెంట్రల్ యూనివర్సిటీలో చూసాం అక్కడ ఏమైందో ? ఆడదంటే అంత చులకన భావం ఎందుకొచ్చింది ? ఒక కమాండో అనా లేక ఒక విలాసవస్తువనా? వాళ్ళలో ఆ సైకాలజీ పోకపోతే even the women will take the law

into their own hands. సెంట్రల్ యూనివర్సిటీలో ఒక లెక్చరర్ ఉన్నారు, ముస్లిం అమ్మాయిను అవమాన పరిచాడు. అప్పుడు యూనివర్సిటీ మూసి వేసారు. ఏమండీ, ఈ వైస్-ఛాన్సలర్ ఇలా మూసివేసాడు అని నేను మొన్న ఫిల్మ్ చెన్నప్పుడు చవాన్‌గారితో అంటే, అవును, ఈ యూనివర్సిటీని మూసి రెండు రోజు లయ్యి అని అంటున్నారు Next day the University was opened and the man was suspended ఇది పోనీ రెండు రెండు రోజులపాటు ఈ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగారికి నిచ్చే నేవకాశం వారు లభించింది. ఇడిఎట్లా ఉంది అంటే this is most unfortunate అలాట్‌మెంట్ విషయం చూస్తే ఈ డిపార్ట్‌మెంటుకు చాలా తక్కువ ఫండ్స్ అలాట్ చేసారు. పాపం చదువుకున్న అమ్మాయి ఆ డబ్బుతో పని చేయమంటే ఎలా చేస్తుంది? కనీసం 5 కోట్ల రూపాయలైనా ఈ డిపార్ట్‌మెంటుకు ఇవ్వాల్సి వుంటే పనులు జరగడం కష్టం. న్యూట్రిషన్ ప్రోగ్రామ్స్ కూడా ఉన్నాయి. ఇకపోతే ఏ. పి. ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది, మరి 5 లక్షలు ఎస్. సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తున్నారు ఆ విధంగా వుమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కూడా ఎందుకు ఇవ్వకూడదు? It is the first of its kind in our country. మొదలు మనం పెట్టినప్పుడు వీరి వేల మందికి లోన్స్ యిచ్చారు. బ్యాంక్స్ ముందుకు రావడంలేదు. మొత్తం పార్టులో 10 లక్షల రూపాయలు మాత్రమే వుమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అలాట్‌మెంట్. సంవత్సరానికి రెండులక్షల రూపాయలు. కనీసం గగ్గా, 37 లక్షలు అయినా ప్రతి సంవత్సరం ఉంటే తప్ప కొంత పని చూపించలేము. శాలరీలో డిస్‌క్రిమినేషన్. ఇతర డిపార్ట్‌మెంట్స్ శాలరీస్ వేరు. వుమెన్స్ డిపార్టుమెంట్ శాలరీస్ వేరు. ఈ డిపార్టుమెంటుకు జీప్స్ వుండవు. జీప్స్ ఉంటే డ్రైవర్స్ ఉండవు. బ్యాటరీస్ ఉండవు. పెట్రోల్ వుండదు. వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ వున్నాయి. ఈ హాస్టల్స్ సెంటర్ తీసుకొని ప్రారంభించాలి. ఎక్కడో అద్దెకు తీసుకొన్న ఇండ్లలో ఉన్నాయి. చిల్డ్రన్ హోమ్స్, వుమెన్ హాస్టల్స్‌గాని మిగతావిగాని వారు వెళ్ళిపోమ్మంటున్నారు లక్ష రూపాయలు అద్దె పెంచినా వారు వెళ్ళిపోమ్మంటున్నా ఒక్క నిముషమైన మనకు సెక్యూరిటీ లేకుండా ఉంటే ప్రయోజనం ఏమిటి? 18 ఏ రాలు అమీర్‌పేటలో స్థలం వున్నది. వుమెన్ అండ్ చిల్డ్రన్ కొరకు కాంప్రహెన్సివ్ కాంప్లెక్స్ హైదరాబాదులోనే కాకుండా జిల్లా కేంద్రాలలో ప్రతిచోట వీర్పాటు చేసుకోవలసిన అవసరం వున్నది. దానికి ప్రయారిటీ యివ్వాలి. వీరందరు స్ట్రాటర్ అయివున్నటువంటి పరిస్థితులలో వారందరిని ఒక నీడకు తీసుకురావలసిన బాధ్యత వున్నది. సమయంలేము లేదు కాబట్టి మిగతా విషయాలు చెప్పకుండా పోతున్నాను ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెపుతూ శెలవు తీసుకుంటున్నాను.

12-30 p.m.

(శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :—అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా మూడు డిమాండ్స్‌పైన మాట్లాడవలసిన అవసరం వున్నది ఈ మూడు డిమాండ్స్‌కు అంధ్రదేశానికి మనం యిస్తున్నటువంటి బడ్జెట్ సంఖ్యలో నగభాగం కేటాయించినా తక్కువేనని చెప్పవలసి వున్నది. అదివాసి, మెడ్యాల్డు కులాలు.

చైల్డ్ అండ్ వుమెన్. జాతిలో సగభాగం అయిన స్త్రీలకు పిల్లలకు, పూర్తిగా వెనుకబడిన తరగతుల వారికి, అంతకన్న వెనుకబడిన ఆదివాసులకు 54 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలుస్తున్నది. రూ. 18 కోట్లు ఆదివాసులకు, 18 కోట్ల రూపాయలు షెడ్యూల్డ్ కైస్ట్స్‌కు, వెనుకబడిన తరగతుల వారికి 17 కోట్లు, స్త్రీలు మరియు పిల్లలకు 5 కోట్లు. ఈ రకంగా 54 కోట్లతో సరిపెట్టాము అని ఆలోచన చేస్తే యిది నామ మాత్రంఅయిన ఆలోచన తప్ప మరొకటి కాదు. ఈ వర్గాలకు మనం చేయవలసింది – కూడు, గుడ్డ, పని. సహాయం చేయవలసిన అవసరం వున్నది. కూడును ఈ ప్రభుత్వం కలిగిస్తున్నదా ? కూడు గురించి భూమి అవసరం నీరు అవసరం. భూమి యిచ్చే పరిస్థితి ఆలోచిస్తే ప్రభుత్వం 20 లక్షల ఎకరాలు భూమి యిస్తాము అన్నారు తరువాత 15 12,4 లక్షల ఎకరాలు అని ఆఖరుకు గ్రామాలలో రెండున్నర లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. పోరంబోకు, బంచరాయి భూములలో వ్యవసాయం చేస్తుంటే భూములలో ఉన్నవారికి తెలుసు. పట్టెలలో, ఒట్టెలలో వ్యవసాయం చేస్తున్నా నీరు దొరకడంలేదు. సామూహిక బావులు యిస్తున్నారు. బ్లాకులలో చూస్తున్నాము ఆ పరిస్థితి చూస్తూ ఉంటే చాల యిబ్బందికరంగా వున్నది. విత్తనాలు సరఫరా చేస్తున్నారు. ఎరువు సరఫరా చేస్తున్నారు క్రిమి సంహారక మందులు సరఫరా చేస్తున్నారు. వారి శ్రమ శక్తి దోపిడి చేస్తున్న విధానం, అనీతి విధానం కొట్టవచ్చినట్లుగా కనపడుతున్నది. భూమి లేదు, భూమి ఉంటే నీరు లేదు. పని చేసుకోడానికి అవకాశం లేనప్పుడు వాడు తిండి తినడానికి అవకాశం లేదు ప్రతి ఒక్కరికి కిలో బియ్యం, ఒక రూపాయి యిస్తామని ప్రకటన చేసినది ప్రభుత్వం. ఈ నాడు అటువంటి కార్యక్రమాన్ని ఏ జిల్లాలో చేపట్టలేని తెలుస్తున్నది. వారికి కూడు సరిగా లేదని చెప్పవలసి వస్తున్నది, గుడ్డ దొరుకుతున్నదా అంటే – బజారులో చూస్తూ ఉంటే – మానం కనబడి కనబడనట్లుగా ధరించేవారు. చింపిరి గుడ్డలు ధరించేవారు. ఈ దారిద్ర్య రేఖకు దిగువ వారని చెప్పబడుతున్న వారు సగం కూడ గుడ్డ కట్టుకోలేని పరిస్థితి వున్నది. వారికి గుడ్డ సరఫరా చేసే కార్యక్రమం జరుగుతున్నది. కన్‌స్యూమర్ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పవచ్చు చెప్పేటటువంటి విధానానికి, గ్రామాలలో జరుగుతున్న విధానానికి తేడా వున్నది కన్‌స్యూమర్ కోఆపరేటివ్ సొసైటీకు యిస్తే యిచ్చినట్లు. అవి కూడ అన్ని గ్రామాలలో లేవు వారు కూడ చౌక గుడ్డను మారు బేరం చేసుకుంటూన్నారు గాని ఎస్. టి, లకు ఎస్. సి. లకు అందడం లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నీడ గురించి విచిత్రంగా వున్నది. 30 సంవత్సరాల నుంచి అట్లాగే నీడ లేకుండా ఈ ప్రభుత్వం సాధిస్తున్నది. సిరిసిల్ల, వేములవాడ, ఇందుర్తి, నా కాన్‌స్టిట్యూయన్సీలో, అన్ని జిల్లాలలో ఇళ్ల స్థలాల గురించి కొన్ని లక్షల కేసులు హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. వాటికి స్పెషల్ బెంచ్ ఏర్పాటు చేసి రెండు మాసాలలో వాటిని విచారించి యిండ్ల స్థలాలు వారికి కేటాయించే కార్యక్రమం లేకుంటే 5 ఏళ్లు అయినా 10 ఏళ్ళు అయినా యింకా హైకోర్టులోనే పెండింగులో

ఉండడం అంటే వారికి ఇళ్ల స్థలాలు యిస్తామని చెప్పడమే అతిశయోక్తిగా కనబడుతుంది: స్పెషల్ బెంచ్ ఏర్పాటు చేసి, స్పెషల్ జడ్జీలను ఏర్పాటు చేసి కోర్టులలో వచ్చిన రెండు నెలల లోపల పరిష్కారం చేయించి గార్నిసులో వారికి కావలసిన చోటు అనుకూలం అని భావించి ఆర్డరు వచ్చినం చేసుకోవే విధంగా చట్టంలో ఏర్పాటు చేసి వారికి ఇస్తే తప్ప నీడ సమస్య పరిష్కారం చేయలేము. స్థలాలు యిచ్చిన చోట గుడిసెలు వేయడం. రు. 400 బదులు రు. 1000 లు అన్నారు. రు 400 లు యిచ్చినప్పుడు ఎన్ని గుడిసెలు యివ్వగలిగారో రు. 1000 రూపాయలు యిచ్చినప్పుడు దాని ప్రకారం తగ్గించివేశారు. ఎవరికైతే యిళ్ల స్థలాలు యిస్తామో వారికి తప్పకుండా వెంటనే వెయ్యి రూపాయలు యివ్వాలి. 100 రూపాయల ఖర్చులకు, 400 రూపాయలు గవర్నమెంట్‌కు యింకా యితర ఖర్చులు వగైరాలకు మందుగానే వెయ్యిరూపాయలు ఖర్చు పెట్టిన తరువాత పరిశుభ్రం యిస్తుంది పరిశుభ్రం యిస్తుందనే ఆశతో నూటికి 10 రూపాయల చొప్పున వడ్డికి తెచ్చి ఖర్చు పెడుతున్నాడు. కొన్ని చోట్ల 10 రూపాయలు యిచ్చినా అప్పు దొరికే అవకాశం లేదు. ఇటువంటి పరిస్థితులలో ఏమీలేనివారికి ఇళ్ళ ఆశ చూపి, వారిని అప్పులపాలు చేస్తున్నారు చెట్ల నీడ క్రింద బ్రతికే పరిస్థితి కల్పిస్తున్నారు. ఈ విధానాన్ని మార్చి, అనుకూలమైన పద్ధతిలో స్థలం యివ్వడానికిగాను, వెంటనే ఒక నెల రోజుల్లో వాళ్ళకు నీడ ఇచ్చే కార్యక్రమం తీసుకోవాలి.

తరువాత, వీటి గతి, ఈ కేటాయింపులో ప్రత్యేకంగా దీనికి కేటాయింపు చెయ్యాలని కోరుతున్నాను. ప్రజలు మలమలమాడిపోతున్నారు. నీరు 12-40 p.m. లేదు, ఇంకా నాలుగు మాసాలు గడవాలి. ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి వస్తుంది. ఈ బి.సి, ఎస్. సి, ఎస్. టి లు వుండే చోట రిగ్గు వేయడం వ్యవసాయ బావులకు వచ్చేట్లు చెయ్యడం, తాగడానికి అత్యంత ప్రధానంగా, ఒక కార్యక్రమంగా తీసుకుని అక్కడ వారికి నీటి సదుపాయం కలుగజెయ్యాలి. లేకపోతే కుండలు బద్దలు కొట్టుకోవడం, అనేక కలహాలకు దారి తియ్యడం జరుగుతూ వుంటుంది. చాల విపత్కర పరిస్థితికి దారి తీస్తుంది. అందువలన, దీనిని అత్యవసర పరిస్థితిగా తీసుకుని వారికి నీటి సదుపాయం కలుగజెయ్యమని మనవిచేస్తున్నాను.

తరువాత, రవాణా సౌకర్యం గురించి, బి. సి- ఒకరు హైదరాబాదు రావాలంటే 50 రూ. లు ఖర్చు పెట్టాలి. మూడు రూ. లు లేనివాడు రాజధాని నగరానికి రావడానికి సోచుకోడు, ఇటువంటి బి. సి లకు రవాణా సౌకర్యం కల్పించాలి. వారి పిల్లలకు వైద్యం, విద్య, పరిస్థితులు ఏర్పాటు చెయ్యాలి.

వైద్యం విషయంలో – గ్రామాలలో ఆర్. ఎం. పి. పోస్టు ఇచ్చారు, సమితిలో రెండు పోస్టు ఇచ్చారు, వారు సరిగా పని చెయ్యడంలేదు, వారికి సరియైన కేటాయింపులులేవు, వారికి మందులు కేటాయించడంలో లోపం వుంది. వారు సరిగా పని చెయ్యరు, మందులులేవు. చెకప్ కొరకు నేను రెండు రోజులు ఉస్మానియా హాస్పిటల్‌లో వున్నాను. ఉస్మానియా హాస్పిటల్‌లో నీళ్లు లేవు.

మందులు కూడా అక్కడ సరిగాలేవు. 20 లక్షల రూ.లు మందులకి బాకీ ఉన్నారు. ఉస్మానియా హాస్పిటల్‌లోనే నీళ్ళు లేకపోతే, మందులు లేకపోతే యింక తక్కిన చోట్ల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో మీరు ఊహించుకోవచ్చు. మన కేటాయింపులు మందులు బకాయిలికే పోతున్నవి. మందులు దొరకవు. జీతనాతాలు తప్ప ప్రజల సౌకర్యం కొరకు, ప్రజల ఆరోగ్యం కొరకు మన కేటాయింపులు వుపయోగపడటం లేదు. ఈ కేటాయింపులు నామమాత్రంగా ఉంటున్నవి, ఇటువంటి పరిస్థితులలో కనీసవేతనాల బోర్డు వ్యవసాయ కార్మికులకు సంబంధించి గత సంవత్సరం ఒక రికమెండేషన్ చేసింది గత సంవత్సరం తర్వాత బడ్జెటు 16 పర్సెంటు పెరిగింది. అయినా, గత సంవత్సరం బోర్డు రికమెండ్ చేసిన ప్రకారం కనీస వేతనాల చట్టాన్ని యీనాటికి అసెంబ్లీ ఆమోదించలేదు. ఆ బోర్డు రికమెండేషన్ ఆమోదించి, దాని అమలులో జాగ్రత్త తీసుకోవాలి, రేడియోలోను, పత్రికలలోను యీ బి.సి.,యస్.సి, యస్. టిలకు ఏదో చేసేస్తున్నాం అనే ప్రభుత్వ ప్రచారం వింటూ వారు ఆంకెంతమాత్రం పూరుకోరు. వీట్లని గుంజుకోవడానికి తమంతట తాము ముందుకువచ్చి, ఉద్యమం, విప్లవం తీసుకొచ్చి, సాధించుకునే రోజు వస్తుంది. అది రాకుండానే, మీరు పని చెయ్యాలని మనవి చేస్తున్నాను. బి.సి. లకు సంబంధించి గత సంవత్సరం మెట్రిక్ పూర్వ పు స్కాలర్‌షిప్పుల కొరకు 2.25 లక్షలు కేటాయిస్తే యీ సంవత్సరం రు. 50 లక్షలు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా 50 లక్షలవరకు పెంచడం సంతోషకరమేగాని, రాబోయే విద్యార్థులను కలుపుకోవడానికి యింతకంటే ఎక్కువ కావలసి వస్తుంది. మెట్రిక్ అనంతరం వారికి గత సంవత్సరం పది లక్షలయితే యిప్పుడు దానిని అరవై లక్షలు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా యీ విధంగా పెంచినందుకు సంతోషమే, వచ్చే విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుంటే యింతకంటే ఎక్కువ కావలసి వస్తుంది. అలాగే ఐ. టి. ఐ. విద్యార్థులకు లక్ష నుంచి ఐదు లక్షలు చేశారు. దానిని పది లక్షలయినా చేసి, వృత్తి విద్యను నేర్పడానికి, ఆ విద్యార్థులను పోత్సహించాలి. పార్శ్వపుస్త్రీకాలకు రెండు నుంచి ఎనిమిది లక్షలు చేశారు. పెంచినందుకు సంతోషం. అందుకు కృషి చేస్తున్న మంత్రిగారికి అభినందనలు తెలుపుతున్నాను. ఇది కూడా సరిపోదు. దీన్ని పెంచాలి. బెస్తలు, వడ్డెరలు మొదలయిన వారి కొరకు ఆశ్రమ స్కూల్సు పెట్టారు. మొత్తం 8 ఆశ్రమ స్కూల్సు, ఇవి సరిపోవు, కనీసం జిల్లాకు ఒకటి రెండు చొప్పున అయినా ఏర్పాటు చెయ్యాలి. అలాగే, ఇప్పుడున్న హాస్టల్స్ కూడా సరిపోవు. వీటి సంఖ్యను పెంచవలసిన అవసరమున్నది. పది, పదిహేను పెంచినా కూడా సరిపోవు. కనీసం 50 హాస్టల్స్ అయినా పెంచవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. అలాగే, అందులో వుండే విద్యార్థుల మెస్ చార్జీలు కూడా పెంచాలి. పెరుగుతున్న ధరలకనుగుణంగా వాటిని పెంచాలి. బి.సి. లకు సంబంధించి రూ35 కోట్లకు తక్కువ ఉండకూడదు. ఆదివాసులకు సంబంధించి 18 కోట్లను 25 కోట్లకయినా పెంచాలి. ఈ మూడు వద్దులకు కలిపి వ్ కోట్లకు తక్కువ వుంచే నడపలేమని మీద్వారా మనవి చేస్తున్నాను. ఇంతవర

ఇచ్చిన దానికి అభినందనలు తెలుపుతూ, యీ ప్రకారం వీటిని పెంచాలని కూడా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు: మాన్యులు, ఈ బడ్జెట్ దాదాపుగా 60 లక్షల ప్రజలకు సంబంధించినది. '81 సెన్సస్ వస్తే గాదాపుగా 80 లక్షల వరకు వస్తుంది. 110 కోట్ల వరకు యీ బడ్జెట్ వుంది. ఇది ఖర్చు పెట్టడానికి, యీ స్కీమ్స్ను తేకపో చెయ్యడానికి మీకు ఇప్పుడున్న సిబ్బంది సరిపోతుందా అనేది ముఖ్యమైన విషయం. జిల్లాలలో సిబ్బంది మాత్రం చాలాకాలంగా, ఆలు కొన్ని సంవత్సరాలుగా యీ పనులు పరిష్కారం కాకుండా, పెండింగ్గా వుండిపోతున్నాయి. అందువేత, ప్రభుత్వం కేవలం ఉద్యోగాలు కాకుండా, డబ్బు శాంక్షన్ చెయ్యడమేగాక, డబ్బు ఖర్చు పెట్టడానికి బృందిని కూడా శాంక్షన్ చెయ్యడం చాలా అవసరం. అసలు యీ సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటును రెవిన్యూ డిపార్టుమెంటులోకి ఎజార్డినేట్ డిపార్టుమెంటుగా చేస్తున్నారు తప్ప, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకి ప్రాధాన్యత వున్నదని, దానికి బాధ్యత వున్నదని, దానికి అధికారాలు ఇవ్వాలని అవసరం వున్నదని అనుకోవడం లేదు, అందువలన, రెవిన్యూ డిపార్టుమెంటు కు సబార్డినేట్ లేకుండా— లాండ్ ఎక్విజిషన్కుగాని, ఇతర్తా, వెట్టి లేబర్ లోగాని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారే గ్రామాధికారుల నుంచి యివి తీసుకుని చేసే మార్పురావాలి. అక్కడ ఇంకొక సమస్య కూడా వుంది, ఇళ్ళ స్థలాల ఎక్విజిషన్లో ఎన్నో జి.ఒస్. ఇచ్చారు. అవన్నీ కూడా కాగితంపైనే వున్నాయి. అమలు కాలేదు. రెండున్నర ఎకరాలలోపు వున్న బీదవారిని తీసుకోవడము అంటే వారివి తీసుకుంటున్నారు. బీదవారి భూమి లీసుకుంటే కాంపెన్సేషన్ వాయిదాలలో కంటే వంటనే ఇవ్వాలని వున్నప్పటికి అది ఎక్కడా అమలు జరగడం లేదు. హరిజన కాలనీస్ తక్కిన కులాల వారికి సాధ్యమైన దగ్గరగా కట్టడం పోయి రానురాను వారిని ఇంకా దూరం తీసుకు వెళ్ళి వారిజన చేరీలను పర్ పెచ్యుయేట్ చేయడం జరుగుతున్నది. దగ్గరగా కడుతూ వెడితే అందరూ కలిసే రోజు, ఇప్పుడే కాకపోయినా త్వరలో నైనా వస్తుంది. ఇవాళ పూర్వం వున్న వాటికంటే కూడా 12-50 p.m
దూరంగా హరిజనవాడలు కట్టడం చాలా శోచనీయమైన విషయం. ఇది పోవాలి. మేము గ్రామాలకు పోయినప్పుడు మమ్మల్ని అడుగుతున్నారు అంతా హరిజనుల కేనా, మేము కూడ సెంటు భూమి లేని వారమే, మాకు ఎందుకు ఇండ్ల స్థలాలు ఇవ్వరు అని ఇతర కులాల వారు అడుగుతున్నారు. హరిజనులతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఇతర కులాల వారికి కూడా ఇండ్ల స్థలాలకు మనం పెచ్చు మొత్తాలు కేటాయించకపోతే ముందు ముందు మనం ఇటువంటి ఆందోళనలను ప్రమాదాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా ఇండ్ల స్థలాలు కేటాయించే ప్రయత్నాలు చేయాలి. రు. 28 కోట్లు ఖర్చు చేశామని పెర్ ఫార్మెన్స్ బడ్జెట్లో చెప్పారు. ఇంకా రూ. 24 కోట్లు కేటాయించినప్పటికి ఇప్పటికే మనం ఎక్కైర్ చేసిన స్థలాలకు మనం డబ్బు పే చేయవలసివుంది.

స్వతంత్రం వచ్చి 30 సంవత్సరాలయినప్పటికి ఇంత కాలంగా మరం ఇండ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం నాగిస్తున్నప్పటికి ఒక్క ఇండ్ల స్థలం కూడా ఇవ్వని గ్రామాలు ఈరోజున ఉన్నాయి. ఈ మధ్యనే ఎలక్ట్రిసిటి బోర్డు వారు ఒక్కొక్క శాసన సభ్యునికి విద్యుదీకరణ చేయడానికి రెండు మూడు గ్రామాలను ఎంచుకునే అవకాశం కల్పించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమ శాఖ వారు ప్రతి శాసన సభ్యునికి ఇంత కాలంగా ఒక్క ఇండ్ల స్థలం కూడా ఇవ్వని గ్రామాలలో ఆరు గ్రామాలను ఎంచుకొనే అవకాశం కల్పించాలి. శాసన సభ్యుడు సూచించిన ఆ ఆరు గ్రామాలు అర్హత కలిగి ఉంటే డిపార్టుమెంట్ ఆ గ్రామాలలో ఇండ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమం చేపట్టాలి. ఇది చాలా అవసరం హరిజన వాడలలో మనం కట్టే ఇండ్లు గుడిసెలు. కనుక అక్కడ పాఠశాలలు లేవు తుఫాను నుంచి రక్షించుకొనడానికి అన్ని గ్రామాలలో షెల్టర్లు కట్టలేము. రేడియోలో తుఫాను అని చెబితే హరిజన వాడలలో ఎక్కడ తలదాచుకోవాలా అని భయపడుతున్నారు. ప్రతి హరిజన వాడలోను ఒక పక్కా స్కూల్ బిల్డింగ్ కట్టినట్లయితే అవి పాఠశాలలుగానే గాక కమ్యూనిటీ హాల్సుగాను తుఫాను షెల్టర్లుగాను కూడా ఉపయోగపడతాయి. అందువల్ల హరిజన వాడలలో పక్కా స్కూలు బిల్డింగ్స్ కట్టడానికి చర్య తీసుకోవాలి. స్త్రీ సంక్షేమ శాఖ వారు ఏవేవో చేస్తున్నారు. ఎస్.ఐ.ఎస్. బ్లాకుల క్రింద డల్టా గ్రామాలలోను మరికొన్ని చోట్ల మరుగు దొడ్లు కట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. స్త్రీ సంక్షేమ శాఖ వారు గ్రామాలకు పోయినప్పుడు అక్కడ స్త్రీలకు నచ్చచెప్పి కొన్ని సెప్టిక్ టాంక్ లెట్రిన్స్ కట్టడానికి ప్రయత్నం చేయాలి. కొన్ని చోట్ల సాధ్యపడక పోతే కమ్యూనిటీ లెట్రిన్స్ కట్టడం చాలా అవసరం. చాలా గ్రామాలలో పగటి పూట స్త్రీలు బైటకు పోయే అవకాశం లేదు. వేదవారున్న చోట పరిస్థితి దుర్భరంగా ఉంది. స్త్రీ సంక్షేమ శాఖవారు గ్రామాలలో సెప్టిక్ టాంక్ లెట్రిన్స్ కట్టించే కార్యక్రమం తీసుకుంటే బాగుంటుంది.

(శ్రీ) కె. ధనరాజు (ఆచంట) :—అధ్యక్షా, సభ వారి ముందున్న బడ్జెటు డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేయాలని సంకల్పించాను. సాంఘిక సంక్షేమ శాఖ పద్దులకు రు. 78 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంతో దరిద్ర నారాయణుల సమస్య తీర్చడం అనేది ఎంత వరకు సాధ్యం అవేది నాకు ఆశ్చర్యంగా ఉంది 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం తీసుకున్నా హరిజనవాడలు 30 సంవత్సరాల క్రితం ఏ విధంగా ఉన్నాయో ఈ నాటికి అట్లాగే ఉన్నాయి. అక్కడక్కడ కొన్ని గ్రామాలు అభివృద్ధి చెందలేదని నేను చెప్పడం లేదు. కొన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయి. ఊరంతా తారు రోడ్లు, విద్యుచ్ఛక్తి, రూరల్ వాటర్ సప్లయి ఉంటాయి. కాని అవేవీ హరిజనవాడలకు ఎక్స్‌టెండ్ చేయరు. కనీసం అప్రోచ్ రోడ్లు కూడా లేవు. ఒక సందర్భంలో మంత్రి గారు గ్రామం వచ్చినప్పుడు హరిజనవాడను దర్శించండి అంటే రోడ్డు ఉందా అన్నారు. రోడ్లు లేవని తెలిసి కూడా ప్రభుత్వం కొంత చొరవ తీసుకుని ఈ కార్యక్రమాలు చేపట్టకపోడం విచారకరం. కనీసం మంచి

నీటి వసతి కూడా లేని గ్రామాలు, హరిజనవాడలు ఉన్నాయి. ఎంతో ఇరిగేషను సౌకర్యం కలిగిన మా ప్రాంతంలో కూడా, అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు, మంచి నీటి కొరత ఉన్న ప్రాంతాలున్నాయి. అక్కడ నూతులు ఉండవు. చెరువులుండాలి. చెరువులు లేకపోడం వల్ల -వశిష్ట నదీ ప్రాంతంలో కొన్ని గ్రామాల చరిత్ర నేను చెబుతున్నాను-మైలు దూరం వెళ్ళి గోదావరి నది నుంచి నీరు తెచ్చుకోవాలి. నదీ ప్రవాహానికి ఆటుపోటులు ఉంటాయి. సముద్రంలోనుంచి వచ్చే నీటివల్ల ఉప్పు నీరు అవుతూంటుంది. అప్పుడు మంచి నీరు కూడా తెచ్చుకునే పరిస్థితి లేదు. వ్యవసాయ కార్మికులకు ఎదురయే సమస్య 50 సెంట్ల భూమి లేని వారికి ట్యాంకరు పంపాలని తహసిల్దారుకు కాని బిడివోకు కాని చెబితే ఆ విధంగా చేయడానికి లేదంటారు. ఆ గ్రామాలలో స్త్రీలకు లెట్రిన్స్ లేవు. నాలుగైదు సెంట్లు భూమి చూడండి, లెట్రిన్స్ కడతాం అంటారు. స్థలం దొరకదు, లెట్రిన్స్ రావు. 30 సంవత్సరాల తరువాత పరిస్థితి ఇది హరిజనవాడలకు వెడితే చెప్పులు తీసి పంచెలు ఎత్తుకుని బురదలో నుంచి వెళ్ళాలి. ఈ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది అనేది అనుమానాస్పదంగా ఉంది. హరిజనులకు గుడిసెల కార్యక్రమం పెట్టారు. రు 400 లతో కడుతున్నారు కట్టిన గుడిసెలెన్ని, ఎన్ని పడిపోయాయి, ఎన్నింటిలో జీవిస్తున్నారనేది నాతో ఎవరైనా వస్తే చూపిస్తాను. దురదృష్టవశాత్తు అక్టోబరు, నవంబరు నెలల్లో తుపాన్లు వస్తే వాటి నుంచి ఎవరూ బైటకు పోలేరు. మేము దరు గుడిసెల్లో పుట్టి పెరిగాము, పవిత్రమైన శాసన సభకు వచ్చికూడా అవే గుడిసెలను పోత్సహిస్తున్నాం అంటే,అది మానవతా ధర్మమా అనిపిస్తుంది. ఇది అన్యాయం. ఇటీవల ముఖ్యమంత్రి గారు వెయ్యి రూపాయిలు ఇస్తాం అన్నారు. కలెక్టరు గారిని అడిగితే నాకు సమాచారం లేదన్నారు. ప్రతి శాసన సభ్యునికి నాలుగైదు గ్రామాలను ఈ స్కీము క్రింద ఇస్తే బాగుంటుంది.

లాండ్ సీలింగ్ క్రింగ పడే మిగులు భూములను హరిజనులకు యిస్తామని పట్టి బూటకపు మాటలు చెప్పారు. దానినుంచి మాకు ఏమీ రాలేదు. వారున్న అసామీల నిండలకు గురి అయినారు. నిజముగా ఆ మిగులు భూమిని హరిజనులకు గిరిజనులకు, వికర్ సెక్షన్స్‌కి యివ్వాలంటే ప్రతి గ్రామములో, 30. 40, 50. 100 యిట్లా ప్రభుత్వ భూములు, దేవస్థానపు భూములు ఉన్నవి. ఆ భూములు ఈ నాటికీ భూస్వాముల, ధనవంతుల చేతుల్లోనే వున్నాయి. ఏ 30 సంవత్సరాల క్రితమో ఎకరానికి 4 బస్తాల కౌలుకు కట్టి వాక్కుభుక్తము చేసుకొంటున్నారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని మాకు ఊరికే యివ్వక్కర్లేదు, కుటుంబానికి ఒక ఎకరం కిస్తుపైన యిస్తే పాగుచేసుకోవడానికి వీలు పడుతుంది. దానివల్ల ఆ ప్రజలకు కొంతవరకు సేవ చేసినవారమవుతాము. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం చాల చక్కని కార్యక్రమం. ఈ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం వల్ల ఇక్కడ అసెంబ్లీలోనే మాకు న్యాయం లేదు. గ్రామాలలో ఎట్లా అవుతుంది ? 82 మంది సభ్యులు గల షెడ్యూల్డు కులాలు, తెగల వారికి మంత్రి వర్గములో వలుగురికి అవకాశం కలుగచేశారు. అంటే ఇక్కడే న్యాయం లేదు,

1-00 p.m

గ్రామాలలో న్యాయం ఎట్లా జరుగుతుంది ? మేము ఉద్యోగాలకోసము పడ్డాడం లేదు. అక్కడ జరుగుతున్న సమస్యలనుబట్టి ఇక్కడ మనవి చేస్తున్నాము తప్ప మరేమీ కాదని మాత్రము మనవి చేస్తున్నాను. జాగ్రత్తగా ఆలోచించాలి. ఎస్.సి.ఫైనాన్స్ కార్పొరేషన్. సెక్యూరిటీ పుచ్చుకొని ఒక్క ఎస్ సి.కి కూడ ఒక్క రూపాయి ఇవ్వరు. ఏ సమస్య అయినాసరే ఒక్క స్ట్రోక్‌తో చెప్పలేరు. ముఖ్యమంత్రి గారితో చెప్పి బ్యాంకులచే ఈ రుణాలు అప్పులు ఇప్పిస్తారా అంటే అదీ లేదు. లిప్ సర్వీస్. దానికి పెద్ద బూట్లు, చెప్పులు వుంటాయి. దానివల్ల మా ప్రజలకు కలిగే ఉపయోగం ఏమీ లేదు. ఆలోచించండి. మన్నలను మనుష్యులుగా గుర్తించండి. సక్రమంగా చేయకపోతే వచ్చే ఉద్యమాన్ని ఎదుర్కొనవలసివస్తుంది. ఇళ్ళ స్థలాల విషయం. ప్రభుత్వం చాల మంచి ఉద్దేశ్యముతో స్థలాలను సేకరిస్తున్నది. 10 20 సంవత్సరాల క్రితము ఆ భూమిని ఏ ధరకు కొన్నారో ఆ ధరనే పే చేసేవారు. ఆ పరిస్థితులలో రైతులు కష్టాలను ఎదుర్కొన వలసవచ్చినపుడు చెన్నారెడ్డిగారి హయాములో రిజిస్ట్రేషన్ ఆఫీసులో నిర్ణయించబడిన రేటును యివ్వాలన్నారు 15 20 వేలకు ఎకరం కొంటున్నా కోర్టుకు వెళ్ళి స్టే తీసుకురావడం తప్పడం లేదు. ఎందరాది ఎకరాల భూమిని ప్రభుత్వాని దక్కకుండా చేసిన భూస్వాములు ఈ అసెంబ్లీలోనే వున్నారు. దేవ స్థానం భూములు సమకూర్చుకోవడం కోసం ప్రభుత్వానికి దక్కకుండా చేసిన వారు యిక్కడనే వున్నారు. సీలింగ్ చట్టాలు యిళ్ళ స్థలాలకు పెట్టిన భూమికి స్టే ఆర్డర్లు యిప్పించే వారు ఈ శాసనసభలోనే వున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :— వారి పేర్లు చెబితే బాగుంటుంది.

శ్రీ కె. ధనరాజు.— వారికి ఒంటరిగా చెబుతాను. వేద ప్రజానీకం నిరాశ నిస్పృహలకు లోను కాకుండా, ఉద్యమాన్ని తలపెట్టకముందే న్యాయాన్ని చేకూర్చాలని, ఉద్యమాన్ని లేవతీస్తే 2 సంవత్సరాల తరువాత మనం యిక్కడకు రాలేమని మన చేస్తున్నాను.

శ్రీ ఎస్.ఆర్ టి పి ఎస్. వీరపరాజు (సాలూరు) - అధ్యక్షా, ఆదివాసీ సంక్షేమం గురించి మన ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలలో స్థంక్షేమానికి బదులు సంక్షోభాన్ని కలుగచేస్తున్నది చెన్నారెడ్డిగారి ప్రభుత్వం హరిజన, గిరిజన సంక్షేమం గురించి ఏ విధమైన శ్రద్ధ తీసుకొన్నదీ మనవిచేస్తాను. మా సాలూరు నియోజకవర్గములో హరిజన, గిరిజనులకు ఏవిధమైన సౌకర్యాలు లేక చాల యిబ్బందుల పాలవుతున్నారు మా సాలూరు నియోజకవర్గములో ఒక జూట్ ఫ్యాక్టరీని నిర్మిస్తామని వెంగళరావుగారి హయాములోనే తలపెట్టారు. మా ప్రాంతానికి వచ్చి పరిశీలించవలసినదని తరువాత వచ్చిన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు దయచేయక పోవడము కాకుండా ఆ ఫ్యాక్టరీ నిర్మాణం గురించి నిరాహారదీక్ష జరిపిన అప్పారావుగారు మొదలగు వారిపైన లాఠీఛార్జి జరిపించడం జరిగింది ఆ ఫ్యాక్టరీ నిర్మాణం యింతవరకు జరగలేదు ఆందోళనచేస్తూ వస్తున్నారు. దీనిగురించి చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలోనే విన్నవించుకుంటే దాని మీద బాగారెడ్డిగారు 9 మాసాలలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని తలనిచ్చారు. 9 మాసాలు

కారు, సంవత్సరం గడిచినప్పటికి ఈ సమస్య పరిష్కారం కాలేదు. గిరిజనుల భూమి ఏ విధంగా అన్యాక్రాంతం జరుగుతున్నదంటే పాచికుంట సర్పంచ్ గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొని లాండ్ సీలింగ్ క్రింద ప్రభుత్వానికి అప్పగించారు. దానిగురించి ప్రొబిబిల్ వెల్ఫేర్ ఆఫీసరు తెలియచేస్తే ఏవిధమైన చర్య తీసుకొనలేదు స్వచక్ర భయం కాకుండా పరచక్ర భయం కల్గినది. మా నియోజనవర్గానికి చెందిన 24 గ్రామాలను ఒరిస్సా ప్రభుత్వం ఆక్రమించుకొన్నది. మా నియోజక వర్గమునుంచి వెళ్లడానికి తగిన రోడ్ సౌకర్యం లేదు. కోటియా గ్రూపు గ్రామాలకు మన వైపునుండి రోడ్ సౌకర్యం కలుగచేయకుండా ఒరిస్సా ప్రభుత్వం వేసిన రోడ్స్ ద్వారా వెళ్లి పరిశీలిస్తే ఆ ప్రజలకు ఏ విధమైన సౌకర్యాలు కలుగుతాయి? అందువల్ల ఈ రోడ్స్ నిర్మాణం విషయంలోను, భూముల విషయంలోను తగిన చర్యలు తీసుకొని గిరిజనులకు సరియైన సహాయాన్ని సమకూర్చవలసివదని కోరుతున్నాను. అయితే 1-10 p. m కార్పొరేషను వారు మా ప్రాంతములో చింతపండు కిళ్లో రు.1—80లకు కొంటున్నారు బయట మార్కెట్టులో ఎక్కువ ధరకు కొంటున్నారు. గిరిజనుల సౌకర్యాల నిమిత్తం పెట్టినటువంటి కార్పొరేషను గిరిజనులను దోపిడి చేసే విధంగా తయారు అయింది గాబట్టి దాని గురించి తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను మరొక విశేషం ఏమంటే విజయవగరం జిల్లాలో అన్ని మునిసిపాలిటీలలో డిగ్రీ కళాశాలలు వున్నవి. వెనుకబడిన గిరిజన ప్రాంతం అయిన సాలూరులో లేదు. ప్రభుత్వం కోరిన మూడు లక్షల రూపాయలు అక్కడ వారు చందాల రూపములో వసూలు చేశారు. కాని సాలూరులో పాలిటెక్నిక్ కళాశాలగాని డిగ్రీ కళాశాల గాని మంజూరు చేయలేదు. ప్రభుత్వం కోరిన డిపాజిట్టు కూడ వెనుకబడిన ఆ ప్రాంతానికి కొంత మినహాయించాలి. చాతలు యిచ్చిన చందాలకు యిన్కం టాక్స్ మినాహాయించాలి. ఒరిస్సాతో వివాదముగల కోటియా గ్రూపు విలేజీలకు ఒరిస్సా మీదుగా వున్న రోడ్డువైనుండి మనం ప్రయాణం చేయవలసి వస్తున్నది ఆంధ్ర మీదుగా యీ గ్రామాల్లో వున్న రోడ్డును బాగు చేసి యీ గ్రామాలకు వెళ్లేవరకు కొత్త రోడ్లను నిర్మించాలి. గిరిజన ప్రాంతం అయిన యీ తాలూకాలో గోముఖి, సువర్ణముఖి వేదావతి నదులపై నిర్మించిన రిజర్వాయర్సు లోపభూయిష్టంగా వుండి గిరిజనుల భూములకు ఎక్కువ వుపయోగపడడం లేదు. నిర్మాణం జాప్యం లేకుండా త్వరితగతిని నిర్మాణం చేయాలి. పెద్దగడ్డ రిజర్వాయరు స్కీము ప్రాథమిక సర్వే అయినప్పటికి దాని నిర్మాణం అతీ గతీ లేకుండా వుంది, కనుక వెంటనే నిర్మాణం చేపట్టాలి. ఈ వెనుకబడిన ప్రాంతాలలో కుటీర పరిశ్రమలకు గాని భారీ పరిశ్రమలకుగాని ప్రోత్సాహం లేక ఎట్టి నిర్మాణం లేదు. ఇప్పటివరకు కోటి రూపాయల పైన మంజూరు కాబడిన జ్యూట్ ఫ్యాక్టరీకి అతీ గతీ లేదు. 12 కోట్లను రెండు కోట్లకు దించి చిన్న ఫ్యాక్టరీలు మాత్రం వెలకొల్పుతామనడం విచారకరం. అది కూడా యింతవరకు ప్రకటనలతోనే సరిపెడుతున్నారు. అక్కడ వున్న ఒకే ఒక జూనియర్ కళాశాలలో పదియవ క్లాసువారు కూడ క్రింద

కూర్చుంటున్నారు. అక్కడ మేష్టార్లకొరత వుంటున్నది. కనుక యీ విధమైనటువంటి అభివృద్ధులను మా హరిజన గిరిజనులకు అందజేసి మా నియోజక వర్గాన్ని అభివృద్ధి పర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ దీనికి సంబంధించిన మా గిరిజన మంత్రిగారు ఒకసారి మా ప్రాంతానికి విచ్చేసి మా గిరిజనులను కలిసి వారి సమస్యలు తీర్చాలని విన్నవించుకొంటూ సెలవు తీసుకుంటున్నాను

श्री अमरसिंग (बोथ) –अध्यक्ष महोदय। मझे आप हिन्दी मे बोलने की इजाजत दीजिए। दलित जाति कल्याण आदिवासी कल्याण तथा महिला कल्याण के लिए जो डिमाड रखे गये है मै उससे सहमत हू। और इसमे जो कमी है उसको दूर करने के लिए मे कुछ कहना आवश्यक समझता हू। मै प्रथम विद्या के विषय मे बात करूगा और हमारे यहा पढाई कैसे हो रही है उसका वर्णन करूगा। आदी वासियो के लिए जो आश्रम स्कूल्स हास्टल्स और दूसरी सस्थाए है उनके विषय मे कुछ कहूगा। आप जानते है कि आदिलाबाद जिले मै बहुत से आश्रम स्कूलस नाम मात्र रखे गये है। वहा पढने वाले बच्चो और पढाने वाले टीचरो की बहुत कमी है। मै यह कह सकता हू कि आज तक इन आश्रम स्कूलो से एक भी लडका मेट्रिक कामियाब नही किया। इसका अर्थ यह है कि जो योजनाए आदी वासियो के कल्याण के लिए बनाई गई है वे ठीक ढग से नही चल रही है। यही कारण है कि आदी वासियो के लिए दिक्कते हो रही है। हा कालेज मे छात्रो के लिए सुविधाए दी गई है यह बहुत अच्छी बात है लेकिन इस मे दिक्कत आरही है। जो हरिजन विद्यार्थिहो उनको प्रथम कक्षा से प्रवेश दिया गया है लेकिन जो असल विद्यार्थी है उनको चोथी और छटी से प्रवेश दिया गया है। हरिजन स्टूडन्टस ग्राम के पास रहते है इसलिय वे सिविलाईजेशन से करीब रहते है लेकिन आदिवासी लोग सिविलाईजेशन से दूर रहते है। इसलिये उनके लिए सीटो की कोई लिमिट न रखी जाए। लिमिट रखने से उनका कल्याण होने की जगह नुकसान होगा। ब्राइट बाइज की स्कीम मे इन बताई गई है। आदिलाबाद मे इसके तहत ५२ सीट दिये गये है और खम्मम की १२२ सीट अदी गइ है। मै यह नही कहता कि उनको क्यो अधिक सीट दी गई है। लेकिन यह कहूगा कि आदिलाबाद को खम्मम के बराबर लाया जाए क्योकि आदिलाबाद एक पिछडा हुआ इलाका है उसका भी कल्याण हो, और वहा के आदिवासियो का भी कल्याण हो।

विद्या के विषय मे मै यह कहूगा कि आदीबासी इलाके मे अध्यापको को रहनेके लिए मकानात नही मिलते, वह लोग झोपडियो मे नही रह सकते। इसलिए मै कहूगा कि अध्यापको को वहा रहने के लिए घर बनाने का प्रोग्राम बनाया जाए ताकि अध्यापक वहा रह सके और बच्चो को पढा सके।

मैं एक और बात यह कहना चाहता हू कि बोगस सर्टिफिकेटस की बहुत चर्चा चलरही है। हमारे वैद्य विदयालयो मे यूनिविर्सिटीस मे और दूसरे एजूकेशनल स्थानो मे भी से छात्र बोगस सर्टिफिकेटस लाकर जाहन हो जाते है और जब यह बात मालूम होती हैतब इनवेस्टिगेशन चलता रहता है। लेकिन इससे कोई लाभ नही होता। क्योकि जो छात्र इस तरह वहा जाते है वे तो पढते रहते है। मे यह कहूगा कि इन सर्टिफिकेटसकी जाच करते समय इस बात की देखना चाहिय कि इससे आदीवासिगो की कोई हानी न हो। इन बातों की रकने के लिए रूलस और रेगुलेशस बनाना चाहिए तब ही इसकी रोक हो सकती है। जिन के बोगस सर्टिफिकेटस पकडे गए वह लोग कोर्ट से स्टे आर्डर लाकर पढाई जारी रखते हैं। में उनकी पढाई के बारे में नही कहरहा हूं।

इप्लाइमेंट के सिलसिले मे यह हो रहा हैकि आदीवासी लोगों को नौकरी नहीं मिलती। गैर आदिवासी लोग तुरत ही नौकरी हासिल करलेते हैं। एसी बहूत सी उदाहरणें है। जबतक इन बातों पर ध्यान न दिया जाएं यह समस्या दिन प्रति दिन बढपी जाएगी। रेजरवेशन के विरुद्ध आग देश में फैलती जारही है। इसका कारण यह है कि रेजरवेशन पर ठीक ढगे से कार्य नही हो रहा है। इसलिए मैं आदर्नीय आदीवासी मत्री जी से प्रार्थना कहूगा कि वे इस विषय में आवश्यक स्टेपस ले। और इसको इराडिकेट करने के लिय काम करें।

दोथ तालुके मे ट्राईबल्स के एक आई. टी. डी. कायम करने और उटनूर में एक रेसिडेनशीयल स्कूल स्थापित के लेय एक योजना गत सरकार ने पास गयी थी वह अब कहां पर हे किस रुप में है उसका अत नही मिला। ट्राईबल वेलफेर डिपार्टमेंट और सीशल वेलफेर डिपार्टमेंट दोनों एक ही अधीकार में हे इसके कारण वहा काम का बोझ बढ गया है। इसलिए इन दोनों की अलग करदिया जाय तो ठीक होगा। मे एक उदाहरण देता हूं कि हैदराबाद में आदीवासियों की किसी भी जगह हा उस साईट पर नही दिएगए हाउस का सबध सशिल वेलफेर से है। हेदराबाद और सिकदराबाद में पचीस तीस जगह आदीवासी लोग फुटपाथ पर जिन्दगी गुजार रहे हैं। लेकिन आजतक हमारी सरकार की दृष्टि उनपर नहीं पडी। आदीवासियों का नाम तो लिया जाता है लेकिन काम कुछ नहीं किया जाता। 1-20 p.m.

जो आर्थिक सहायता ट्राईबल्स को दीजाती है वह सी आई. वेल्स और सी. पी. यनटिस के रुप में दीजाती है। लेकिन इसका नियत्रण करने के लेये एक एकजिक्यूटिव इजनियिर और एक असिसटेट इजिनियर होता है जो सारे प्राजेक्ट के लिये अकेला ही काम करता है। उसके तहत पाच सो बाग्रोलिया होता हैएक एकजिक्यूटिव इजनियिर और एक असिस्टेंट इजनियिर कैसे इसका नियत्रण कर सकेगें। वहा सुपरवाईजर्स की कमी है जिसके कारण जण कल्याण ठीक नहीं हो रहा हैहै। ट्राईबल इलाको मे कोई आफिसर नही रहता वहां रोडस नहीं हैं। किसी भी ट्राईबल विलेज तक रोड नही है। इसका कारण यह बताया जातन है कि आबादी नही है। केन्द्र सरकार से हम को यह मांग करनी चाहिये कि हर ट्राईबल विलेज तक रोड बनाई जाए ताकि आफिसर्स लजिसलेटर्स और मिनिस्टर्स वहां तक जासके और उन लोगों का दुख दर्द देख सकें।

अत में यह कहूंगा कि आदिलाबाद के किसी भी ट्राईबल इलाक में एलिकट्रिसिटी नही। कारण यह बाताया जाता है कि वहां से रेम्यूनरेशन नहीं मिल सकता। ट्राईबल लाके से क्या रेम्यूनरेशन मिल सकता है। जिस तरह एस. ईस और ए. पीस से रेम्यूनरेशन नही लिया जाता यहां से भी न लिया जाए। एक बडी स्कीम ट्राईबल विलेजेस को बिजली पीने का पानी और दूसरी सुविधायें देनेकेलिऐ बनाई जाऐं ताकि उन लोगों का कल्याण होसके।

(శ్రీ ఎన్. గణపతిరావు (నాగారం):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్టుపైన ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వపక్ష సభ్యులు చాలామంది పాల్గొని వారి అమూల్యమైన సూచనలు చేసారు. అందులో ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా (శ్రీ) గౌతు లచ్చన్నగారు చేసిన సూచనలను ప్రభుత్వం విమర్శనాత్మక దృష్టితో కాకుండా ఆత్మవిమర్శనా దృష్టితో తీసుకొని వాటిని అమలుచేసే దృష్టితో చూస్తే ఈ కార్యక్రమం ముందుకు పోవడానికి చాలా

అనుకూలంగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇళ్ల స్థలాల సమస్య ఉంది.ఇది చాలా కాలంగా ఉన్నటువంటి సమస్య. ఈ సమస్య ఇప్పుడు పరిష్కారం అయ్యేది కాదు. ఎందుచేతనంటే గ్రామీణ వ్యవస్థపై భూస్వాముల పట్టు ఎంత కాలం ఉంటుందో అంతకాలం ఈ సమస్య పరిష్కారం కాదని నా అభిప్రాయం. గ్రామాలలో ఈవేళ హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులకు వచ్చే ఇళ్ల స్థలాలు భూస్వాముల భూములు కావు. అది మధ్యతరగతి, పేదవారి భూమి. భూస్వాముల భూమి సేకరించడానికి పోతే కోర్టులకు పోయి స్టే తెస్తారు. కోర్టు స్టే వేకేట్ చేసిన తరువాత మంత్రిగారు దానికి బ్రేక్ ఇస్తారు. ఒకసారి కోర్టు వెకేట్ చేసిన ఆర్డర్లను మంత్రిగారు స్టే చేయడం చాలా శోచనీయంగా ఉంటుంది. ఇది హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్ప దీనిని ఆలోచించి చేయాలని చేసే ఆలోచన కాదని మనవిచేస్తున్నాను. ఇల్లు స్థలాలను సేకరించిన తరువాత 400 రూపాయలతో కాని వెయ్యి రూపాయలతో కాని గుడిసెలు కట్టే కార్యక్రమం ప్రభుత్వం తీసుకున్నది. అయితే శాశ్వత ప్రాతిపదిక పైన హరిజనులను, గిరిజనులను గుడిసెలలో ఉండండి అని చెప్పే కార్యక్రమమును ఈ దేశంలో, ప్రపంచంలో హర్షించరని మనవిచేస్తున్నాను. శ్రీ ధనరాజుగారు చెప్పినట్లు ప్రభుత్వం ప్రతిసమితిలో ఒక సంవత్సరానికి సరిపడు కార్యక్రమం తీసుకొని శాశ్వత ప్రాతిపదికపైన హౌసింగు స్కీము అమలుపరచేటట్లు చూడాలి. ఈ డబ్బును దుర్వినియోగం చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు మెడ్యూల్డుకాస్టు ఫైనాన్సు కార్పొరేషన్ అని ఒకటి ఉంది. ఇది మెడ్యూల్డు కాస్టువారి ఆర్థికాభివృద్ధిని కాంక్షించే కార్పొరేషను. దీనిలో మార్జినల్ అమౌంటు క్రింద 5 వేల రూపాయలకన్నా ఆదనంగా ఇవ్వకూడదని ఆర్డరు ఉంది. ఇది 5 వేలు అంటే అతను 25 వేలకంటే ఎక్కువ అప్పు తీసుకొన డానికి వీలులేదు. దానితో అతను ట్రాక్టర్లు కొనుక్కోగలడా ? మెడ్యూల్డు కాస్ట్‌కు సంబంధించిన వ్యక్తికి ఈ కార్పొరేషను నుంచి మార్జినల్ మనీ తీసుకోవాలి. అందుచేత ఈ జి.ఓను స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ఆ రకంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని మనవి చేస్తున్నాను. ఎప్పుడూ వీరు గేదెలను కొనుక్కోవడానికి, పందులను కొనుక్కోవ డానికి, మేకలను కొనుక్కోవడానికి మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. ఇది ఎందుకు ఇస్తున్నారు అని ఆలోచిస్తే అక్కడున్నటువంటి ప్రభుత్వోద్యోగులు ప్రోత్సహిస్తున్నారు. ఒక గేదెను మార్కెట్లో కొనాలంటే వెటర్నరీ డాక్టరు దాని పాలు బాగున్నట్లు సర్టిఫై చేయాలి. వెయ్యి రూపాయలు పెట్టి గేదెను కొంటే ఈ ఆఫీసర్లు, వెటర్నరీ డాక్టరు—వీరందరి ఖర్చులకు మరొక 200 రూపా యలు అవుతున్నది. అది దానిని కొనుక్కునే వ్యక్తిమీద పడుతున్నది. అందు చేత ఆ విధంగా కాకుండా ఏ వ్యక్తి అయితే ఆ పశువును కొనుక్కుంటాడో, ఎంత కైతే కొనుక్కుంటాడో దానికి వెటర్నరీ డాక్టరుపాలు సర్టిఫికేటు ఇచ్చేటట్లు ఉండాలి. అప్పుడు ఆ ఖర్చులు వారిమీద పడకుండా ఉంటాయని మనవిచేస్తున్నాను.

ఈనాడు హాస్టల్సు ఉన్నాయి. మా తూర్పు గోదావరి జిల్లాలో కూడా

ఉన్నాయి. గరల్సుకు కట్టిన హోస్టల్సు పనిచేయడంలేదు. అవి బ్రోకెన్ వాళ్లకు ఇచ్చి ఉన్నాయి. అక్కడ అనిసోషల్ ఎక్కువగా ఉంటున్నారని వేరువేరు వ్యక్తులు నడిపే హోస్టల్సును స్వాధీనం చేసుకొని ప్రభుత్వం నడుపుతున్నది. గరల్సు హోస్టల్సులో మాట్రిన్స్‌ను, బాయిస్ హోస్టల్స్‌లో వార్డన్స్‌ను ఎప్పాయింటు చేస్తున్నారు. వీరు చక్కగా డబ్బు తింటున్నారు. కార్యక్రమాలు కలుగజేయడం లేదు. వారిగురించి ఫిర్యాదు చేసినా ప్రభుత్వం తగు చర్య తీసుకున్న పరిస్థితులు లేవు. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో క్రిందినుంచి పైవరకు అంచగొండితనం ఎక్కువగా ఉందని మనవిచేస్తున్నాను స్కాలర్‌షిప్పు మంజూరు చేయడంలో నాకు ఒక అభిప్రాయం ఉంది. 5 మైళ్ళలోపు దూరంనుంచి వచ్చే విద్యార్థులకు నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పు మంజూరు చేస్తున్నారు. హోస్టల్సులో ఉన్నవారికి రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పు ఇస్తున్నారు. 5 మైళ్ల పైనుంచి వచ్చేవారికి హోస్టల్సులో ఉంచి రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పు ఇస్తున్నారు. దూరంతో నిమిత్తం లేకుండా హోస్టల్సులో లేనివారికి నెలకు ఇంతఅని ఇస్తే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను రెవిన్యూ డిపార్టుమెంటు, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్సులో నేను పెద్దవాడినంటే నేను పెద్దవాడినని అనుకుంటాను. డిప్యూటీ కలక్టరు తను పెద్దవాడినని అనుకుంటాడు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు తను పెద్ద వాడినని అనుకుంటాడు. అందుచేత సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటును ఎరుచేసి లాండు అక్విజిషన్‌కు లాండు అక్విజిషను ఆఫీసరుని వేసి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. 1-30 p.m.

ఇంకొక విషయము ఏమిటంటే లాండు అక్విజిషను స్కీములు కంపల్సరీగా అక్విజిషను అయ్యేటట్లు చూస్తేనే ఈ పనులు జరుగుతాయి తప్ప లేకపోతే పనులు జరగవని మీకు మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈవేళ గుజరాతులో ఏంటి రిజర్వేషను ఉద్యమం సాగుతున్నది. ఇది బీహారు, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ ఆ ప్రాంతాలవరకు సాగింది. ఇ తకుముందు నా ముందుగా మాట్లాడినటువంటి మిత్రులు మన రాష్ట్రంలో అక్కడక్కడ అల్లరులైన ప్రాంతాలు ప్రాయడం కూడా జరిగిందని చెప్పడం జరిగింది అసలు ఈ ఉద్యమం ఎందుకు జరుగుతున్నది, దీనికి కారణం ఏమిటి? ఇది కేవలం రిజర్వేషను గురించే జరుగుతున్నదా? అని మనం ఆలోచన చేయవలసిన అవసరంఉందని మీకు ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం మనవిచేస్తున్నాను. ప్రొద్దున లేచిన తరువాత రేడియోలో హరిజనాభివృద్ధి గురించి ఇన్ని ఇన్ని స్థలాలు పట్టాలు ఇచ్చాము, ఇన్ని బోరులను ఇచ్చాము ఇన్ని చేశాము అని చెప్పేసి రేడియోలో వింటూ ఉంటాము. ప్రతి ఒకరు మాట్లాడేప్పుడు హరిజనాభివృద్ధి గురించి మాట్లాడుతూ ఉంటారు. కాని ఈవేళ హరిజనవాడలలోగాని గ్రామసీమలలోగాని జరుగుతున్నటువంటి హత్యాకాండ ఎవరు చేస్తున్నారు ఎలా జరుగుతున్నది ఈ ఏంటి రిజర్వేషను మూమెంటు ఎక్కడి నుంచి వచ్చింది అనేటటువంటి ఆలోచన కూడా చేయాలని నేను ముఖ్యముగా మనవిచేస్తున్నాను, ఈవేళ ఇందిరాగాంధి కాంగ్రెసు ప్రభుత్వమే కాకుండా దేశంలో ఉన్నటువంటి అన్ని మతశక్తులు కూడా ఇందులో మమేకమై పోయినటువంటి వ్యక్తులు ముఖ్యంగా ఆర్.ఎస్.ఎస్. జనసంఘుకి సంబంధించినవారు కులతత్వాన్ని

ప్రేరేపించేవారు, భూస్వామిక శక్తులు ఈ పంటి రిజర్వేషను మూవ్ మెంటులో ఉన్నాయి అని కూడా మీకు మనవిచేస్తున్నాను. ఈ రకమైన శక్తులు ఈరోజున శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం లో కూడా ఉన్నవి. అవి కూడా దీనికి తోడ్పడుతున్నవి. ఇండైరెక్టుగా అనేది కూడా ఈరోజున గుజరాతులో జరుగుతున్న ఉద్యమము చానిని పరిశీలించినట్లయితే అది మనకు లేటరెల్లను అవుతుందని మీకు మనవిచేస్తున్నాను. ఉదాహరణకు గుజరాతులో 85 మెడికల్ సీట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ 85 లో 7 సీట్లను హరిజనులకు గిరిజనులకు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపు వ్యతిరేకంగా అక్కడ పంటి రిజర్వేషనిస్టులు ఉద్యమాన్ని జరిపినప్పుడు అక్కడ ఉన్నటువంటి ముఖ్యమంత్రివారిని పిలిపించి ఈ 85 సీట్లు మీకే ఇస్తున్నాము, అందుచేత మీరు తీసుకోండికాని హరిజనులను సంతృప్తి పరచడానికి ప్రత్యేకంగా మరో 7 సీట్లను మంజూరు చేస్తున్నాను అని చెప్పడం జరిగింది. ఈ దిగజారుడుతనం అంతా శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు ప్రభుత్వం లో ఉన్నటువంటి ముఖ్యమంత్రికి కలిగింది అంటే ఇది దేశంలో ఏ రకమైన పరిస్థితులకు దారి తీస్తుంది అనే విషయం కూడా మనం ఆలోచన చేయాలి అని మీ ప్రభుత్వానికి నేను మనవిచేస్తూఉన్నాను అధ్యక్షా, ఈ కార్యక్రమంలో మనం చూస్తూనే ఉన్నాము. అక్కడితోనే ఆగదు. ఇక్కడ కూడా అవుతుంది చాలమంది చెప్పారు. ఈ రిజర్వేషనులు హరిజనులలోను, గిరిజనులలోను, వెనుకబడిన తరగతులలోను ఉన్నటువంటి కొంతమంది ముఖ్యులు, కొంతమంది ధనవంతులు, కొంతమంది ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల యొక్క కొడుకులకు వారి సంతతికే దక్కుతున్నాయి తప్ప వేరవారికి దక్కడంలేదు అనేటటువంటి వాదన ఒకటి ఉన్నది. ఈ వాదన సమంజసమే. మంచిదే. అయితే దేశంలో ఉన్నటువంటి పరిస్థితులు మనము పరిశీలించి చూసేప్పుడు దేశంలో ఉన్నతమైన ఉద్యోగాలు భూస్వాముల యొక్క బిడ్డలుగాని, పెట్టుబడి దారుల యొక్క బిడ్డలు గాని వారిశ్రామిక వేత్తల యొక్క బిడ్డలకుగాని ఉన్నవే తప్ప వేరజనానికి హిందువులకు, వారు సవర్ణ హిందువులు అయినప్పటికిని వారికిలేవు అనే విషయం కూడా వారంతా కూడా మరచిపోవద్దు అని మనవి చేస్తున్నాను. చిన్నచేపని పెద్దచేప ట్రిమింగేటటువంటి తత్వం కలిగినటువంటి ఈ దేశములో ఈ రకమైన పరిస్థితులను సమూలంగా నాశనము చేయాలి అంటే ఒకటే ఒకటి ఉన్నది. హరిజనులైనటువంటి మేము ఈరోజున రిజర్వేషన్ను కోరడంలేదు. రిజర్వేషనులకు వ్యతిరేకంగా ఉండాలనే మా తలంపు గాని ఈ దేశంలో సాంఘిక అసమానత్వం ఉన్నంతకాలం ఈ దేశంలో పరిశ్రమలు జాతీయం కానంత కాలం భూస్వామిక విధానం ఉన్నంత కాలం భూస్వామిక విధానం పోనంత కాలం ఈ రిజర్వేషన్ను ఉండితీరాలి అనేది కూడా మా వాదన అని కూడా మీకు మనవిచేస్తున్నాను. అధ్యక్షస్థానంలో ఉన్నటువంటి మీ పేరు ఈశ్వరరెడ్డి, రెడ్డిగా మీరు పరిగణింప బడుతున్నారు! రాజులు ఉన్నారు చౌదరిలు ఉన్నారు. చౌదరీలు ఆ రకంగావారికి సంబంధించినటువంటి పేర్లను వారి వెనకాల పెట్టుకొని ఈ రకంగా సాంఘికంగా దోపిడీచేస్తున్నటువంటి

వ్యక్తులు మరల ఈ సాంఘిక వ్యవస్థపైన ఈ రిజర్వేషనులపైన దాడిచేస్తున్నారు అంటే అది చాలా హాస్యాస్పదమైన విషయము అని మీకు మనవిచేస్తున్నాను. అందుచేత మీకు ముఖ్యంగా మనవిచేసేది ఏమిటంటే భూమి జాతీయం కావాలి. పరిశ్రమలు జాతీయం కావాలి. సరళమైనటువంటి వస్తువులు కూడా జాతీయం కావాలి అప్పుడు మాకు రిజర్వేషన్సు అవసరంలేదు. మేము శాశ్వతంగా ఈ భూమండలంపైన మీ అందరితో కలుపుగానే మేము సాంఘికమైన వ్యవస్థలో ప్రజలకు గలుగుతామే తప్ప గొప్పవాన్ని పరిపాదించాలనుకోవడము తప్ప ఆగొప్పతనము ఉండే వ్యక్తులము కాము అని చెప్పి మీకు మనవిచేస్తూ ఈ రకంగా బలిగిరటువంటి ఏంటి రిజర్వేషను మూలంగానో కనుక ఇంకా విస్తృతంగా ఈ రాష్ట్రములోనే కాదు దేశంలో ఎక్కడ జరిగినా తుదిబొట్టు రక్తము ఉన్నంతవరకు దానిని సాధించి తీరుతాము దానికి వ్యతిరేకంగా పోరాడి తీరుతాము ఈ దేశములో సాంఘిక భద్రతకు పోరాడి తీరుతాము అని మనవిచేస్తూ శలవు తీసుకంటున్నాను.

శ్రీమతి జి. ధనలక్ష్మి (నిడుమోలు) :—అధ్యక్షా, ఈ సంజేమ బడ్జెట్‌లో సంక్షేమ రంగంగా అన్ని పొందుపరచలేదని విచారిస్తున్నాను. స్త్రీ ఆర్థికంగాను, విద్యా వైద్య రంగాలలో కూడా వెనుకపడి ఉందని చెప్పడానికి మరో సారి విచారిస్తున్నాను. అంతేకాదు స్త్రీకి ఈ రోజున విద్యా రంగంలో కానీయండి స్త్రీ ఆఫీసులోగాని వెలుపలగాని స్త్రీ నిలువ లేకుండా పోయింది. బాలవాడి స్కూలులో పనిచేసే ఆమెకు 50 రూపాయలు మాత్రం యిస్తున్నారు. దానిలో నిత్యావసర వస్తువులు బస్సు చార్జీలు ఎట్లా సరిపోతాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో స్త్రీకి ఏమి చేశారో వారు తెలియదు స్త్రీ అట్టడుగునే వుంది బాలవాడి స్కూలులో యిచ్చే 50 రూపాయలు ఒక చీరకు చాలదు. కడుపవ్వుకి చాలదు. రిక్షాలకు సరిపోదు. ఇతర టీచరులకు ఏ రకముగా యిస్తారో వారికి కూడా అదే రకంగా జీతము ఇవ్వమని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో విద్య ఎక్కువగా అభివృద్ధి కావడం లేదు. స్కూలు వుంటే టీచరు వుండడు. టీచరు వుంటే స్కూలు భవనం వుండదు తుపాను సందర్భంగా దెబ్బతిని పడిపోయి, గోడలు పడిపోయినందు వల్ల కొంతమంది టీచర్సు ఇళ్ళలోనే స్కూలు చెప్పడం జరుగుతోంది. ఒక టీచరు గోదెమీన కూర్చుని బిడ్డకు చదువుచెబుతున్నాడు. స్కూల్సులో సూర్యచంద్రులు నివశిస్తున్నారు. గోడలు లేవు. వర్షము అంతా స్కూలులో పడిపోతుంది. ఈ రకంగా వుంటే విద్య అభివృద్ధి అయి విద్యార్థులు చైతన్య వంతులు అవడం కష్టం ప్రతి గ్రామానికి ఒక స్కూలు వుండాలి. హాస్టలు వుండాలి. హాస్టలులో మిడ్ డే మీల్సు యివ్వాలి. 150 మంది విద్యార్థులు ఉన్న స్కూలులో ఒకే టీచరు పనిచేస్తున్నాడు. అటువంటిచోట ఇద్దరిని వేయాలి. ఇది నేను ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ఒక నిక్కరు ఇవ్వడానికి గ్రామంలో అక్కడ ఉన్నటువంటి స్టూడెంటు దగ్గర మూడు రూపాయలు వసూలు చేస్తున్నారు. ఆ రకంగా వీరికి సైనటువంటి బట్టలు,

స్కాలర్‌షిప్పులు అందడంలేదు. మధ్యదళారీలు తీసుకోడం జరుగుతున్నది.
4.40 p.m. స్త్రీల విషయంలో ముఖ్యంగా ఆస్పత్రులు పెట్టవలసిన అవసరం వుంది. గ్రామ గ్రామాన వారికోసం ఆస్పత్రులు పెట్టాలి. ఈ విషయం ఈ హౌసులో ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తీసుకువచ్చాము. మూడు మైళ్ళకు ఒక ఆస్పత్రి వుండాలి; అందులో ఒక మంత్రసాని ఒక మంత్రసాని గానీ ఉండాలని చెప్పాము. ఆస్పత్రులలో నర్సులు లేక అనేకమంది చనిపోవడం జరిగింది. మా సముద్రతీర ప్రాంతంలో పెండ్ క్వార్టర్స్ మచిలీపట్నం రావడానికి–మొదటి కాన్పుకు రావడానికి డోలికట్టుకొని వస్తుంటే మధ్యలో చనిపోవడం జరిగింది. మందులిళ్ళలు కూడా వేయడానికి వీలులేని పరిస్థితి అయింది. కనుక ఆస్పత్రులు తప్పకుండా వుండాలి. హరిజనులు, గిరిజనులు, వేదవర్గాల వారికి హౌసింగ్ కాలనీకి రూ. 400 యిచ్చారు. దానితో ఏదో వేశాము. మళ్ళీ ఉప్పెనవస్తే పోతాయి. కనీసం రూ. 5000 యిస్తే మంచి భవనాలు కడితే–వేరు నిలబడుతుంది. ఆ కాలనీలలో రోడ్లు సరిగ్గా లేవు. అక్కడ స్త్రీలకు మరుగుదొడ్లు లేవు. మంచినీటి ఆకర్షణం సరిగ్గా లేదు. వేసిన బోర్ వెల్సులో కూడా నీరు వుండడం లేదు. ఆ దవల్ల స్త్రీలు ఎక్కడో దూరం నుంచి నీరు తెచ్చుకొంటున్నారు. అక్కడ చెరువులు కూడా వుండాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు, ఫైర్ ఇంజన్లు రాకముందు నీరు చల్లడానికి అక్కడ చెరువులు లేవు ఇంటింటికి దీపం అన్నారు. కాని అక్కడ కిరసనాయిల్ కూడా దొరకక చీకట్లో తేళ్ళు, పాములు కరిచి చచ్చిపోతున్నారు. మీరు ఏమేమి చేస్తామని వాగ్దానం చేశారో అవి చేయమని కోరుతున్నాను. బాలవాడి స్కూల్సు, వయోజన విద్యాలయాలు గ్రామాలలో పెట్టారు. అవి ఈ హరిజనులు నివసించే పల్లెసీమలలో పెట్టాలి. వారు పనిచేసుకొని వచ్చి, పంటలు చేసుకొని, పిల్లలకు భోజనం పెట్టి, ఎక్కడో గ్రామంలో దూరంగా ఉన్న ఈ పాఠశాలలకు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు చదువు కొంటారు? కనుక ప్రతిచోట వారు ఉన్నచోటనే పెట్టాలి. దూరంగా వుంచే రాలేక బాధపడుతున్నారు. వారికి ఏవో ఒకటి, రెండు పలకలు యిచ్చి బాధపెడుతున్నారు. వారికి సరైన పుస్తకాలు, పలకలు అన్నీ యివ్వాలి. వారికి సరైన విజ్ఞానం వచ్చేట్లు చూడాలిగాని ఏదో చేసామంటే చేశాం అన్నట్లుగా చేయకూడదు కుట్టుమిషన్ శిక్షణ ఆరు నెలలు యిస్తున్నారు గానీ వారికి అందరికీ మిషన్లు ఇవ్వడం లేదు. ట్రయినింగ్ ఇచ్చినట్లు కనీసం వారికి సర్టిఫికేట్లు కూడా ఇవ్వడం లేదు. మిషన్లు లేనప్పుడు వారికి శిక్షణ ఎందుకు ఇవ్వాలి. వారు తమ పిల్లల్ని ఏ విధంగా పోషించుకోవాలి? అందువల్ల శిక్షణ యిచ్చిన వారందరికి మిషను యిచ్చి వారికి పోషణకు ఆధారం కల్పించాలని కోరుతూ వెలువు తీసుకొంటున్నాను

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రపురం):— అధ్యక్షా, నాకు బాగా అనుభవం వుంది గానీ సరిగ్గా చెప్పడం రావడం లేదు. ఇందులో చాలామంది సీనియర్లు, విద్యావంతులు తప్ప మామూలు వారు

కనిపించడం లేదు. బడ్జెటు మీద రెండు విషయాలు మాట్లాడాలని కోరాను. తప్పలుంటే మీరు మన్నించాలని కోరుతున్నాను. అందరూ రోజూ గంటలు గంటలు మాట్లాడుతున్న దానికి ఎన్ని రోజులు పెట్టినా చాలదు. కానీ ప్రతి వారికీ అవకాశం ఉండాలి. మనం పేదవారిచేత ఎన్నుకోబడ్డాము. ఇప్పుడు ఉన్న దేశం పేదవాడేనా అనే అనుమానం ప్రతివారికి కలుగుతున్నది. ఈ విషయంలో ఒకసారి అందరూ ఆత్మవిమర్శ చేసుకుంటేనే గానీ లాభం లేదు. లేకపోతే గానుగ ఎద్దు ఎలా పరిపాలన చేస్తుందో అలాగే ఉంటుంది. సోషల్ వెల్ఫేర్ ఆఫీసు ఒక మయసభలాగా ఉంది. మయసభలో గుమ్మం ఉందనుకొని వెళ్ళితే తల బద్దలవుతుంది. అలాగే ఈ ఆఫీసులో ఒకటి ఉందనుకొని వెళ్ళితే మళ్ళా కటి అవుతుంది. దేశ స్వాతంత్ర్యంకోసం సర్వం త్యాగాలు చేసి జైళ్ళకు వెళ్ళి మగ్గిపోయినప్పుడు ఎలాంటి పరిస్థితి ఉండేదో ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి. మనకు కావలసింది అటువంటి త్యాగమూర్తులు, వ్యక్తిగత స్వార్థం తగ్గాలి. దేశంకోసం ప్రజలకోసం త్యాగాలు చేసేవారుకావాలి ఈ దేశం ఎవరికోసం అనే జ్ఞానం కలగాలి, అంతా మోసం జరుగుతుంటే ఎలా? ఈ సోషల్ వెల్ఫేర్ ఆఫీసుల్లో సమితి లెవెల్లో ఇళ్ళు కేటాయిస్తున్నారు. అది అంతా పాపభూయిష్టంగా ఉంటున్నది. అందులో 75 శాతం మోసం. నూటికి 25 శాతం కంటే ఎక్కువ మంది అందులో కాపరం ఉండరు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు, గ్రామాధికారులు, వారి చుట్టాలు ఉంటారు అందులో. ఈ ఇళ్ళు నిర్మాణం చేసేప్పుడు- తాటాకు కొనాలంటే కమీషన్, ఈతాకు కొనాలంటే కమీషన్, కలప కొనాలంటే కమీషన్. ఈ కమీషన్‌తో ఎలా జరుగుతుంది? వీటిని పర్యవేక్షించడానికి ముగ్గురితో ఒక కమిటి ఉంటే-50 శాతం వారు తినేస్తున్నారు. అలా జరిగితే నేను చాలాచోట్ల రిపండ్ చేయించాను. మనం ఎంత ఇవ్వడానికి ఉంది- రూ. 1000. ఆ ఇళ్ళ స్థలాలు లెవెల్ చేయించి, ప్లాను ఇచ్చి, ఇళ్ళు వారినే కట్టుకోమని చెప్పాలి. అలాకట్టుకునే వాడికే ఇల్లు మళ్ళా ఇవ్వాలి. సైన సూపర్ వైజర్లు చెక్ చేసే ఏర్పాటు చేయాలి. ఇప్పుడు ఒక్కొక్క ఇంటికి ఫర్లాంగు దూరం ఉంటున్నది. అలా కాకుండా దగ్గిర దగ్గిరగా ఉంటే బాగుంటుంది. ఈ ఇచ్చే వెయ్యి రూపాయలతో డిపార్టుమెంట్ ద్వారా ఇళ్ళుకట్టించకుండా వారికే ఇచ్చి కట్టుకోమంటే వారు అంతకంటే బాగా కట్టుకుంటారు. ఏ వ్యక్తికైనా సరే ఏ పార్టీలో అయినాసరే మా పార్టీలో మాకు కరప్షన్ లేదు, మా చుట్టాలలో కరప్షన్ లేదని చెప్పమనండి. అది అంతా నిండిపోయింది. డబ్బు ఉన్న భాగ్యవంతులు లేనివారినీ దోచుకోవడం జరుగుతున్నది. ఇప్పుడు వారి కొడుకులను కూడా ఈ దోచుకోవడానికి తయారు చేస్తున్నారు.

ఇప్పుడు ఒక పేదవాడు ఉంటాడు.ఒక పెద్దవాడు అనోన్ తమ్ముడో అవుతాడు. 1-50 p.m.
ఒతని దగ్గర ఈ తమ్ముడు ఉండి అతని ఐశ్వర్యాన్ని సర్వశక్తులూ ధారపోసి మారు రెట్లు చేస్తాడు. ఈ చిన్న ఆపామి పెద్దవాడయినటు వంటి వాడి కోపం చేస్తాడే తప్ప నన్ను రక్షణ చేసి నన్ను పెంచాడు ఇతని బిడ్డలకు పెళ్ళయిందా ఇతనికి ఇల్లు ఉందా అని అడగడు. అన్ని రకాలుగా శరీరమంతా గజ్జి తామరతో

ఎలా ఉంటుందో అలాగ-ఇప్పుడు కొద్ది మంది చేతులలో-ఇదివరకు కాంగ్రెసులో ఉన్న పెద్దల కిడ్డులు ఈవేళ దేహీ అంటున్నారు. వాళ్ళ కిడ్డులు గండి పట్టా లేకుండా దేహీ అని రోడ్ల మీద తిరుగుతూ ఉంటే మనమే మనము కార్లు ఎక్కి-ఊరికే పైకి ఎక్కడమే తప్ప క్రిందికి దిగడం లేదు వారు నాతో "స్వారా" అనే పరిస్థితే లేదు. ఊరికే కాకా పట్టెయ్యడమే స్వైరవిహారమే సమాజం దేశానికి శాస్త్రాన్ని చేయక్కరలేదు ఆంధ్రలో మనమాంతం చేయలేరా? ఆంధ్రలో ఉన్న యం.యల్.ఎ పరిస్థితి ఏమిటి? అందుచేత నా ఉద్దేశంలో యం.యల్.ఏ లకు ఉన్న ప్రాపర్టీ-ఆస్తి వివరాలు కంప్లీట్‌గా ఇన్‌క్రిమెంటేట్‌గా తెప్పించాలి అది చాలా మంచిది. అలాంటిది లేకపోతే నేను మాట్లాడను ఇక్కడికి రాకూడదు కూడదరదు. ఫస్టు యం.యల్.ఏలు సెకండ్ ఐ.ఏ.యస్ ఆఫీసర్సు. తరువాత జిల్లా ఆఫీసర్సు, మంత్రులు-ఇవి అన్నీ కాగిఫికేషన్ చేస్తేనే కాని లేకపోతే ఇద్దు బోగస్‌లా కనపడతుంది అది చేయాలి అది లేకపోతే-చేయలేకపోతే మొత్తం మనము ఏమీ చేయలేము ఈవేళ యం.ఏ లందరిని వాళ్ళు పెరగు కొనుక్కోడానికి డబ్బు లేకుండా చేస్తున్నారు. అది నిజం పెరుగు కొనుక్కోడానికి మంచి చదువుకు చదివిన వారికి డబ్బులు లేవు వాళ్ళు ఉపవాసం చేస్తున్నారు ఒక గ్రామములో వేలిముద్ర వేసే పెద్ద మనిషి రోజుకు రు 10 వేసు సంపాదిస్తున్నాడు. శక్తి ఎక్కడ నుంచి వచ్చింది ఇంతకి ఇతనికి ఈ బలం వచ్చింది శాలరీ.

శ్రీ వి పద్మరాజు (బూరుగుపూడి) — అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిమాండు మీద నేను మాట్లాడ లిచాను అందులో నా నియోజకవర్గం గురించి నా విషయములో చెప్పుకుంటాను మిగతా విషయములు అందరూ మాట్లాడారు నా నియోజకవర్గం ఆంధ్రాలండు ఏరియా అందుచేత మంచినీటి వసతి పెంటనే ఏర్పాటు చేయాలి అందులో ముఖ్యముగా నుంచి నీళ్ల బాధ పడుతున్న గ్రామాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను-కోటి, బొల్లోద్దు పాలెం, అచ్యుతాపురం వెదురుపాక, గాదరాడ, దోసకాయలపల్లి, నిడిగట్ల అనే గ్రామాలు ఇవి విపరీతంగా మంచినీటి కొరతకు గురయి ఫన్నవి లిక్రెన్సు లేక నా ఏరియాలో స్త్రీలు చాలా బాధపడుతున్నారు. అందుచేత సెప్టిక్ లిక్రెన్సు ఏర్పాటు చేసి స్త్రీలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి. నా నియోజకవర్గంలోని దివాన్‌చెరువు గ్రామములో నేషనల్ హైవేస్ రోడ్డు ఊరు మధ్య నుంచి పోతోంది. రోడ్డు ప్రక్కల ఉండే పొలాలు చిన్న రైతులవి అవడం వల్ల వారు దిట్టంగా కంచెలు అవి వేసి వ్యవసాయం చేసుకుంటూ ఉండడం వల్ల స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారు రోడ్ల ప్రక్కలనే కూర్చుంటూ నిమిషానికి ఐదారుసార్లులేస్తూ కూర్చుంటూ ఒక పహిల్వాన్ ఎక్సరసైజ్ చేసే విధంగా వారు చేస్తూ చాలా బాధపడుతున్నారు. వెంటనే ఆ గ్రామములో ఉన్న స్త్రీలకు హరిజనులకే కాకుండా అందరి స్త్రీలకు సెప్టిక్ లిక్రెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇప్పుడు ఉన్న రైతులు అంతా చిన్న రైతులే, భూస్వాములు లేనేలేరు. సీలింగు వచ్చాక భూములు లేవు అప్పుడు 20 ఎకరములు ఉన్న ఆయన దగ్గిరి నుంచి ఇళ్ళ స్థలముల క్రింద 5 ఎకరములు తీసుకుపోయారు. మిగతాది ఆయనకు ఉన్న అయిదుగురు కొడుకులు పంచుకుంటే మనిషికి 3 ఎకరములు అయింది. భూస్వాములు లేని సందర్భంలో ఇప్పుడు ఉన్న ఈ రైతుల పిల్లలు చదువుకోడానికి ఇన్‌ఫార్మల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి. లేబరర్స్‌గా ఉన్న గర్భిణీ స్త్రీలకు పోషక ఆహార పదార్థాలు సరిగా అందడం లేదు. దానికి ఏదైనా ఏర్పాటు చేసి ఈ కూలి పని చేసుకొనే గర్భిణీ స్త్రీలకు పోషక ఆహార పదార్థాలు ఏర్పాటు చేసినట్లయితే వారు హేపీగా బిడ్డలను కనగలరని మనవి చేస్తున్నాను.

ఇళ్ళ స్థలాలు కులం పైస్తీ లేకుండా అందరికీ ఇవ్వాలి. హరిజనులు, గిరిజనులకే కాకుండా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి. హరిజనుడు కలెక్టరుగా ఉంటే ఒక బ్రాహ్మడు బంట్రోతుగా ఉంటాడు. ఆ బ్రాహ్మణుడి పిల్లలకు ఇళ్ళ స్థలాలు అవసరం లేదా? అందుచేత ఈ విషయంలో కుల ప్రస్తక్తి లేకుండా ఆర్థికంగా వెనకబడిన వారందరికి గ్రామాలలో ఇళ్ళ స్థలాలు ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

ల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయంలో కూడా రైతాంగములో వారికి భూములు పోయి కూలీలుగా ఉన్నారు. ముసలి భార్యాభర్తలు ఉంటే వారికి ఉన్న ఇద్దరు ముగ్గురు కొడుకులు వారిని పెట్టలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఆముసలి వారు కూడా కూలి పని చేసుకొని బ్రతకవలసిన పరిస్థితి ఉంది. ముసలి భార్యాభర్తలు కూలిని చేయలేకపోతున్నారు, వారి కొడుకులకు వారిని ఆదుకొనే శక్తి లేదు. అటువంటి వారికి వెంటనే ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇళ్ళ స్థలాల విషయంలో రైతుల భూములు తీసుకుంటున్నారు వారికి కాంపెన్సేషన్ ఆయిదు వాయిదాలుగా ఇస్తున్నారు. ఆ రైతు వేరే భూమి కొనుక్కొని వ్యవసాయం చేసుకోడానికి ఇబ్బందిగా ఉంటోంది అందుచేత తీసుకున్న భూములకు అక్కడ ఉన్నటువంటి మార్కెట్ వాల్యూ వెంటనే చెల్లించే ఏర్పాటు చేస్తే ఆ రైతు ఇంకో విధముగా ఏదో ఒక పృత్తిని చేపట్టి తన కుటుంబాన్ని పోషించుకుంటాడు. ఈ విషయాలు అన్నీ దృష్టిలో ఉంచుకొని అమలు జరిగే ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman :—The House now stands adjourned till 3-30 p.m. today.

(The House, then adjourned till 3-30 p.m. on 16th March, 1981.)

(The House, re-assembled at 3-30 p.m.)
(Sri A. Eswara Reddy in the Chair)

(శ్రీ కె.ఏ.ఎన్. భుక్తా :—అధ్యక్షా, గత 30 సంవత్సరాలుగా చూస్తే ఈ వెనుకబడిన వర్గాలకోసం మనం పెట్టిన ఖర్చు కొన్ని కోట్ల రూపాయలపైనే ఉన్నా వారి స్థాయి మాత్రం మనం ధైర్యంగా చెప్పుకోనేటంతటి స్థాయికి మాత్రం పెరగలేదని మనవిచేస్తున్నాను. ఎన్ని వందల కుటుంబాలు దీనివల్ల ప్రయోజనం పొందాయి, ఎన్ని వందల కుటుంబాలు ఈ వెనుకబడిన వర్గాలవారికి కేటాయించిన డబ్బువల్ల ముందుకు వచ్చాయన్నది తెలుసుకోవడానికి ఏదైనా సర్వే జరిగిందా అంటే అది కనపడదు. అంతేకాకుండా మరికొన్ని కులాలు, వర్గాలు, జాతుల వారు మమ్మల్ను వెనుకబడిన తరగతులలో చేర్చుకోండి అంటూ రోజురోజుకూ అభ్యర్థించడం జరుగుతోంది తప్ప మేము మీరు ఇచ్చిన రాయితీలవల్ల లాభం పొందాం, మమ్మలను ఫార్వర్డ్ క్లాస్‌లో చేర్చుకోండని ఈ రోజువరకు వచ్చిన కులం ఒక్కటైనా ఉందా అంటే ఉందని చెప్పడానికి వీలులేదు. ఈ రాయితీల వల్ల ఏయే కులాలవారు ప్రయోజనం పొందాయని మనం కులాలవారీగా సర్వే చేసి ఫార్వర్డ్ అయిన కులాలవారిని తీసివేస్తే మిగతావాళ్లకు మనం కేటాయించిన డబ్బువల్ల ఎక్కువ ప్రయోజనం కలిగివుండేదని మనవిచేస్తున్నాను. అంత విశాల దృక్పథం, అంత విశాలహృదయం మన అందరిలో ఉందా అన్నది సందేహాస్పదమే. కులాలవారీగా చేస్తున్న ఈ కేటాయింపులవల్ల కులములోనైతే నోరున్నవాడు, అధికారంలో ఉన్నవాడు, లేకపోతే గొప్పిమాలలో అధికారం చెలాయించేవాడికి ఈ రాయితీలు, సౌకర్యాలూ అందుతున్నాయి తప్ప నిజంగా వెనుకబడిన వారికి, పేదవాడికి, అవసరం ఉన్నవాడికి మాత్రం దక్కడం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. కాబట్టి ఈ రాయితీలవల్ల ఎంత మంది బాగుపడ్డారన్నది సర్వే చేసి తెలుసుకొని లాభం పొందిన వాళ్ళను దీనిలో నుంచి తీసి మిగతావాళ్ళకు లాభం దక్కేట్లు ఎందుకు చేయరని అడుగుతున్నాను. అంతేకాకుండా సాంఘిక సంస్కరణం అంటే బలహీనులైన వారు ఏ జాతివారైనా సరే వారికి సహాయం దక్కాలి తప్ప కులంతో ముడిపెట్టడం అనేది సంఘ శ్రేయస్సు దృష్ట్యా మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఒక ఆంగ్ల సామెత ఉంది. The strength of the Chain depends on the weakest link. ఈ వీకెస్ట్ లింక్ ఎక్కడ ఉందో ఐడెంటిఫై చేయాలి. ఎవడు గట్టిగా వున్నాడో వాడు వీకెస్టు లింక్‌గా మారుతున్నాడు ; నోరు ఉన్నవాడే లాభం పొందగలుగుతున్నాడు. నోరు లేనివాడు ఏమీ లేనివాడు అయిపోతున్నాడు, వాడివరకు ఈ సౌకర్యాలు చేరకుండా ఉన్నాయి. కాబట్టి ఇది దృష్టిలో పెట్టుకొని ఈ రాయితీలుగాని, ప్రయోజనాలుగాని ఎక్కువ మందికి కలిగించాలని నేను భావిస్తున్నాను. ఈ కులాల ప్రాతిపదిక మీద వెనుకబడిన తనం గాని, ఫార్వర్డు గాని ఎవరు నిర్ణయం చేశారో నాకు అర్థం కాలేదు. ఏ కులాలలో పేదవారు లేకుండా ఉన్నారు. ప్రతి కులంలో ఉన్న పేదవారికి ఏదో సౌకర్యం చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదా లేదా ? వెనుకబడిన తరగతులు అని విభజించి ఆ కేటాయింపు చేస్తూ మిగతా వారికి చేయనప్పుడు కుల వ్యవస్థ అనేది

కాఠ్యంగా వ్యాపించి పేదల నిరుద్యోగాన్ని చేస్తామని పులిమీద స్వారీ చేస్తున్నామని 3-40 p.m.
మరల ఒక దానిమీద ఒకరు పోటీ పడే విధంగా కనిపిస్తూ పెంచుకొనే విధంగా ఉంటుంది పిలాలు మాత్రమే విధంగా లేదు కాబట్టి కులాల ప్రాతిపదిక గానుండడం పోవడం వాటికి జరగాలి అనే విధంగా రాయించుకుంటే బాగుంటుంది. ఇవి మోడల్ కేటాయింపులు బడ్జెట్‌లో చూసినప్పుడు నిజంగా సంతోషం కలుగుతుంది. ఇష్టమైనా నోరు ఉన్న వాడికి, పెత్తనదారుడికుతోందే గాని వెనుకబడిన తరగతుల వారికి పోరకడం లేదు. అవే కులాలలో ఉన్నటువంటి వాళ్ళకి ఇవ్వకుండా చేసే అవకాశం వున్నది. కనుక యిలాంటివన్నీ మినహాయింపులు చేయించాలని కోరుతున్నాను. పేదరికం అనే దానిని కొలబద్దగా తీసుకొని వారు ఏ కులాలలో వున్నా వెనుకబడిన వారిగా తీసుకోవాలి అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం విద్యార్థుల విషయంలో ఒకటి గుర్తుంచుకోవాలి. మా పిల్లలు ఎట్లవంటివారో, మీ పిల్లలు అటువంటి వారే. మార్కులు ఎక్కువ తెచ్చుకొన్న వారు రాని వారు అని తీసుకొనే సౌకర్యాలు అందరికి చేయాలి. విద్య నేర్చుకోవాలనే అభిలాష కలిగిన పేద వాడికి విద్య మరుగు గుర్తించే ప్రయత్నం చేయాలి. కొన్ని అనేక రాష్ట్రాలలో జరుగుతున్నదని ఆ విధంగా సంతృప్తి పడడం మంచిది కాదు. మనం కోరవలసిన విషయం కాదు విద్యార్థుల విషయంలో వెనుకబడిన వాడికి మాత్రమే అని కాకుండా అవసరమైన వారని వెనుకబడిన హాస్టల్స్‌లో చేర్చి వాటికి వెనుకబడిన హాస్టల్స్ అనే పేరు మార్చి సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో అని పెడితే మంచిది. కులాల పేరుతో అవి చేయటం మంచిది కాదని భావిస్తున్నాను. ఎకనమికల్లీ బాక్వర్డ్ వారికి సంబంధించి అవి విద్యా బడ్జెట్‌లో కలిపాము అని నోట్‌లో యిచ్చారు. ఎకనమికల్లీ బాక్వర్డ్ వారు అంటే ఆర్థికంగా వెనుకబడిన వారు అని అర్థం కానవస్తుంది. నిజంగా ఒక వ్యక్తిని పోషణం చేయడానికి అగీకరించని స్థితిలో ఉన్నారు ఏ స్థాయిలో వారు ఆర్థికంగా వెనుకబడిన వారు అనేది గుర్తించాలి. వెనుకబడిన విద్యార్థులకు బాక్వర్డ్ క్లాస్ హాస్టల్స్‌లో స్థానం కల్పించాలి. వారికి కొన్ని రాయితీలు కల్పించామని విద్యాసంబంధమైన పద్దులలో కలిపాము అని నోట్‌లో యిచ్చారు. వారిని కూడ వెనుకబడిన విద్యార్థులలో కలపవలసిందిగా కోరుతున్నాను.

హాస్ పైట్స్ విషయం.ఇళ్ల స్థలాలు యిచ్చే సందర్భంలో అనేక మైన ఆటంకాలు ఎదురుతున్నాయి. పాత పట్టణం తాలూకాలో తాసిల్దారు ఈ విషయమై ఎంతో అవకతవకలు చేశారు. అప్పుడు వెనుకబడిన తరగతుల మంత్రి శ్రీ జి. శ్రీరాములనాయుడుగారికి విజ్ఞప్తి చేశాను. ఆ తాసిల్దారుగారు 100 యిళ్లు కావాలని చెపుతూ 80 యిళ్ళు కావాలని వారివి ఇండెంటైపై చేస్తూ మిగతా 70 యిళ్ల తాలూకు డబ్బును దళారీలు అతను చెరిపగం పంచుకోవడం జరిగింది. వారిదృష్టికి, తెచ్చినా, కలెక్టర్ లాండ్ రెవిన్యూకు వ్రాసిన దానికి ఈ రోజువరకు ఎంక్వయిరీవేయడం గాని, దాని మీద యాక్షన్ తీసుకోవడం గాని జరగలేదు. అక్కడ లెజిస్లేటర్‌కు కూడ తెలియకుండా యిళ్ళు శాంక్షన్ అవుతున్నది, బెనిఫిషరీస్ ఎవరు ఐడింటైపై అవుతున్నారో మాకు తెలియకుండా జరుగుతున్నప్పుడు మేము

ఈ అవకాశమిచ్చినా యిన్ ఫర్మేషన్ లేకపోతే శాసనసభ్యుడు తల ఎత్తుకొని తిరిగే అవకాశం లేదు. ఈ విషయమై మరొకసారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వాతపట్టణం తాలూకా తాసిల్దారు చేసిన దానిని ఎంక్వయిరీ చేయించండి. ఎంత డబ్బు దుర్వినియోగం అయింది పాలవట్టణం ఎమ్. ఎల్. ఎ. ను మేము బుజ్జగ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కొన్ని జాతుల వారు వెనుకబడిన జాతులలో గాని, ఎస్.సి. లోగాని చేర్పించమని అనేకులు మెమురాండం యిచ్చారు. మంత్రి గారికి పంపించడం జరిగింది. వారంతా ఎస్.సి. లిస్టులో ఉన్న జి. ఓ. చూపించారు వాకిరి కొన్ని రాయితీలు కల్పించడం జరుగుతుంది. కనుక వారందరికి అందులో చేర్పించవలసిందిగా కోరుతున్నాను. బాలల ఎకాడమి కూడా వుమెన్ వెల్ఫేర్ మినిష్టర్ గారిదే అనుకుంటాను. నేను దానిలో సభ్యుడుగా ఉన్నాను. రెండు సంవత్సరాలు అయింది. నాదురదృష్టం—అప్పటి నుంచి ఈ రోజు వరకు మీటింగ్ జరగలేదు దాని కేటాయింపులు మాకు తెలియవు ఖర్చు ఏమిటో మాకు తెలియదు. అక్కడ పని చేస్తున్న వారు ఎవరో తెలియదు. ఆఫీసు ఎక్కడో తెలియదు. అలాంటి పరిస్థితిలో బాలల సంక్షేమం గురించి మంత్రిగారు క్రొత్తగా వచ్చారు కనుక వారు ఏమి చెపుతారో తెలియదు, సంక్షేమం లేదు. మూడున్నర లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చెన్నా రెడ్డిగారి క్రైమ్‌లో బాలల గురించి చిత్రం తీశారు. దానికి డైరక్టర్ వేకేటి శివరాం. ఆ చిత్రం ఏమి అయిందో తెలియదు. బాలల ఎకాడమి గురించి సమగ్రమైన దర్యాప్తు చేసి కమిటి మెంబర్స్‌కు అయినా తెలియజేస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,

శ్రీ పి. జగన్నాయక్ (ములుగు):— అధ్యక్షా, వివిధ సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. విద్యారంగం తీసుకుంటే-హాస్టల్స్, ఆశ్రమ స్కూల్స్ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. ఆశ్రమ స్కూల్స్‌లో 1:20, 1:40 టీచర్స్ విద్యార్థుల నిష్పత్తిలో పెట్టారని అనుకొన్నా చాలా చోట్ల కొన్ని వందల టీచర్స్ తక్కువ వున్నారు.హాస్టల్స్‌లో తిండి సౌకర్యం సరిగా లేదు. పిల్లవాడికి 70 రూపాయల చొప్పున యిస్తున్నారు.దానికి యునిసెఫ్ వారు స్టాండర్డ్స్ ఫిక్సప్ చేశారు. 60 గ్రాముల దాల్ అలకంగా స్టాండర్డ్స్ నిర్ణయం చేశారు. ఆ స్టాండర్డ్స్‌కు ఆ పైసలు పరిపోవు. నా సూచన ఏమంటే-ఈ పైసలతో నిమిత్తం లేకుండా ఆ క్వాంటిటి బాకికి యిస్తే పరిపోతుందని గవర్నమెంట్ ఆ విషయం పరిశీలన చేసి ఆ విధంగా ఆచరిస్తారని మనవి చేస్తున్నాను. 80-81లో 18 ఆశ్రమస్కూల్స్ ఓపెన్ చేస్తామన్నారు. ఎన్ని ఓపెన్ చేశారో మంత్రిగారు చెప్పాలి.

3-50 p. m. తరువాత, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎక్కడా కరెక్టుగా అమలు జరగడం లేదు. మా కమిటీ ద్వారా వివిధ స్థలాలకుపోయి ఎంక్వయిరీ చేసినప్పుడు యస్. టి. వేకెన్సీలను ఇతరులతో భర్తీ చెయ్యడం గమనించాము, ఇంతకుముందు వున్న జి. ఒ. పటిష్టముగా లేవు. ఒక జి. ఓ. '85లో వస్తే 70 నుంచి యీ బ్లాక్‌లాగ్ వేకెన్సీస్ కారిఫార్వరు చెయ్యమని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగా

ఇంప్లిమెంట్ చెయ్యమని గవర్నమెంటు ఆదేశాలు ఉన్నాయి. కమిటీ ఇటీవల వరంగల్, ఖమ్మం జిల్లాలు పర్యటించినప్పుడు చాలాచోట్ల డిపార్టుమెంటు యీ జి. ఓ. ను ఇంప్లిమెంట్ చెయ్యలేదు. గవర్నమెంటు వారి శ్రద్ధ తీసుకుని ఈ జి. ఓ. ను ఎఫెక్టివ్‌గా అమలుజరిపి చాలి, గవర్నమెంటుపైన ఆ బాధ్యత ఉన్నది మంత్రిగారి దయచేసి యీ విషయం పరిశీలన చేస్తారని ఆశిస్తున్నాను ఆదే జి. ఓ. లో కొత్తగా వేకెన్సీస్ వచ్చినప్పుడు వరుస సంఖ్యను అట్లాగే మార్జినల్ వదలకుండా వరుసనే ఫిలప్ చెయ్యమని పుంది ఎనిమిదవది యస్. టి కి అన్నప్పుడు, ఆ వేకెన్సీ ఫిల్ చెయ్యకపోతే తొమ్మిదవది అడ్వాన్స్ ద్వారా ఫిలప్ చెయ్యకుండా వదిలిపెడుతున్నారు. దానివలన అపాయం చేసుకునే సంఘర్షాలు వస్తున్నాయి కాబట్టి, చాలామంది అధికారులు ఆ నాకుతో తప్పించుకునే ప్రయత్నం పున్నది కాబట్టి ఆ బ్లాక్‌లాగ్ లాగా పడిలేస్తే చాలామందికి వుపయోగకరంగా తుందని మనవిజేస్తున్నాను

రాష్ట్రంలో పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో కూడా బ్లాక్‌లాగ్ వేకెన్సీస్ ఉన్నాయి అవి ఇంతవరకు ఎందుకు రిక్రూట్ చెయ్యలేదు. పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను రేషనలైజేషన్ పరిధిలోకి తీసుకురావాలి. పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో ఒక హైర్బిల్ మెంబరును చేస్తామని హైర్బిల్ ఎడ్వయిజరీ కౌన్సిల్ తీర్మానం చేశారు దానిపైన ఒక జి. ఓ. ఇస్యూ అవలేదు. ఆవిధంగా చేస్తామన్నారు. కాని ఆవిధంగా చెయ్యలేదు. అసెంబ్లీలో స్పెసిఫిక్‌గా చెప్పారు వేకెన్సీస్ వచ్చినప్పుడు అపాయింట్ చేస్తామన్నారు. ఆ తరువాత నాలుగైదు వేకెన్సీస్ వచ్చాయి, ఇంతవరకు హైర్బిల్ మెంబరును చెయ్యలేదు ఇది చాలా శోచనీయమైన విషయమని మనవిజేస్తున్నాను. అందుకని, వెంటనే హైర్బిల్ అభ్యర్థిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబరుగా చెయ్యడానికి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడ శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, ఎడ్మిషన్స్ విషయంలో—మా కమిటీ ద్వారా మేము తెలంగాణా రీజియన్‌లో, మెడికల్ కాలేజెస్ చెక్ చేసినప్పుడు, ఉస్మానియా మెడికల్ కాలేజిలో, మొత్తం మూడు కాలేజెస్‌లో 14 సీట్లు హైర్బిల్స్ కొరకు రిజర్వ్ చేశాగు. ఇందులో 12 బోగస్ సర్టిఫికేట్సు అని తేలింది. ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. దీనిని కూడ కారిఫార్ వర్డు చేసి, నెక్స్ట్ ఇయర్ బ్లాక్‌లాగ్ వుంచకుండా చెయ్యాలని నా సూచన. యస్.టి. అభ్యర్థులకే యీ సీట్సు ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఇది సీరియస్‌గా ఆలోచించవలసిన విషయమని నేను మనవిజేస్తున్నాను.

అలాగే, హైర్కార్ నుంచి—ఇప్పుడు ఐ.ఆర్.డి.యఫ్., యస్.ఎఫ్.డి.ఎ. 50 పర్సెంట్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. కాని బ్యాంకర్సు ఎవరూ వారికి సహకరించడం లేదు. అందువలన, ఏ వీరియాలో బ్యాంకర్సు ముందుకు రారో, మొత్తం 50 పర్సెంట్ హైర్కార్ నుంచి అప్పులు వంద మందికి యిచ్చి, బ్యాంకును అభ్యర్థించకుండా, బ్యాంకును ఆడిగినప్పుడు—హైర్కార్ నుంచి యిస్తే బాగుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకోవాలి, మంత్రిగారు ఈ విషయాల గురించి సమాధానం చెప్పవలసిందిగా కోరుతూ,

తమరు నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నెలవు తీసుకుంటున్నాను.

4 00 p. m. Sri Gulam Samdani(Bodhan) :-Sir, the Demands of Social Welfare; Women & Child Welfare & Tribal Welfare departments are before the House. Preparation of the Budget is a difficult task and allocation of funds to different branches is more difficult than that. As far as the allocation of the budget is concerned, it has to be done, generally keeping in view the needs of the population of that particular area. As far as the needs of the population is concerned the allocation justifies to some extent but when we take the needs of the particular area or district, we feel that that the allocation made in these demands is not sufficient. With regard to the Demands of Social Welfare Department, there are certain facts which need consideration. The Hostels are there in all places, but if you take into consideration the needs of the population, we feel that the number of hostels are not sufficient. Apart from that we require buildings for hostels and in this particular item, my suggestion is the construction should be taken up immediately. It is not being done immdiately, since in the first stage, the sanction would be made and it would take about 2 to 3 years to start the work. Navipet is in my constituency in Nizambad district. For example, the S.C. Hostel was sanctioned in the year 1978 there and inspite of several continuous representations, still it is at the stage of fixing doors and windows etc., The compound wall is also not there. I think that building is in that condition since one year. When a representation was made regarding this, they said that they did not have sufficient funds.

In this connection my suggestion is – whenever a particular building has to be sanctioned, the entire required amount has to be allocated so that the construction would be completed with a particular year or time-bound period.

Apart from this, the Plans of the hostel buildings meant for B.Cs., S.Cs., and S.Ts,, are not upto the mark. Because in most of the hostels in Nizambad district, as I have seen, the kitchen room and the other store-rooms are attached to the same building, wherein, the students read and sleep. So, I suggest to the concerned Minister for keeping the kitchen and store rooms away in subsequent plans.

Regarding the Social Welfare Department, there are other activities like, Housing scheme for Weaker Sections, etc., Particularly I have also come from a minority community. There are Corporations for S.Cs., S.Ts., and B.Cs., but there is no Finance Corportion for Minority Communities. Though our Chief Minister on more than one occasion said and we have read in the Newspapers that he has

assured that a Finance Corporation would be created to safe-guard the rights and to uplift the minorities, but so far nothing has been done in this respect. So, as far as the Housing Scheme for the Weaker Sections is concerned, the Social Welfare Department can serve the best purpose for the minority community also.

Regarding this, Rs 8.00 crores were allocated last year i.e. for 1980-81 but as per the performance notes of the Budget, it appears that the amount has not been spent. With your permission let me read out those few lines.

"For the year 1980-81, the sum of Rs. 800 lakhs were allotted for land acquisition for House-sites and was released to the districts. During the current year i.e., upto the end of December, 80, 1,251.86 acres of private land was acquired. In addition, 212.72 acres of Government land was also assigned for house-sites That is, upto 31-12-1980 3,698 families were given Government land and 21,329 families were given private land In all, 25,027 families were provided house-sites. Large number of proposals for house-sites are at final stages at all the districts'.

What I am trying to point out is that inspite of allocation of Rs. 8 00 acrores, the amount has not been spent except to the extent of only Rs. 124 84 lakhs ie, till December 1980. My point is that Nizamabad is at the border of Maharastra and so large number of weaker-section people are residing there. Moreover, two land acquisition proceedings are pending in my Constituency; one is at Achampally which is within the municipal limits and another is at A.R.P. Camp. Regarding this, my suggestion is that as last year this amount could not be spent, atleast this year the amount which has been allotted should be spent on the Weakers ection Housing Scheme or for House-sites.

About old age pension an amonnt of Rs. 346 lakhs has been allocated and this is quite insufficient. This amount has to be increased because now-a-days, in the minority community also there are number of persons who are eligible for Old Age Pension and also for other disabilities. Regarding the mode of payment also I wanted to mention that it is very important. Previously the amount to the Old Age Pensioners were being paid through Post-offices but I am given to understand that hereafter they would not disburse through Post-offices as they have shown their disability for that. So, if the mode of payment is modified that will be inconvenient for the pensioners to receive their amount.

The last point is that there must be involvement of voluntary organisations in respect of Social Welfare activities There is a mention in the Budget that about Rs. 5.00 lakhs have been ear-marked for

the assistance of the voluntary organisations. This amount is also not sufficient in view of the number of districts we are having in our State. I also submit that as far as the inority Community is concerned they should be given chance not only for house sites but also other facilities which are being given by the Social Welfare Department such as admission into the hostels and also other assistance which is being given by the Social Welfare Department

శ్రీ ఎస్. విజయరామరాజు :— అధ్యక్షా, మాకు స్వతంత్రం లభించి 33 సంవత్సరాలైనప్పటికి ప్రభుత్వం అభివృద్ధిని మైళ్లలో చెబుతున్నప్పటికి గిరిజనుల అభివృద్ధి మాత్రం కేవలం అంగుళంలో ఉన్నదని చెప్పడానికి నాకు విచారంగా ఉంది. గిరిజనులు ప్రతి రోజూ 12 గంటలకు పైగా కష్టపడి పని చేస్తున్నప్పటికి వారి ఆర్థిక పరిస్థితి కాని, సామాజిక పరిస్థితి కాని చాలా హీనంగా ఉంది. కట్టుకోడానికి బట్ట లేక తినడానికి సరైన తిండి లేక రోజు రోజుకు వారు కృశించి పోతున్నారు. గిరిజనులను పెట్టి బూర్జువాల నుండి విముక్తి చేయడానికి వారి ఎక్స్‌ప్లాయిటేషను నుండి విముక్తి చేయడానికి గిరిజన కార్పొరేషను అనే సంస్థ పని చేస్తున్నది బూర్జువాల నుండి గిరిజనులను రక్షించడం పోయి ఆ సంస్థయే ఒక బూర్జువా,మాదిరి వారి శ్రమను దోచుకుంటున్నదని చెప్పడానికి విచారంగా ఉంది. గిరిజనులు తెచ్చే మైనర్ ఫారెస్టు ప్రాడ్యూస్‌ను సరైన తూకం లేకుండా సరైన చేమెంటు లేకుండా ఎంతో కష్టం కలిగిస్తున్నారు. నా నియోజక వర్గంలోని ఆశ్రమ పాఠశాలను చూస్తే అవి ఆశ్రమ పాఠశాలలు కావు, అక్రమ పాఠశాలలు అనిపిస్తుంది అక్కడ విద్యార్థులకు సరైన భోజన సదుపాయం కూడాలేదు నాలుగు మాసాల క్రితం కొండమల్ గ్రామం పోయి నేను చూస్తే అక్కడ విద్యార్థులకు నాలుగు రోజులుగా సరైన గార్డియన్ కూడా లేకుండా వార్డెను మూసివెళ్లాడని తెలిసింది. వేను చెప్పినప్పటికి ఎటువంటి చర్య తీసుకోలేదు. భద్రగిరి ఏజెన్సీలో గిరిజనులు నక్సలైట్ల ఆందోళనలో ఉన్నారనే ఉద్దేశంతో ఆమాయకులైన గిరిజనులను కాల్చివేసారు. వారి అభ్యున్నతి కోసం ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టరును పెట్టారు. కాని అక్కడ ఉన్న ఏజెన్సీ తాలూకా కార్యాలయం మాత్రం ఇప్పటికి కురుపాంలోనే పని చేస్తున్నది. అందుచేత నేను గిరిజన శాఖ మంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే—వారు ముఖ్యమంత్రి గారికి నచ్చచెప్పి హెడ్ క్వార్టర్సును భద్రగిరికి మార్చాలని కోరుతున్నాను. ఆశ్రమ పాఠశాలలు సరిగా నడవడం లేదు కనుక సర్పంచులను అనధికారులను వేసి అవి సక్రమంగా పని చేసేట్లు చేస్తారని ఆశిస్తున్నాను. గిరిజన కార్పొరేషను చేర్మెన్‌ను కూడా అవధికారిని వేసి అక్కడి స్థితి గతులను మెరుగుపరచాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

4-10 p.m.

శ్రీ పి. వెంకటేశ్వరరావు (మెట్‌పల్లి) :— అధ్యక్షా, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం పద్దులను బలపరుస్తున్నాను. మహిళా సంక్షేమానికి కేటాయించిన డబ్బు చాల తక్కువగా వుంది, ఎక్కువ చేయవలసిన అవసరం వుంది. మహిళా సంక్షేమం గురించి చాల సంవత్సరాలనుంచి ఎంతో చేస్తున్నట్లు

చెబుతున్నారు. క్రియకు వస్తే ఏమి జరుగుతున్నట్లు లేదు. డైరెక్టరుగారు గాని, డెప్యూటీ డైరెక్టరుగారు గాని గ్రామీణ ప్రాంతాలలో ఏమి చేస్తున్నారో వచ్చి చూడడం లేదు, పట్టణప్రాంతాలలోనే ఏమి జరుగుతున్నది మాస్తున్నారు. గ్రామ ప్రాంతాలలో ఎం ఎస్. లు లేరని జిల్లా పరిషత్తు మీటింగ్స్‌లో చెప్పినా ఆతీగతీ లేదు. 4 ఏళ్ల క్రితం ఎన్ని మహిళాసంఘాలు రిజిస్టర్ అయినాయో ఇప్పుడు అంతే వున్నాయి. విజయలక్ష్మి దేవిగారు చాల ముందుకు తీసుకు వెళ్లాలని చాల ఉత్సాహపడుతున్నారు. ఎలాంటి లోపాలు లేకుండా ముందుకు తీసుకువెళ్లగలరని మనవిచేస్తున్నాను. సాంఘిక సంక్షేమంలో వెనుకపడిన తరగతులవారికి ఇళ్లు కట్టాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నారు, ఎప్పటికైనా అయిపోయింది అంటారా అన్నిస్తున్నది. ప్రతి సంవత్సరం చేసుకొంటూ పోతున్నారు. స్థలాన్ని తహసిల్దారు అక్వైర్ చేయాలంటారు. అక్విజిషన్‌కి 3 నెలలు పడుతుంది. అంతట్లోకి రిప్రజెంట్ చేస్తే మంత్రిగారినుంచో, కోర్టునుంచో స్టే ఆర్డరు వస్తుంది. సైట్స్ అక్వైర్ చేయడానికి ప్రత్యేక డిపార్టుమెంటు లేదు. మా నియోజక వర్గములో తహశీల్దారు తప్ప డెప్యూటి తాహశీల్దారు లేరు. వారు నెమ్మదిగా చేస్తారు. అందువల్ల దీనికి ఒక మాస్టర్ ప్లాను తయారుచేసి దీనికి ప్రత్యేక సిబ్బందిని కూడ ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. గ్రామానికి దగ్గరలో వుంచాలని అంటారు కాని వెలుపలనే వుంటున్నారు. అన్ని జాతులవారిని దగ్గరగా చేర్చాలంటున్నాం. అట్లా ఎన్ని గ్రామాలలో గ్రామాలకు దగ్గరగా యిళ్లు కట్టారు? ఇకముందైనా మంత్రి రంగారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామానికి దగ్గరలోనే హరిజనులకు యిళ్లు కట్టే కార్యక్రమాన్ని తీసుకోవాలి, మా నియోజకవర్గములో హైస్కిబల్స్‌కు ఒక ఆశ్రమ పాఠశాల కావాలని మీరు అంటే వారు, వారు అంటే మీరు అంటారు. జిల్లా పరిషత్తు సమావేశాలలో చెబుతున్నాము. కాని పరిష్కారం చేయలేదు. జిల్లా పరిషత్తు మీటింగ్స్‌లో మాట్లాడడం వెళ్లిపోవడం జరుగుతున్నది కాని పనులు జరగడంలేదు. పనులు జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. బి. సిద్ధయ్య :—అధ్యక్షా, సాంఘిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖ పద్దులను బలపరుస్తున్నాను. ఇవి సంఘములో అట్టడుగున వున్న హరిజన, గిరిజన, సామాన్య జనానికి సంబంధించిన పద్దులు. మహరాష్ట్ర ములో రాజకీయంగా మార్పు వచ్చింది. నూతన నాయకుడు వచ్చారు. మా నాయకురాలు ఇందిరాగాంధిగారి ఆశీస్సులతో సామాన్య కుటుంబంనుంచి వచ్చిన అంజయ్యగారి నాయకత్వములో సామాన్యులకు ఎక్కువ న్యాయమును చేకూర్చగలరనే ఆశ వుంది. వారు నాయకత్వం చేపట్టగానే హరిజనులు, గిరిజనులకు ఇళ్ళు కట్టుకొనేదానికి యిస్తున్న రు. 400 లను రు.1000 లకు పెంచడం చాల గణనీయమైన మార్పు. రాష్ట్రములో వున్న హరిజనులు, గిరిజనులు, వెనుకపడిన వర్గాలవారు ఇంటి జాగా లేదని చెప్పకూడదు. ప్రతి గ్రామములో వారికి జాగాలు యివ్వాలనే కార్యక్రమాన్ని తీసుకొనడం, దానికి సంబంధించి ప్రభుత్వంలో ఇంత వరకు వున్న స్టేలను రద్దు చేసి యికమీదట ప్రభుత్వ స్థాయిలో

స్టేలు లేకుండా వుండాలనే దృక్పథాన్ని తీసుకొన్నారు అట్టడుగున వున్న ప్రజల జీవన ప్రమాణం పెంచాలంటే ఆ ప్రాంతాలు బాగుపడడానికి కనీసము 100 కోట్ల మేరకు ఖర్చు చేసే నిర్ణయం చేయడం, సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలద్వారా 1.9 లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖను అధిగమించడానికి ప్రభుత్వం పూనుకొనడం చాలా ఎంతో ప్రశంసనీయమైన విషయం. సంఘములో అనేక వర్గాలవారు నిన్న, మొన్నటి నుంచి వెనుకపడి వుండలేదు. కొన్ని దశాబ్దాలముందు ఇండ్ల జాగాలు యిస్తే ఎంతమంది ఇండ్లు కట్టుకోగలిగారనేది ఆలోచించండి. 10, 15 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఖర్చుతో భూమినిస్తే కనీసం పాక కూడ వేసుకొనలేని స్థితిలో లేరనేది యథార్థము కాదా? ఈనాడు 400 రూపాయలిచ్చినా గుడిసె వేసుకొనలేని స్థితిలో వున్నారంటే వారు ఎంతటి దుస్థితిలో వున్నారో ఆలోచించండి. వేలకు భూమిని యిస్తున్నారు. ఆ భూమిని సాగుకు లాయకీగా చేసుకొని నీటి వసతిని కలిగి వారు వారుగా బ్రతికే స్థితి ఎన్ని కుటుంబాలకు వచ్చిందనేది ఆలోచించాలి. ఇండ్ల జాగాలిస్తే ఇండ్లు కట్టుకొనలేని స్థితిలో వున్నారు. ప్రభుత్వం యిచ్చిన భూమిని చదును చేసుకొని, నీటి వసతిని కలుగజేసుకొని వారి కాళ్ళ మీద తాము నిలబడే స్థితికి రాలేదని మనవిచేస్తున్నాను. రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో లాండ్ డెవెలప్‌మెంట్ బోర్డును ఏర్పాటుచేసి ఎగిన నిధులను కేటాయించవలసిన అవసరం వుంది. భూమిని చదును చేసుకొని, సాగుకు లాయకీగా చేసుకొని, భావి వృద్ధిలోకొనడానికి ఎన్. ఆర్. ఇ పి. కోసము కేంద్రంనుంచి వచ్చే నిధులలో అర్ధభాగము వినియోగించడానికి చర్యలు తీసుకోవలసిందని కోరుతున్నాను.

4-20 p.m. ఈనాడు అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకును వున్నవి. వారికి ఒక సంస్థ కూడ వుంది. ఆంధ్రప్రదేశ్ మెడ్యూల్డు కాస్టు ఫైనాన్సియల్ కార్పొరేషను కూడ వుంది. ఇంతవరకు వేలకు వుపయోగములేని మిట్ట మెట్ట భూములు యిచ్చాము. నేను ఒక సూచన చేస్తున్నాను. ఎవరైనా ఎక్కడైనా మంచి భూములు అమ్మే సందర్భములో కొనేవారు యీ హరిజనుల గిరిజనుల భూములను తాకట్టు పెట్టుకొని యీ రెండు సంస్థలద్వారా అప్పులు యిచ్చే కార్యక్రమం తీసుకోవాలి. 500 జనాభా గల హరిజన వాడలో ఒక పాఠశాల, ఒక చౌక దుకాణం పెట్టేదానికి పూనుకోవాలని కోరుతున్నాను. ఇకపోతే ఎలక్ట్రిఫికేషన్ విషయం. ప్రతి శాసనసభ్యుడు సూచించిన రెండు గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ యిచ్చే అవకాశం వుంది. అదే విధంగా ప్రతి శాసనసభ్యుడు ఎన్నికచేసిన అయిదు హరిజన గిరిజన వాడలలో యిండ్ల జాగాలు యిచ్చి పక్కాయిండ్లు కట్టించే కార్యక్రమము చేపట్టాలి. ఈనాడు హిందూ దేవాదాయ ధర్మాదాయ భూములు కొన్ని వేల ఎకరాలు ఉన్నవి ఎవరిచేతుల్లో వున్నవి? గాంధీగారు మాలలు అంటే హరిజనులు అన్నారు. మరి వారికి సంబంధించిన భూములు వేరే వారి చేతుల్లో వున్నవి. ఉన్నతమైన కుటుంబాలవారి చేతుల్లోవున్నవి. అయిదు ఎకరాలు అంతకంటె ఎక్కువ వున్న సంపన్న కుటుంబాలవారిచేతులో ఆ దేవాదాయ ధర్మాదాయ భూములు

వుంటే, వాటిని తీసుకొని అవి చాలామంచి భూములు హరిజనులకు గిరిజనులకు ఒక్కొక్క ఎకరం అయినా యివ్వడానికి తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారు నేను చెప్పినవి అన్నీ ఆలోచన చేయాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రాజారాం (బుగ్గారం):—అధ్యక్షా, వెనుకబడిన వర్గాల సంక్షేమం గురించి ఈ బడ్జెటులో ప్రవేశపెట్టిన వాటిని బలపరుస్తూ యింకా కొన్ని అవసరమైన విషయాలు నేను సభముందు వుంచుతాను. వెనుకబడిన వర్గాల సంక్షేమం గురించి 1970లో ఒక జీ. ఓ. ప్రభుత్వం జారీ చేసింది. కాని ఆ జీ. ఓ. ను ఎంతవరకు అమలు చేశారని కమిటీల ద్వారా వివిధ జిల్లాలు పర్యటించి మూడో 75-76 వరకు అసలు ఆ జీ. ఓ. అంటే ఏమిటో చూచినవారు లేరు. మీరు గెజిటెడ్ ఆఫీసర్సు ఐ. ఎ. ఎస్, ఐ. పి. యస్. ఆఫీసర్సుకు చూపు జీ. ఓ. తెలియక పోతే ప్రభుత్వంనుండి వచ్చిన యితర జీ. ఓ. లు అమలు జరుపుతున్నారా అలాగే కూర్చుంటున్నారా అంటే అదేమిటోనండి, తెలియనంటారు. ప్రభుత్వం జీ. ఓ. లు యివ్వడం ఏమిటి? వీరు అమలు జరపకపోవడం ఏమిటి? అమలు జరపకపోవడానికి కారణాలు ఏమిటి? ప్రభుత్వం ఆలోచించాలి? ఎవరు ఆలోచించాలి? నేను పోయిన మార్చిలో మా కమిటీ రిపోర్టులో ఆ విషయాలు అన్నీ మీ హౌస్‌లో తెలియజేశాము. గిరిజన కమిటీలో ఏమి జరుగుతున్నదో నాయక్ గారు చెప్పారు. వెనుకబడిన వర్గాలవారికి ఏమి చేస్తున్నారు? ప్రాపగండ ఎక్కువగా వుంది. ఆ ప్రాపగండనుకూడా సహించనివారువున్నారు. ప్రాపగండ ఎక్కువ వుంది తప్ప ఆచరణలో తక్కువగా వుంది. ఆ ప్రాపగండనుకూడ ఇప్పుడే యిక్కడ ఒక గౌరవ సభ్యులు వ్యతిరేకించారు. మహాత్మాగాంధీగారి పుణ్యమా అంటూ స్వరాజ్యం సంపాదించినవారి పుణ్యమా అంటూ మాకు ఓటుహక్కు వుంది. వెనుకబడినవారికి హరిజనులకు గిరిజనులకు సమానంగా ఏ విధంగా అయితే ఓటుహక్కు వుందో అదే విధంగా గిరిజనులతో సమానంగా పోవడానికి అవకాశాలు కల్పించండి అని అడుగుతున్నాము తప్ప మరేమికాదు. ఆ అడగడాన్నికూడ సహించకపోతే ఎట్లా? అప్పుడే తూర్పులో ఉద్యమం బయలుదేరింది. ఇక్కడ అసెంబ్లీలోకూడ ఒక గౌరవసభ్యులు లేవదీశారు. కనీసం సమానమైన ఓటింగు హక్కు వుంది కాబట్టి ఆర్థికంగా, సామాజికంగా వారిని కాస్త ముందుకు తీసుకుపోవడానికి జీ.ఓ. లుచే స్తే వైనవున్న అధికారులు, క్రిందివారు అమలు చేయకపోతే మందలించడం లేదు. అంటే అర్థం ఏమిటి? పైకి చేయడమా, ఆచరణలో లేకపోవడమా? ఆవిధంగా మూడు సంవత్సరాలు అనుభవించిన విషయం చెబుతున్నాను. ఎన్నో విషయాలు మీముందు వుంచాలి. మేము అడిగేది తప్పుకాదు. వివరాలు అన్నీ నా రిపోర్టులో వున్నవి. ఒక్కొక్క ఎకరం అయిదారువేలు ఖరీదు చేసేది పది ఎకరాలువున్నవారికి ఆర్థికంగా ప్రభుత్వం సహాయం యిస్తుంది. అదే చేతివృత్తులు చేసుకొనేవారికి 2500 వేలు అప్పుగా యివ్వాలని జీ. ఓ. యిస్తే మార్జిన్ మనీపెట్టి బ్యాంకులద్వారా అప్పుతీసుకోవాలంటే ఏ బ్యాంకువారు యివ్వడంలేదు. అందుకని అటువంటి అప్పులను ప్రభుత్వమే తీసుకొని నేరుగా చెల్లిస్తే వారు బాగు

పడుతారు. ఆర్థికంగా చేయడంలేదు ఏదైనా వారిని త్రిప్పి కష్టపెట్టాలనేదే తప్ప యథార్థంగా చేయాలనే వుద్దేశం లేదని నా దృష్టికి తెస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడినవారికి యిప్పుడు సహాయం చేస్తున్నారు, దానికి మేము అడ్డం తగలడం లేదు. సామాజికంగా మానసికంగా వెనుకబడినవారిని ముందుకు తీసుకురావాలి. ఏదో ఇందిరాగాంధిగారి దయవల్ల కొంతమందిని షెడ్యూల్డ్‌కాస్టువారము ఎం.ఎల్. ఎ. లుగా వచ్చాము. లేకపోతే లక్షలు ఖర్చుపెట్టి వచ్చేవారమా? వీరు మానసికంగా వెనుకబడివున్నారు. ఆర్థికంగా సామాజికంగా మానసికంగా వెనుకబడిన వారిని పైకి తీసుకురావాలంటే ఓర్వలేనితనంతో చూస్తే బాగుండదని మనవి చేస్తున్నాను. మమ్ములను ఏవిధంగా అయినా ముందుకు తీసుకుపోవాలి. ఓటింగు హక్కు వున్నప్పుడు అన్నివిధాల సమానంగా వుండాలి ప్రకృతి ప్రసాదించిన వనగులు, పంటలు ఏ కొంతమంది చేతుల్లోనో వుండడంకొరకా? అవి సోచుకోడానికి మాకు హక్కులేదా? కాబట్టి యిందులో పెట్టిన డబ్బు యింకా ఎక్కువ చేయాలి. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వమే ఖర్చుపెట్టి దోబిఘాట్‌లు కట్టించ కూడదా? సెలూన్ పెట్టుకోడానికి ఒక మంగలికి అయిదువేల రూపాయలు అప్పు యివ్వకూడదా? ఎక్కడయినా అవి సాంక్షన్ చేసినా అవి ఆచరణలోకి రావు. పైవాడు చేస్తే క్రిందివాడు చేయడు. క్రిందివాడుచేస్తే పైవాడు చేయడు. ప్రభుత్వం కొంతమంది వెనుకబడినవారికి ఏదో చేస్తాంఅంటే అది వారికి పోనివ్వకుండా ఏ గౌరవసభ్యుడు వ్యతిరేకించినా బాగుండదని ప్రార్థిస్తున్నాను. సమ్ములను ముందుకు రానివ్వండి. 150 రూపాయలు కూలీవాడికి యిచ్చినా సహించడం లేదు. అసలు అయిదు రూపాయలు కూలి దొరకడంలేదు. అటువంటిది కూడ సహించకపోతే ముందు ముందు అన్నీ అడిగేహక్కు సంక్రమించవచ్చు. అందుకని వెనుకబడినవారిపట్ల వుదారంగా వ్యవహరించాలని కోరుతూ సర్వదా మా ప్రభుత్వం కృషిచేయాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4-30 p. m. శ్రీ బి. రామారావు:—అధ్యక్షా, హరిజన సంక్షేమ శాఖామాత్యులు, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యురాలు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడడం కాని సాంఘిక న్యాయం, ఆర్థిక సమానత్వం—ఇవన్నీ ఎప్పటినుంచి అమలులోకి వచ్చాయని ఆలోచనచేస్తే శ్రీమతి ఇందిరాగాంధిగారు వచ్చిన తరువాత అమలులోకి వచ్చాయని చెప్పక తప్పదు. శ్రీమతి ఇందిరా గాంధిగారు వచ్చిన తరువాత 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుగుతున్నదని చెప్పకతప్పదు. కులం పేరుతో, మతం పేరుతో గౌరవసభ్యులు మాట్లాడడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఈ వ్యవస్థ మారాలని, మతాతీతా ప్రజాస్వామిక రాజ్యం కావాలని అనుకొంటున్నప్పుడు కులతత్వాలను రెచ్చగొట్టే స్వభావంతో మాట్లాడడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. మనం చేసే కార్యక్రమాలన్నీ ఒకేసారి చేసే పరిస్థితి ఉందా? దానికి ఆర్థికవనరులు ఉన్నాయా అనే విషయం ఒకసారి ఆలోచించాలి. గతంలో 400 రూపాయలతో

బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం చేబట్టాలని చెప్పినప్పుడు ప్రతిపక్ష సభ్యులు 400 రూపాయలు చాలవు, కనీసం వెయ్యి రూపాయలు కావాలని సూచనచేసారు. ఆ సూచన మేరకు కాని ఈ 400 రూపాయలు చాలవని అనుకొని కాని ఒక ఆలోచనచేయడం జరిగింది. హరిజనులను, గిరిజనులను,బలహీన వర్గాలవారిని సంఘంలో గౌరవప్రదంగా ముందుకు తీసుకొనిపోవాలని కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఉందని చెప్పిక తప్పదు మనం బలహీనవర్గాల గృహాలకు వెయ్యి రూపాయలు ఈనాడు ఇస్తున్నాము. దీనికి నేను ఒక చిన్న సూచన చేయదలచుకున్నాను. మనం వెయ్యిరూపాయలు ఇచ్చి పర్మనెంటు హౌసు స్కీము అమలు చేస్తున్నాము. ఆ ఇల్లు ఎవరికైతే కేటాయిస్తున్నారో వారుకూడా శ్రమదానం 500 రూపాయలు చేసుకుంటే మొత్తం 1500 రూపాయలు అవుతుంది దానితో హడ్కో స్కీముక్రింద పక్కా హౌసు కట్టవచ్చు. దానికి ఆలోచన చేయలని కోరుతున్నాను. ఈ కాలనీలు కట్టినచోట మరుగుదొడ్లు చాలా అవసరం. ఈనాడు ప్రతి గ్రామంలో చాలా దారుణంగా ఉంది. కాబట్టి వాటిని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను. ఈనాడు మనం హరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తున్నాము. డిగ్రీ చదివేవారికి 120 రూపాయలు, జూనియర్ కాలేజీ చదివేవారికి 105 రూపాయలు చొప్పున ఇస్తున్నారు. దానిని డైరెక్టుగా విద్యార్థులకు అందేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ప్రయివేటు కాలేజీలలోని ప్రిన్సిపాల్స్ ఒక విషయం చెబుతున్నారు వారు సెంక్షనుచేసినటువంటి హోటల్సులో విద్యార్థులు భోజనం చేయకపోతే అది ఇవ్వమని అంటున్నారు. ఆ డబ్బు విద్యార్థులకు ఇచ్చేటప్పుడు దానిలో కొంతకమీషనుగా తీసుకొంటున్నారని కంప్లయింట్స్ వస్తున్నాయి. కాబట్టి ఆ డబ్బును ఆ విద్యార్థులకు డైరెక్టుగా ఇచ్చేట్లు చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధిగారు తిరిగి ప్రధానమంత్రికాగానే రిజర్వేషన్సు అమలు చేయాలనే విషయంలో నిర్ణయం తీసుకున్నారు. దానికి పార్టీ కట్టుబడి ఉంటుంది. అధికార పార్టీ వారే రిజర్వేషన్సు గురించి రేకెత్తిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. అది మంచి పద్ధతి కాదు. వెనుకబడిన వర్గాలకు, ఎకనామికల్లీ బ్యాక్వర్డు క్లాసెస్ వారికి కొన్ని అవకాశాలు ఇవ్వవలసిన ధర్మం ఉంది. వారికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. వాటిని ఇంకా పెంచి ఎత్తున చేబట్టాలని కోరుతున్నాను. హరిజనులకు ఫెయిర్ ప్రయిస్ షాప్స్ ఇచ్చారు. వాటికి 5, 10 బస్తాలు ఏంచదార ఇస్తే వారు కొని షాప్స్‌కు తీసుకొని వెళ్లే పరిస్థితులలో లేరు. కాబట్టి వారికి పెద్దాళ్లు కాస్ట్ సైనాన్సు కార్పొరేషనుద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతున్నాను. హాస్టల్సు వసతులు చాలా చోట్ల లేవు. తాలూకాకు ఒక హాస్టలు అయినా ఏర్పాటు చేయాలి. స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యురాలికి ఒక విషయం చెప్పాము లోగడ. బాలవాడి టీచర్సు బాలసేవిక ట్రెయినింగు పొందారు. వారికి జిల్లాపరిషత్‌లలో కాని ఇంకా ఎక్కడైనా కాని ఉద్యోగావకాశాలు ఇచ్చినప్పుడు వారిని సెకండరీ గ్రేడు టీచర్సుగా కాని హయర్ గ్రేడు టీచర్సుగా కాని రికగ్నయిజు చేసే పరిస్థితి లేదు. ఈ సందర్భంలో ప్రభుత్వానికి చాలాసార్లు రిప్రజంటేషన్సు ఇచ్చాము. దానికి అవసరమైన జి ఒ ను ఇచ్చి ఈ బాలసేవిక

చెయ్యినింగు అయినవారికి ప్రభుత్వ సంస్థలలో కాని జిల్లా పరిషత్‌లలో కాని ఉద్యోగావకాశాలు ఇచ్చే అవకాశం కల్పించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

4-40 p m

శ్రీ ఎస్. జగన్నాధం:—అధ్యక్షా, హరిజన సంక్షేమ శాఖామాత్యులు, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యురాలు ప్రవేశపెట్టిన పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ప్రతి సంవత్సరం హాస్టల్సు సంఖ్య పెరుగుతూనే ఉంది. అయితే హాస్టల్సు నిర్వహణ తీరుతెన్నులు మాత్రం మెరుగుపడలేదు. ఒక్కొక్క హాస్టలు మీద లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నాము. మిషనరీ సూళ్లయిన 4 హాస్టల్సు ఉన్నాయి. వాటి నిర్వహణ బాగా ఉంటున్నది. ఈనాడు మన హాస్టల్సులో అనేకమైన అరాచక పరిస్థితులు ఉంటున్నాయి. ఆయా హాస్టల్సులో మాట్రన్‌ను, వార్డెన్‌లను పెడుతున్నాము వాని ఆ విద్యార్థులకి ట్యూషను చెప్పడానికి ఎవరిని నియమించడం లేదు. కాబట్టి ట్యూషను చెప్పడానికి టీచర్సును కూడా నియమిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ క్రింద బాలవాడీలు ఉన్నాయి అక్కడ 7వ తరగతి చదివినవారిని టీచర్సుగా పెడితే ఆ విద్యార్థులకు న్యాయం జరుగదు. కాబట్టి అక్కడ నుంచి పోయిని గు అయిన టీచర్సును పర్మాటు చేయాలని మనవిచేస్తున్నాను తసరవత్సరం 10 ఆశ్రమ పాఠశాలలను పర్మాటు చేస్తామని చెప్పారు. వాటిలో 5, 6 పెట్టారో, లేదో తెలియదు, మిగిలిన డబ్బు దేనికి కేటాయించారో తెలియదు. అందుచేత దేనికి ఎంత బడ్జెటు కేటాయిస్తున్నారో దానిని ఖర్చు అయ్యేట్లు చూడవలసిన అవసరం ఉంది. చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే ఈ కార్యక్రమాలు అమలు జరుగుతాయని మనవి చేస్తున్నాను. జనాభాలో 10% ఉన్న ఈ తరగతుల అభివృద్ధికి ఒక ప్లాను తయారు చేయాలి. రాష్ట్రంలో ఉన్న ముడి పదార్థుల గురించి ఆర్థిక వనరుల గురించి ఒక ప్లాను తయారుచేసి దానిద్వారా ఈ వర్గాలను బాగు పరచాలని కోరుతున్నాను, వెనుకబడిన తరగతులగురించి ఒక విషయం చెబుతాను. వీటి అన్నిటికీ కూడా పావులు కమిటీలు ఉన్నాయి. అవి రిపోర్టులు ఇస్తున్నాయి. ఆ రిపోర్టుల మీద మంత్రులుగాని అధికారులుగాని సమీక్ష చేసి వాటికి కావలసిన చర్యలు తీసుకున్నట్లు కనబడడంలేదు. బి. సి. కమిటీ రిపోర్టులో పోయిన సంవత్సరం వంద సూచనలు చేస్తే కనీసం 25 సూచనలు అయినా అమలు చేయలేదు. దీనికి ఇద్దరు మంత్రులు ఉన్నారు. వీటిని బాగా ఆలోచన చేసి సరి అయిన పథకాలను రూపొందించి అమలు పరచాలని కోరుతున్నాను ఈ డిమాండ్సును బలపరుస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్సుకుంటూ శలవు తీసుకుంటున్నాను

చైర్మన్:— శ్రీ ఓంకార్‌ను వైండప్ చేయమని కోరుతున్నాను. మిగతా మెంబర్సుకి టైము ఇవ్వలేకపోతున్నాము, తొందరగా ముగించవలసి ఉంది కాబట్టి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. వి చెన్న మల్లప్ప:—మాకు మాట్లాడడానికి అవకాశం కావాలి. 4-50 p.m.

శ్రీ మజ్జి తులసీదాస్:—మాకు అభ్యంతరములేదు కాని అక్కడ కౌన్సిల్ ఛైర్మన్‌గారి డాటరు మేరేజి ఉంది తరువాత కాబినెట్ మీటింగు ఉంది. మీరు ఏమి నిర్ణయం చేస్తే అది మేము ఫాలో అవుతాము.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

మిస్టర్ స్పీకర్:— టైము ఎక్కువ కావాలి అని మీరు అడగకముందే నేను లీడర్ ఆఫ్ ది హవుసుని లీడర్స్ ఆఫ్ అపొజిషను వారిని పిలిచి మాట్లాడాను. మొదట మనం ఈవినింగు కూర్చునేది లేదు. తరువాత పెట్టుకున్నాము. అసలు ఎసంబ్లీ స్టార్టు అయినప్పటినుంచే ప్రతివారు టైము సరిగా ఎడ్జస్టు చేసుకున్నట్లయితే మనకు ఇబ్బంది ఉండదు కాని మొటలో ఎక్కువటైము ప్రశ్నలకే పోతోంది. చివరకు వచ్చేవరికి మిగలడంలేదు. సరే తరవాత చూద్దాము. ఇప్పుడు ఈ ప్రక్కన మాట్లాడవలసినవారు నలుగురు ఉన్నారు. హాఫ్ అవర్ అంతా కావాలి అంటే రేపు సాయంత్రం కూర్చుందాము ఇప్పుడు అయినంతవరకు చూద్దాము

శ్రీ కె. వెంకటరామయ్య:— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టబడిన 4 శాఖల పద్దులను సపోర్టు చేస్తూ నా అభిప్రాయాలు కొన్ని సూచించవలచుకున్నాను. ముఖ్యంగా వెల్ఫేర్ ఆఫ్ బ్యాక్‌వర్డు క్లాసెస్ గురించి కొన్ని ముఖ్య విషయాలు మీ దృష్టికి తీసుకు రాదలచాను. ఈ డిమాండును గురించి **వోటుఇచ్చినవాంట్లో** చాల విచిత్రమైన విషయం ఒకటి ఉంది. On the basis of social and educational backwardness, the Government of Andhra Pradesh recognised 93 communities as backward class and has classified them in four categories as 'A', 'B', 'C' and 'D'. ఎ, బి. సి, డి, అని అన్నారు. ఈ బి. సి.లకు రిజర్వేషన్సు, వారి వసతుల గురించి రాజ్యాంగంలో సేఫ్ గార్డ్స్ ఉన్నాయి కాబట్టి ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ప్రజల అభ్యుదయం కోసం, సోషల్‌గా వెనకబడివున్న బి.సి.లకు రిజర్వేషన్సు ఉండడం సముచితం. ఆర్టికల్ 15-4 క్రింద కూడా ప్రొవిజన్ ఉంది. ఆర్టికల్ 15 లో The State shall not discriminate against any citizen on the grounds only of religion, race, caste, sex. place of birth or any of them. అని ఉన్నప్పటికి క్లాజు 4 క్రింద ఎగ్జంప్షన్ ఇచ్చి Nothing in this Article shall prevent the State from making any special provision for the advarcement of any socially and educationally backward class of citizens. అన్నారు. అధ్యక్షా, మనకు తెలిసిన విషయమే-బర్త్ ఒక ఏక్సిడెంట్. అదృష్టవశాత్తు ఇకచోట పుడితేహిందువు అని, బ్రాహ్మణుడు అని నిర్ణయించి పెద్దలు సంఘాన్ని కులాలరీత్యా నిర్ణయించి ఒకప్పుడు రాజ్యాలు ఏలారు. అయినప్పటికి రాజ్యాంగంలో కులాలు పెట్టి ఇంతకాలంగా వెనకబడి ఉన్న కులాలవారిని పైకి తీసుకు వచ్చే అవకాశం కల్పించబడింది. 93 బి.సి. కులాలు పెట్టారు, అలాగే ఎస్.సి.లకు, ఎస్.టి లకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారు. మైనారిటీస్ అయిన ముస్లిములు మొదలైన వారికి కూడా పెట్టారు. మిగిలినవారు అందరూ

బ్రాహ్మణులు, కమ్మ, రెడ్డి మొదలైనవారు. వీరిలో పేదవారు లేరా? బర్త్ అనేది కేవలం ఒక ఏక్సిడెంట్ కాబట్టి—ఆ కులాలలో పుట్టాడు కాబట్టి వారికి సౌకర్యాలు ఏమీ చేయకూడదు అనడం సరైనది కాదు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడిన వారిని కూడా పైకి తీసుకురావాలని మన ఇందిరాగాంధీగారి ఆధ్వర్యంలో అటువంటి వారిని కూడా పైకి తీసుకురావాలని కోరుతున్నాను. బి. సి. ల రిజర్వేషన్ల విషయంలో గుజరాతులో వచ్చిన ఉద్యమం గురించి శాసనసభ్యులు కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అక్కడ రిజర్వేషన్లలో కేరీ ఫార్వర్డ్ పద్ధతి పెట్టి, ఈ సంవత్సరం ఎస్.సి, బి.సి., లలో అభ్యర్థులు లేకపోతే అవి ముందు సంవత్సరాలకు క్యారీ ఫార్వర్డ్ చేయడంవల్ల అవి 40 శాతం పైకిపోయాయి. అందువల్ల అక్కడ ఉద్యమం వచ్చింది. ఆ సంవత్సరంలోని రిజర్వేషన్లను ఆ సంవత్సరంలోనే ఇచ్చేసి ఉంటే ఆ ఉద్యమం వచ్చేది కాదు.

(శ్రీ జి. వేదాంతరావు (దుగ్గిరాల):— అధ్యక్షా, ఒక పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ ఈ క్యారీ ఫార్వర్డు సిస్టమును సుప్రీంకోర్టు అప్ హెల్డు చేసింది. జస్టిస్ కృష్ణయ్యర్, కేరళ నుంచి ఒక కేసు వెళ్ళినపుడు తీర్పు ఇస్తూ ఆ రిక్రూట్‌మెంట్‌లో 50 శాతం కంటేఎక్కువ ఈ రిజర్వేషన్లు ఉండవచ్చును అని చెప్పారు. ఆ విషయం జ్ఞప్తికి తెస్తున్నాను.

(శ్రీ కె. వెంకట్రామయ్య — ఈ సభలో ఉన్న అందరి సభ్యులలాగానే నేను రిజర్వేషన్లకు వ్యతిరేకిని కాను. నన్ను రిజర్వేషన్లకు వ్యతిరేకినని అనుకోవద్దని మనవిచేస్తున్నాను. అక్కడ ఉన్న ఈ క్యారీ ఫార్వర్డు సిస్టం బాగుండలేదని చెప్పే అక్కడ ఈ ఉద్యమం వచ్చిందని చెపుతున్నాను. క్యారీ ఫార్వర్డు సిస్టం వద్దనికాదు. మనం పెడుతున్న రిజర్వేషన్లు. బి. సి., ఎస్. సి, ఎస్. టి., లకు సాధ్యమైనంతవరకు ఆ సంవత్సరంలోనే ఇస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదు. సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటును సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్తాను. ఎన్ని మార్పులు తీసుకువచ్చినా హరిజనుల బాధలు తీర్చలేకపోతున్నాము. కనీస వ్యవధిలో, మనకు ఉన్న వనరులతో వారిని పైకి తేవడానికి, వారి జీవితాలు తీర్చి దిద్దడానికి మనం ఎన్ని చేసినా వారు పైకి రావడం లేదు. రూ. 400/- గుడిసెకు ఇస్తున్నాము. ఏదైనా నిర్మాణాత్మకమైన పద్ధతిలో ఆలోచించి పక్కా ఇళ్ళు కట్టిస్తే బాగుంటుంది. హరిజనులు ఉన్నచోట కమ్యూనిటీ హాలు ఉండాలి. ఒక దేవాలయము, ఒక ట్యాపు కూడా ఉండాలి. ఈ మూడు ఒకచోట పెట్టినట్లయితే వారికి సేవ చేసినవారము అవుతాము. హరిజన క్రిష్టియన్లకు కూడా మనం సహాయం చేస్తున్నాము. ఏ ప్రభుత్వము చేయని సహకారం చేస్తున్నాము. చాలామంది సభ్యులు ఒక సూచన చేస్తున్నారు. దేవాలయాల స్థలాలను వారికి ఇవ్వాలని అంటున్నారు. కానీ దేవాలయాలు ఒకప్రక్క క్రమ్గిపోతుంటే ఆ స్థలాలు తీసుకువెళ్ళి ఇతరులకు ఇచ్చేసి, అన్ని చోట్లా పేదరికం తీసుకురావడం

మంచిది కాదు, సమంజసం కాదు. స్త్రీ సంక్షేమం విషయంలో ఎన్ని ప్రణాళికలు వేసినా వారు అభివృద్ధికి రావడం లేదు. రాజ్యాంగంలో స్త్రీల విషయంలో ఒక లోపం ఉంది. ఆస్తి హక్కు వారికి లేదు. ఇప్పుడు హిందు సక్సెషన్ ఏక్టు ప్రకారం తండ్రి ఆస్తిలో బిడ్డలకు కూడా హక్కు ఇస్తున్నాడు. 1956 లో తెచ్చిన ఈ చట్టం వల్లనే స్త్రీలకు కొంత న్యాయం ఒరుగుతున్నది. అప్పటినుంచి తండ్రి ఆస్తిలో కొడుకులకు, కూతుళ్ళకు సమానంగా వాటా ఇస్తున్నారు. ఇంకా కొంత ముందుకు పోయి - స్త్రీలకు కూడా సమానంగా యూనిఫారమ్ సివిల్ కోడ్ ఉంచుకొన్నాము కాబట్టి – పురుషులతో కూడా సమానంగా ప్రతి వారి ఆస్తిలోమ స్త్రీలకు కూడా సమానంగా హక్కు ఇవ్వాలని – అప్పుడే స్త్రీలకు సమంజసమైన హక్కులు ఇచ్చినవారం అవుతామని అందువల్ల స్త్రీలకు సమాన ఆస్తి హక్కులు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

5-00 p.

శ్రీ యల్. ఆంజనేయులు :— అధ్యక్షా, హరిజన, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ పద్దులను బలపరుస్తూ ముఖ్యముగా నా నియోజకవర్గమైన, వెనుకబడినటువంటి మహబూబ్‌నగర్ జిల్లా గురించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. బలహీనవర్గాల సంక్షేమం కొరకు చేపట్టబడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మహబూబ్‌నగర్ జిల్లా నా నియోజకవర్గములో సరిగా జరగడం లేదని మీ ద్వారా మంత్రులకు చెప్పదలచుకున్నాను. రెండు రోజుల క్రితం మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 22 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఈ ఆస్తి నష్టములో 78 శాతం బలహీన వర్గాలు, చిన్న కారు రైతులకు నష్టం జరిగింది. ఈ నష్టములో ముఖ్యముగా 800 ఎకరాలలో వరి, 190 ఎకరాలలో జొన్న, 300 ఎకరాలలో వేరుసనగ, 150 ఎకరాలలో కూరగాయల పంటలు, 70 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి నష్టం జరిగింది. ఈ రోజు బలహీన వర్గాల కోసమని ఇందిరాగాంధీ గారు సూచించినటువంటి 20–సూత్రాల కార్యక్రమం వేర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాము అనే మాట ఏదయితో ఉందో ఈ బలహీన వర్గాలకు మీరు ఇచ్చిన సహాయం చాలా తక్కువని నేను సవినయముగ చేప్పదలచుకున్నాను. ఈ హాస్టల్సులో ఉన్నటువంటి విద్యార్థులకు ఏ రాయితీలు ఇస్తున్నారో - రూ. 100 నుంచి రూ. 150 పెంచడం జరిగిందో అది ఈ కాలానికి అనుగుణముగా సరిపోవడం లేదని మీకు చెప్పదలచుకున్నాను. ముఖ్యముగా బలహీనవర్గాలకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నాము అని చెప్పేటటువంటి కార్యక్రమం అంకెలు చెప్పడములో తప్ప నిజముగా మనము ఏ విధంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేమో ఆన్నది మంత్రులు ఒకసారి తమ దృష్టికి తెచ్చుకోవాలి అని ఈ సమయములో మాట్లాడుతూ ఉన్నాను. 1970 నుంచి బలహీనవర్గాలకు ఇస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషను ఇన్ జాబ్స్ ప్రొవిజన్ ఎంతవరకు అధికారులు సక్రమంగా చేస్తున్నారు అన్నది మీ దృష్టికి తెస్తున్నాను. నా నియోజక వర్గం అవ్‌లాండు ఏరియా. గుట్టలు, రాళ్ళ ప్రాంతము. ఆ ఏరియాలో గిరిజనులు నివసిస్తూ ఉన్నప్పటికీ ఒక్క ఆశ్రమ పాఠశాలను కూడా తీసుకోనటువంటి సంగతి మీకు తెలియపరుస్తు

న్నాను. ఆ గిరిజన ప్రాంతములో 1979 లో పక్కా హౌసెస్ తీసుకున్నారు దానిలో 30 ఇళ్ళు తీసుకుంటే మొత్తం 8 ఇళ్లు మాత్రమే నిర్మించారు. మిగతా వాటికి పునాదులు మాత్రమే ఉన్నాయి. మరి స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు నా నియోజకవర్గములో ఒక బాలభవన్ తీసుకున్నందుకు వారికి నా ధన్యవాదాలు అర్పించుకుంటూ నాకు ఈ కొద్ది అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు అర్పించుకుంటూ ఇంతటితో విరమించుకుంటున్నాను.

(శ్రీ) కె. బి. చెన్నమల్లప్ప :—అధ్యక్షా, ప్రభుత్వము వారు ప్రతిపాదించిన పద్దులను బలపరుస్తూ మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఇంతకుముందు మాట్లాడిన రామారావుగారు, వెంకటస్వామయ్యగారు హరిజన, గిరిజన, వెనుకబడిన బలహీనవర్గాలే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి మీద కూడా అభిమానము చూపారు. చాలా సంతోషిస్తున్నాను. వెంకటస్వామయ్యగారికి ఒకటి చెపుతున్నాను. xxx నేను కాని, మా హరిజనులు గాని, గిరిజనులుగాని....

(ఇంటరప్షన్)

చైర్మన్ :—మీరు వారి గురించి, వారు మిమ్మలను గురించి చెబితే ఎట్లా, మీరు బడ్జెటు మీద మాట్లాడుతూ మనుష్యుల మీద చెపితే ఎట్లా?

(శ్రీ) కె. బి. చెన్నమల్లప్ప :—నేను వారిని కించపరచడం లేదు. మాతో వారిని పోల్చవద్దని చెపుతున్నాను, స్వాతంత్ర్యము వచ్చి 33 సంవత్సరములు అయింది. మూడు సంవత్సరాల నుంచి యం.యల్.ఏ.లుగా ఉంటున్నాము. ఇటువంటి మూడు సభలు జరుపుకున్నాము.

Sri K. Venkatramaiah :—On a point of order. It is a derogatory speech. We cannot tolerate such a speech. దీనిని ఎక్స్‌పంజ్ చేయండి. Are we not here to safeguard the interests of all communities ? ఇది ఎక్స్‌పంజ్ చేయండి.

(శ్రీ) బి. రామారావు:—ఏదయినా వ్యక్తులమీద ఆరోపణలు చేయకూడదు ఒక కులాన్ని ఎత్తి సంబోధించడం తప్పు. దీనిని ఎక్స్‌పంజ్ చేయాలని నేను కూడా మనవి చేస్తున్నాను.

Chairman :—Yes, it is expunged?

(శ్రీ) కె. బి. చెన్నమల్లప్ప :—ఇప్పుడు మాకు వారికి పోల్చుకుంటే ఎట్లాగ? ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉంది. నేను చెప్పుతున్నది వాస్తవం. మాకు వారికి పొత్తులేదని చెపుతున్నాను. మాకు ఉండే పద్దులను ఇంకా అధికం చేయండని చెపుతున్నాను. స్వాతంత్ర్యము వచ్చి 33 సంవత్సరములు అయింది. 33 సంవత్సరాలుగా మనము యం. యల్. ఏ. లుగా ఉంటున్నాము. ఇటువంటి బడ్జెటు సమావేశములు మూడు జరుపుకున్నాము. మీ ద్వారా అనేక సూచనలు

---

xxx Expunged as ordered by the Chair.

చేశాము. ఇంతవరకు ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు గాని, హరిజనులకు గాని, గిరిజనులకు గాని అనుకున్నంత మొత్తాదులో ఖర్చు పెట్టే దానికి సయిన స్థితం లేకపోయింది. వెనుకబడిన వారిని తీసుకుంటే దాదాపు 60 శాతం ఉన్నారు. రిజర్వేషను చూస్తే 25 శాతం. ఆ 25 శాతము అయినా సరిగా ఇంప్లిమెంట్ అవగడం లేదు. ప్రతి వైస్ఛాన్సలుకు ఒక హాస్టల్ ఉండేటట్లు ఏర్పాటు చేయాలి. బి. సి. హాస్టల్సు చాలా తక్కువగా ఉన్నాయి. స్కాలరు షిప్సు ఊరికే నామకః ఇస్తున్నారు. దీనిని ఎక్కువ చేయాలి. మేము 60 శాతం ఉన్నప్పుడు బడ్జెటులో మొత్తం 6 శాతం కేటాయించవలసి ఉంది.

ఇళ్ళ స్థలాలు ఎమర్జెన్సీలో కొంతవరకు ఇచ్చాము. నా నియోజకవర్గములో ఇళ్ళ స్థలాల కోసం పంపడానికి ఫైల్ అంతా సిద్ధము చేసుకుంటే కామందుల వారు రు. 500 ఖర్చుపెట్టి కోర్టు నుంచి స్టే తెచ్చారు. దానితో మా గతి ఇంతే. అలా కాకుండా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారికి అనుకూలంగా వారు కోర్టుకు పోయే అవకాశం లేకుండా చేయమని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇంతవరకు మా గ్రామము లో హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చుకోని పరిస్థితి ఉంది. అందుచేత ఆర్డినెన్సు ద్వారా కోర్టుకు పోయే అవకాశం లేకుండా చేయమని చెపుతున్నాను. మేము 60 శాతం ఉన్నాము. కనీసం శాసనసభలో రెండు దినములు అయినా వీరి గురించి చర్చించాలి రాష్ట్రములో ఉండే హరిజన, గిరిజన స్త్రీలు, వెనుకబడిన తరగతుల వారు మొత్తం 80 శాతం ఉన్నారు. వారిని కించపరిచినట్లు చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. 3, 4 రోజులు పెట్టండి. ఈ ప్రభుత్వములో వెనుకబడిన తరగతికి చెందినవారు బి సి మంత్రిగా ఉన్నారు. హరిజన, గిరిజన శాఖలకు ఆ తరగతుల వారే మంత్రులుగా ఉన్నారు. మనకు ఇంత అన్యాయము జరుగుతోంది. సహించుకుంటున్నాము. 3, 4 రోజులు పెడితే దీనిమీద సుదీర్ఘంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. వేదో వేపర్లలో ఇంతింత అక్షరాలతో పడుతుందని చెప్పడం లేదు. మా సమస్యలు ఇంతవరకు తీర్చలేదు. మా సమస్యలను తీర్చాలని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

5.10 p.m.

(శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—అధ్యక్షా, ఈనాడు నలుగురు అమాత్యవర్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సుకు నా మద్దతును ప్రకటిస్తూ, ఈ సందర్భంగా సోదర సభ్యులు వెలిబుచ్చిన కొన్ని అభిప్రాయాలతో ఏకీభవించలేక పోయినా చాలా అభిప్రాయాలతో ఏకీభవిస్తూ తమ ద్వారా ప్రభుత్వానికి కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేయదలచుకొన్నాను. మన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 38, 43, 45 అండ్ 46 పరికారం—Though the weaker sections are supposed to be taken care of in a much bigger way, even the people who come from the economically backward communities are also not to be forgotten by the Government. That is also a fundamental point not to be forgotten by the administrative machinery. ఈ సందర్భంగా హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారి కొరకు కేటాయిస్తున్న డబ్బు చాలా తక్కువనే చెప్పక తప్పదు. తక్కువ అయినా

మనకు ఉన్న వనరులను దృష్టిలోపెట్టుకొని కేటాయింపులు చేయడం జరిగింది కాని ఆర్థికంగా వెనుకబడినవర్గాలనుకూడా దృష్టిలోపెట్టుకొని వారి అభ్యున్నతికికూడా కొంత మొత్తంకేటాయిస్తేబాగుంటుందనికూడా నేను మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు ఈ డిమాండ్స్ ద్వారా మనం ఏ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామో, వాళ్ళను సంఘంలో ఒక ఉన్నతస్థాయికి తీసుకురావాలని మనం చేస్తున్నకృషికి ఈనాటి బ్యాంకింగ్ వ్యవస్థ ఒక గొడ్డలిపెట్టులా తయారౌతున్నది. హరినామ స్మరణ ఏవిధంగా జరుగుతుందో అదే విధంగా ఈనాడు గ్రామాలలో లోన్ నామ స్మరణ జరుగుతూ ఉంది. ఏ గ్రామానికి పోయినా హరిజనులు గాని, గిరిజనులుగాని, వెనుకబడిన తరగతులవారు గాని ప్రతి ఒక్కరూ మాకు కావి ట్రాక్టర్ కొనడానికి లోన్ ఇప్పించండి, ఎద్దులు కొనుక్కోనడానికి, బండ్లు కొనుక్కోనడానికి లోన్ ఇప్పించమని అడుగుతున్నారు. కాని బ్యాంకింగ్ వ్యవస్థలో తగినటువంటి కంటోగ్రీలు లేకపోవడం వల్ల అప్లికేషన్స్ పెట్టినవాళ్ళు బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఎస్. సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌నుంచి మార్జినల్ మనీ రాలేదని చెపుతారు, లేకపోతే బి.సి. కార్పొరేషన్ నుండి సబ్సిడీ అమవుంట్ రిలీజ్ కాలేదని చెపుతారు. ఈవిధంగా బ్యాంకింగ్ వ్యవస్థపై తగినటువంటి కంటోగ్రీలు లేనందువల్ల చానిని కంటోగ్రీలులో పెట్టుకొనవలసిన అవసరం ఎంతైనాఉందని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక నిర్దిష్టమైన సూచన నేను చేయదలచుకొన్నాను. ఎక్కడైనా బాక్‌వర్డ్ క్లాస్ వారినుంచిగాని, ఎస్ సీలు ఎస్.టీ.ల నుంచిగాని లోన్ అప్లికేషన్ బ్యాంకులకు పోయిందంటే, it must be disposed off within a month. Time must be fixed. If anybody is not following, the penal consequences must follow. ఆ విధంగా చట్టబద్ధంగా మనం చర్యలు తీసుకొంటేనే ఈ వర్గాల అభ్యున్నతికి మనం చేస్తున్న కృషి ఫలప్రదమవుతుంది లేకపోతే అది నిష్ప్రయోజనమే అవుతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇకపోతే ఓల్డ్ ఏజ్ పర్సన్స్‌కు, గ్రుడ్డివారికి, వికలాంగులకు పించన్ ఇచ్చేందుకు ఇంకా ఎక్కువ డబ్బును కేటాయించి వారికి ఉదారంగా సహాయం చేయవలసిన అవసరం వుందనికూడా మనవి చేస్తున్నాను. ఇకపోతే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుక్రింద ఉన్న హాస్టల్స్‌గురించి చెప్పవలసివస్తే కొన్ని హాస్టల్స్‌లో విద్యార్థులలో ఒక విధమైన ఇన్‌డిసిప్లైన్ వచ్చింది, కొన్ని హాస్టల్స్‌లో స్టాఫ్‌లోకూడా ఒక విధమైన ఇన్‌డిసిప్లైన్ వచ్చింది. ఈరెండు వర్గాలయొక్క సంఘర్షణ ఫలితంగా హాస్టల్ వ్యవస్థనే కూకటివేళ్లతో లేవదీయడానికి ఒక విధంగా మనం దోహదం చేసినవారమవుతాము కాబట్టి ఈ వ్యవస్థను చక్కబరచడానికి దానిపై కంట్రోలు ఏర్పాటుచేయవలసిన అవసరం వుందని అమాత్యవర్యుల దృష్టికి తెస్తున్నాను. ఇక ఉమెన్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ డిమాండ్స్ విషయంలో ఇదివరకే మిత్రులు వెంకట్రామయ్యగారు చేసిన సూచనతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే హిందూ సక్సెషన్ యాక్ట్ క్రింద lady is not being considered as a coparsner. According to certain rules she cannot be considered. She has been considered as class I heir. By making certain statutory changes she

must be made on par with coparsner. She must have certain share with the male member. ఈవిధంగా చట్టం చేస్తే స్త్రీల అభ్యుదయానికి మనం ఎంతో కృషిచేసిన వారమవుతామని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఇక గిరిజన సంక్షేమ విషయంలో ఒక సూచన చేయదలిచాను. ఈనాడు ఏ లంబాడీ తండాకు పోయి చూసినా వాళ్లలో ఒక విధమైన ఎవేకెనింగ్ వచ్చింది. మా పిల్లలు చదువుకొనడానికి అవకాశం కల్పించండి, మా దగ్గర స్కూలు పెట్టండి, మా అభివృద్ధికి కొన్ని కార్యక్రమాలు చేయండి అని ఈనాడు వాళ్లు అడుగుతున్నారు. కాని పరిమితమైన వనరులే వున్నందున అన్ని కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకుండా ఉంది. కాబట్టి కేంద్రంనుంచి తగిననిధులుపచ్చేట్లు ప్రయత్నించేసి లంబాడీ తాండలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :—అధ్యక్షా, బేక్‌వర్డు క్లాస్ వెల్ఫేర్, హరిజన్ వెల్ఫేర్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్, మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలకు చెందిన మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ మీద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలిచాను. ఇంతకు ముందు ఈ డిమాండ్సుపై మాట్లాడిన చాలామంది కొన్ని సూచనలు చేయడమే కాకుండా దానికి తోడుగా ఈ కులవ్యవస్థ గురించి మాట్లాడడం జరిగింది. ఇది అనుకోకుండా చెప్పుకోకుండా చెప్పుకొనే విధంగా జరుగుతున్నది. ఇంతకుముందు సమరసింహా రెడ్డిగారు మాట్లాడుతూ ఆర్టికల్స్ 38, 43, 45, 46 లను కోట్ చేస్తూ ఎకనమికల్లీ బేక్‌వర్డు క్లాసెస్‌ను కూడా చూడాలని చెప్పారు. వారికి నేను వేరుగా చెప్పవలసిన పనిలేదు. ఈనాడు ప్రభుత్వం ఎకనమికల్లీ బేక్‌వర్డు క్లాసెసును కూడా చూస్తూనే ఉంది. వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తూనే ఉన్నారు. కాని ఎకనమికల్లీ బేక్‌వర్డు క్లాసెస్‌తో పోలుస్తూ ఫండమెంటల్ రైట్స్‌లో ఉన్న ఆర్టికల్ 16 ప్రకారం ఈనాడు హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఉన్న అవకాశాలను మనం ఓవర్‌లుక్ చేయడానికి మాత్రం వీలులేదన్న విషయం వారికి తెలియంది కాదు. This is a must. In fundamental rights the Government is bound to do it. దాని విషయంలో మాత్రం చేసినా చేయకపోయినా అది ప్రభుత్వానికి ఉన్న వనరులను బట్టి ఉంటుంది. కాని వీరి విషయంలో మాత్రం తప్పకుండా చేయవలసిన అవసరం ఉంది. అయితే ఈనాడు సమాజంలో కుల ప్రాతిపదికపై హరిజనులుగాని, గిరిజనులుగాని వాళ్ళు ఎంత ఉన్నత పదవులలో ఉన్నా, వారు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు అయినా, రాజకీయ నాయకులు అయినా వాళ్ళను తక్కువ చూపు చూసిన అనుభవాలు స్వయంగా అనుభవంలో లేకపోలేదు. ఈనాడు ఈ సమాజంలో కులం పేరు అనేది లేకుండా అందరినీ సమానంగా చూస్తే ఈ కులం పేరు పెట్టుకొని రిజర్వేషన్స్ కావాలని కోరుకునే ఆళ హరిజనులకుగాని, గిరిజనులకుగాని, వెనుకబడిన కులాలవారికి గాని లేదు. ఈనాడు హిందూ వ్యవస్థలో, ఈ సమాజంలో కరడుగట్టిన కుల వ్యవస్థ అన్నది పురాతన కాలం నుంచీ ఉంటూ వస్తున్నదే కాబట్టి, అది ఈనాడు ఒక్క సారిగా పోయేది కాదు కాబట్టి రాజ్యాంగవేత్తలు దానిని భాగా ఆలోచించి వారి

యొక్క దిగజారిన స్థితిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగంలో వాళ్ళకు కొన్ని రైట్స్ ఇస్తే వాటినిగురించి మనం మాట్లాడటం అన్నది సరిబుకాదని మనవిచేస్తూ మిగతా డిమాండ్స్ విషయంలోకి పోతున్నాను హరిజనులకు గృహవసతి కల్పించడానికి బడ్జెట్‌లో 8 కోట్ల రూపాయలుమాత్రం కేటాయించారు. నేను ప్రభుత్వంతో ఈ విషయంగురించి చాలాసార్లు మనవిచేసాను. హరిజనులకు ఇండ్లస్థలాల గురించి ప్రతిజిల్లాలోనూ ఇప్పటికే చాలాకేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఇండ్లస్థలాల పంపిణీ జరగకపోతే గ్రామాలలో హరిజనులు చాలా నిరాశతో ఉంటున్నారు. ఈ రూ. 8కోట్లు సరిపోవు. కాబట్టి ప్రతిజిల్లాకూ ఒక కోటి రూపాయలైనా ఇవ్వాలని మీద్వారా మరొకమారు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేషన్ 20పర్సంట్ మార్జిన్ మనీ ఇస్తున్నారు తప్ప బ్యాంక్స్ లోఅప్పగేట్ చేయడంలేదు అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 20 పర్సంట్ మార్జిన్ మనీ ఏదైతే శాంక్షన్ చేస్తున్నారో అది తప్పకుండా ఉపయోగపడేటట్లుగా బ్యాంక్స్ ద్వారా అప్పు ఇప్పించే ఏర్పాటు ప్రభుత్వం గ్యారంటీ తీసుకొని చేస్తే బాగా ఉంటుంది. ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌లోని డబ్బు వేరలకు ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి. కనుక అది ప్రభుత్వం చేయాలని మనవి చేస్తున్నాను. మార్జిమమ్ 5,000 రూపాయలు అనే దానిని రూ. 25,000 ల వరకు పెంచాల్సిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. హరిజనులకు శిక్షణ కార్యక్రమాలు లెయిలరింగ్ లోపల, లెదర్ గూడ్స్ లోపల చేస్తున్నారు. 40 రూపాయలు స్టైపెండ్ ఇస్తున్నారు. దానిని 100 రూపాయలకు పెంచాలని మనవిచేస్తున్నాను. హరిజనులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి ఆరు వేల రూపాయలు ఇన్‌కం ఉండేటటువంటిది 12 వేల రూపాయలవరకు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి వున్నది. ఈ నాడు మామూలు క్లర్క్‌కుకూడా 12 వేల రూపాయలు ఇన్‌కం వస్తున్నది హాస్టల్స్. 100 హాస్టల్స్ శాంక్షన్ చేశారు. ఆ శాఖ మంత్రివర్యులకు అభినందిస్తున్నాను. హాస్టల్ భవనాలు సరిగా లేవు. భవనాలుసరిగా లేక గ్రామాలలో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం వున్నది. 1704 హాస్టల్స్ ఈ నాడు రాష్ట్రం మొత్తంలో ఉంటే 804 హాస్టల్స్‌కు బిల్డింగ్స్ లేవు. 207 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. 900 హాస్టల్స్ భవనాలు కూడా నిర్మాణం కావలసి వున్నది. కొంతమేరకు గ్రామాలకు ఇచ్చి బిల్డింగ్స్ తప్పకుండా గ్రామాలలో కన్స్ట్రక్షన్ అయ్యేటట్లు చూడవలసిందిగా మనవిచేస్తున్నాను. షెడ్యూల్డ్ ఏరియాస్ ఉండే ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. షెడ్యూల్డ్ కాస్టులకు కూడ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఎస్.సి. లకు రాష్ట్రం మొత్తం మీద ఒకటే పాఠశాల వున్నది. కరీంనగర్, జమ్మిగుంటలో వున్నది. వాటిని విస్తృతంగా చేయాలని మనవిచేస్తున్నాను. వృద్ధాప్య పింఛనులు గ్రామాలలో చాలామంది నిరుపేదలు, మునిలివారు దిక్కులేనటువంటి వారు చాలామంది ఉన్నారు. రూ. 846 లక్షలు శాంక్షన్‌చేశారు.ఈ బడ్జెట్‌సరిపోదు.30 రూపాయలవరకు పెంచితేఈనాడుగ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదవృద్ధులు కృతజ్ఞులుగా ఉంటారని మనవి చేస్తున్నాను

5.20 a.m.

వికలాంగులకు పునరావాసం. 1981 వ సంవత్సరం అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరములో మన రాష్ట్రంలో చాలా పథకాలు వేశారు. రు. 50 లక్షలు బడ్జెట్ ఈ నాడు కేటాయించారు. ఈ వికలాంగులకు స్కాలర్ షిప్స్ శాంక్షన్ చేశారు. 5వ తరగతి వరకు 25 రూపాయలు. 6,7 తరగతికి 30 రూపాయలు. చదువుకోకుండా గ్రామాలలో వికలాంగులైన పిల్లలు ఉన్నారు. వారికి సహాయం అందజేయాలని మనవి చేస్తున్నాను. పంచార న్యాయస్థానాలు 5 మాత్రమే ఉన్నాయి. 5 సరిపోవు, ప్రతి జిల్లాలో కనీసం సంచార న్యాయ స్థానాన్ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. గృహ నిర్మాణ కార్యక్రమం గురించి రు. 400 నుంచి 1000ల వరకు పెంచారు. 400 రూపాయల పక్కాయిళ్లు గార్మీణాలలో అమలు జరగడం లేదు. ఇబ్బందులు అవుతున్నాయి. అటువంటి పథకాలు కేంక్ చేసి నిర్మాణం చేయాలని మనవి చేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఎడ్మినిస్ట్రేషన్ గురించి ఒక మాట చెప్పదలచుకొన్నాను. జిల్లాలో జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉంటారు. ఎడ్మినిస్ట్రేషన్ హాస్టల్స్ అన్నీ చూడడం కష్టంగా ఉంటుంది కనుక ప్రతి తాలూకాలోను వారికి సబార్డినేట్ ఆఫీసర్స్ను ఏర్పాటుచేసి ఎడ్మినిస్ట్రేషన్ చేస్తే బాగా ఉంటుంది. హాస్టల్స్ బోర్డర్స్కు యిచ్చేది వేరుగా వున్నది. డే స్కాలర్స్కు యిచ్చేది స్కాలర్ షిప్స్కు యిచ్చేది వేరుగా వున్నది. చాల డిఫరెంట్గా వున్నది. హాస్టల్స్లో వున్నా లేకపోయినా అందరికి సమానంగా యివ్వాలి. హాస్టల్లో వారికి ఎకామడేషన్ యివ్వలేకపోతున్నాము. హాస్టల్ సీట్ యివ్వలేకపోతున్నాము. అది యివ్వనందుకు వారికి ఈ విధంగా యివ్వాలి. హరిజన వాడలో కమ్యూనిటి హాల్ కట్టే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది.

ఫ్రైజిల్ గురించి ఒక మాట చెప్పదలచుకొన్నాను. లంబాడీ తండాలు ఊరికి చాల దూరంగా ఉంటాయి. అక్కడికి రోడ్స్ వుండవు. లంబాడి తండాలు ఉండే చోట్లకు రోడ్స్ వేయాలి. మంచినీళ్ల బావి ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది. స్త్రీలకు మహిళా మండలులు అక్కడక్కడ ఉన్నాయి గాని అవి యాక్టివ్గా పని చేయడం లేదు. అటువంటి వాటిలో యాక్షన్ తీసుకోవాలి. స్పెసిఫిక్ కేస్ తమ ద్వారా మంత్రిగారికి అందజేస్తున్నాను. వరంగల్ జిల్లా పరకాలతాలూకాలో జరిగిన సంఘటన. ఈ రోజే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హరిజనులకు గ్రామ పంచాయితీ లాండ్ ఎక్వయిర్ చేసి యిస్తే పంచాయితి నుంచి పర్మిషన్ యిచ్చి యిళ్ల నిర్మాణం జరిగితే ఈనాడు 9 యిళ్లు ఉంటే వాటిని డిస్మాంటిల్ చేయాలని ప్రభుత్వ ఆర్డర్. వేదవారికి యిండ్లు యివ్వాలి, యిళ్ల స్థలాలు యివ్వాలి అని అనేటప్పుడు గత 15 సంవత్సరాల పైబడి వారు ఉంటే ఈ నాడు డిస్మాండిల్ చేయడం అనేది శోచనీయం. అది మీ ద్వారా మంత్రి గారికి అందజేస్తున్నాను. దానికి ఎస్యూరెన్స్ యిచ్చి వారికి యిళ్ళ స్థలాలకు సెక్యూరిటి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—అధ్యక్షా, మీరు యిచ్చిన కొద్ది టైమ్‌లో విమర్శ జోలికి పోవడం లేదు. గతంలో విమర్శించినది ఉపయోగపడలేదు, వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు నామినల్ అయిపోయింది. మా బోటి వారికి కూడ అది ఉన్నదో లేదో తెలియని పరిస్థితి. గతంలో రెండు డిపార్టుమెంట్‌లు కలిపి ఒక మినిస్టర్‌కు ఒప్పజెప్పితే—టూరిజం, వుమెన్ వెల్ ఫేర్ –రెండు కలిపి టూరిజంకే పెట్టిందని నా అనుమానం. ఎందుకు అనుమాన పడుతున్నామంటే గతంలో పెట్టిన బడ్జెట్ ఏమిచేశారు, ఎట్లా ఉపయోగపడిందనే రిపోర్టులేదు. ఎవ్వరు కూడ గతంలో ఈ పనులు చేశాము, ఎంత సక్సెస్ అయింది, ఎంత ఫెయిల్ అయిందనే రిపోర్టు ఉండాలి. ఉంటేనే భవిష్యత్తులో ఏమి చేయగలము అనేది అలోచిస్తాము. నామినల్ అయిందనేది నా మాట కాదు. నా విమర్శకాదు, అందరు స్త్రీల విమర్శ, అధికారయుతంగా ఒక ఇన్‌ఫర్మేషన్ యిస్తున్నాను. మద్రాసులో ఆల్ ఇండియా పర్జా తంత్రా వుమెన్ కాన్‌ఫరెన్సు అని జరిగింది. ఆల్ ఇండియా స్త్రీల విషయం సర్వే కోసం ఒక కమిటిని నియమించారు. ఆ కమిటి చైర్మన్ వీణా ముజుందార్ ఆ కాన్‌ఫరెన్స్‌ను యినాగరేట్ చేయడానికి వచ్చినప్పుడు ఆమె రిపోర్టు యిచ్చారు. స్వతంత్రం వచ్చిన మొదట్లో స్త్రీల విషయంలో ప్రభుత్వం కనీస శ్రద్ధ కనపరచింది. అది రోజు రోజుకు తీసించి, నిర్లక్ష్యం చేయబడి ఈ రోజుకు నామినల్‌గా కూడ ప్రభుత్వ దృష్టిలో ఈ కార్యక్రమం లేదని ఆ సర్వేలో తేలిందని స్త్రీలు అనుకుంటున్నారని చెప్పింది. కొన్ని వేల మందిలో ఒక స్త్రీ కూడ ఈ వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ ఉపయోగాన్ని అందుకోలేకపోయింది. అందించలేకపోయిందని చెప్పింది స్త్రీలు తమ రక్షణ సమస్యపై చాల తీవ్రంగా ఆలోచించి, గందరగోళ పడి, ఆవేశపడి ఏ మార్గం తోచక అగమ్యంగా వున్నారు. ఈస్థితే కొనసాగితే మన సమాజానికి చాల ప్రమా ం వాటిల్లుతుందని చెప్పారు. ఆమె చెప్పిన మాటలే ఆ స్త్రీ ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో. తెలియజెప్పే స్థితిలో గవర్నమెంట్‌లో లేదని ఆమె అన్నది. అందువల్ల ఆమె పెంచే బిడ్డలకు, ఆమె సంరక్షించే సమాజానికి ఏ డైరెక్షన్ యివ్వలేని స్థితిలో ఆమె ఉండడంవల్ల అత్యాచారాలు, అరాచక ధోరణిలో సమాజానికి ఒక పద్ధతి, సాంప్రదాయం ఏదీ లేకుండా పోయే పరిస్థితి వున్నది. ఇది తొందరగా పర్జలు, ప్రభుత్వం గమనిస్తే మంచిదని లేకపోతే వర్తమాదం అని చెప్పింది. ఇంతటి ప్రాముఖ్యత గల విషయాన్ని ఈ రోజు ఈ బడ్జెట్‌లో ఏమి చేశాము అనేది చూసుకొంటే నామినల్ అనడానికే కాదు, ఆసలు చూడడానికే యిష్ట పడడం లేదనే విషయాన్ని ఆవేదనతో తెలియ జేసుకుంటున్నాను.

నా సూచనలు కొన్ని ఉన్నాయి. వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ ఇప్పుడు చేస్తున్న తీపని, ఈపద్ధతే సరైనదికాదు. ఈ పద్ధతినే మార్చాలిఅని చెపుతున్నాను. అది ఎట్లా? మహిళా మండలులు వున్నాయి అన్నారు. ప్రాసుకున్నారు ఉన్నా యని లేవని నేనెందుకు అనడం, ఉన్నాయి. అవి చాలా నామినల్‌గా ఉన్నాయి. ఒక ప్రసిడెంటు ఉంటుంది, వాటికి, అంతే, తియితే, యీ మహిళా

మండలులకు మీరు ఇచ్చిన ఆర్థిక వనరులు ఏమిటి? మీరు చేస్తున్న కార్యక్రమం ఏమిటి? ఈ రెండు ప్రశ్నలు వేసుకుంటే మీకువచ్చే సమాధానం–ఏమీ లేదనే. కేవలం ఇవి భోజన మండలులుగా వున్నాయి తప్ప మరేమీ లేదు. ఇంక, అంతర్జాతీయ మహిళా సంవత్సరం అన్నారు. డబ్బా కొట్టుకోవడం తప్ప దీని వలన సాధించింది గాని, మహిళాలోకాన్ని ఉద్ధరించింది గాని ఏమి లేదు. అన్ని చోట్ల కొరకు వుపయోగించు కుంటున్నారు. ఈనాడు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వున్న సంబంధం వోటు సంబంధం తప్ప మరేమీ లేదని ప్రజలు అంటున్నారు –ఇంకా కొంత కాలం చూస్తాం, తర్వాత ఈవోటును పొయ్యి వెలిగించుకోడానికి వుపయోగిస్తాం అంటున్నారు. ఇది చాలా సీరియస్‌గా తీసుకొండి. కాబట్టి, యీ మహిళా మండలులలో ప్రజా ప్రతినిధు కు ప్రాతినిధ్యం ఇచ్చి–ఆయా గ్రామాలలో యీ మహిళా మండలులు ఆ గ్రామ స్త్రీలకు సేవ చెయ్యడానికి, ఆర్థిక, వృత్తి కేంద్రాలను నడపడానికి, బాలవాడీలు నడపడానికి అధికారాన్ని ఇవ్వండి, అలాగే వనరులు కూడా ఇవ్వండి, వ్యవసాయ కూలీల పిల్లల నుంచి అవసరమైన వారి పిల్లలకు బాలవాడీలు, మెషిన్స్ పెట్టి, కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన వారికి వృత్తి ప్రసాదించే విధంగా వనరులు అధికారాలు యీ మహిళా సంఘాలకు ఇవ్వాలి. అలాగే వృద్ధులైన మహిళలు వున్నారు. బ్రతకడానికి ఏ ఆధారము లేని వారున్నారు. వారు పెన్షన్ పొందవలసిన వారు, వారి వివరాలు సేకరించి, గవర్నమెంటు ద్వారా వారికి పెన్షన్ అంద జేయాలి. ఇలాంటి వర్గాలు యీ మహిళా మండలుల ద్వారా ఆరిగేటట్లు ఏర్పాటు చేస్తే, ఇవి యాక్టివేజ్ అయి, ఆయా గ్రామాలలో వుండే మహిళలకు సేవ చెయ్యడానికి వీలవుతుంది పంచాయతీలకు వున్న అధికారాలు దాదాపుగా వీరికి కూడా వుంటే, మహిళల సంరక్షణకు యీ మహిళా మండలులు వుపయోగపడే వీలు వున్నది. ఈ మహిళా సేవా సంఘాలుగా, మహిళా సంరక్షణ కేంద్రాలుగా పని చేసే విధంగా తీర్చి దిద్దాలని, ఆ విధంగా డైరెక్షన్ ఇవ్వాలని, ఇప్పుడు వున్న పద్ధతి పూర్తిగా మానుకోవాలని నేను కోరుతున్నాను. 5-30 p.m

రెండవది–కొందరు మనుషులకు వ్యక్తిగతంగా సహాయం చేసి, మా మహిళా మండలులు ఇదిగో ఇంత ముందుకు వచ్చాయి అంటే చాలదు, కోటాను కోట్ల స్త్రీలు అనేక బాధలతో వున్నారు, ప్రభుత్వంలో ఒక మహిళ దీనికి సంబంధించి మంత్రిగా వున్నప్పుడు ఆమె మహిళల యొక్క సామాజిక అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడానికి ప్రయత్నించాలి. కొందరు వ్యక్తులకు సహాయం చేసి, మహిళ లందరికీ చేసేశామనుకోవడం పొరబాటు, ఉదాహరణకు అనాధల కేంద్రం పెట్టారు, ఎంతమంది అనాధలను మీరు చేర్చుకున్నారు? మీరు చేర్చుకున్నది ఇంకా తక్కువ, వారి వివరాలు సేకరించి, ఎక్కువ మందిని చేర్చుకుని, వారికి వృత్తులు కల్పించడం, వారి ఆరోగ్యం బాగుచెయ్యడం, ఇతరతా వారు బ్రతికేందుకు అవకాశాలు కల్పించడం అవసరం. ఇందుకు మహిళా మండలులను వుపయోగించుకోవచ్చు. అప్పుడే వారికి సేవ చేసినట్లు అవుతుంది. అందువలన, ఇప్పుడున్న పని విధానాన్ని సైడ్ ఆఫ్ ఫంక్షనింగ్–మారాలి. ఇది మారాలంటే

—ఇప్పుడు రాష్ట్రంలో అనేక మహిళా సంఘాలు ఉన్నాయి, వాటి సహకారం తీసుకుని, ఒక కమిటీని వెయ్యండి, ఆ కమిటీలో చర్చించి, కొత్త పద్ధతి, స్కీమ్ను చర్చించి, వాటిని అమలు జరపడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి తప్ప, పాతకాలంలో ఇంత ఇచ్చాము, ఇప్పుడు ఇంత యిస్తున్నాము అనే విధంగా సమాధానం చెప్పడంవలన ప్రయోజనం లేదు.

అలాగే, ప్రసూతి కేంద్రాలు ఎక్కువ చెయ్యాలి, ఇది మహిళా డిపార్టుమెంటు ఒక్కదానివల్ల అయ్యే పనికాదు. ఆరోగ్య శాఖ కూడా యీ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఒక్క మహిళా డిపార్టుమెంటే మహిళలను ఉద్ధరించగలదనుకోవడం అబద్ధం. అనేక డిపార్టుమెంట్సు కో ఆర్డినేషన్తో ఇది జరగాలి. సంపద ఉత్పత్తిలో స్త్రీల పాత్ర తీసుకుంటున్నారు. స్త్రీలు శ్రమ చేస్తున్నారు. వారి శ్రమ ఫలితం, సేవ అంతా సమాజం పొందుతున్నది, కాబట్టి సమాజానికి సంబంధించిన అన్ని డిపార్టుమెంట్సుకు స్త్రీల బాగోగులకు సంబంధించిన బాధ్యత అప్పగించాలి. ప్రతి ప్రాథమిక కేంద్రంలోను ఒక లేడీడాక్టరును నియమించాలని ఇప్పుడయినా ఒక జీ. ఓ. ఇస్యూ చేయ్యండి. మూడు నాలుగు తాలూకాలకు కలిపి ఒక లేడీ డాక్టరు అని గాకుండా, తప్పనిసరిగా ప్రతి ప్రాథమిక కేంద్రంలోను ఒక లేడీ డాక్టరును నియమించాలి, ఆ యా చుట్టుపక్కల గ్రామాలలోని స్త్రీల ఆరోగ్యావసరాలను ఆమె చూడాలి. అట్లా మీరు అందించలేకపోతే, నాటు మంత్రసానులున్నారు. కొడవలితో బొడ్లు కోస్తున్నారు. వారికి అవసరమైన ట్రెయినింగ్ యిచ్చి, మందులు సప్లయ్చేసి, వేల్లు వర్కర్ మాదిరిగా పార్ట్టైమ్ ఏర్పాటు చేసి, కనీసం 80 రు.ల చొప్పున ఇచ్చి వెయ్యవచ్చును.

ఇంక, స్త్రీలకు ఆస్థి హక్కు ఇవ్వడం విషయమున్నది. ఇది సెంట్రల్ గవర్నమెంటు చేసేది కాబట్టి, యీ హౌస్ దానికి సంబంధించి తీర్మానం చేయడం అవసరమని కోరుతున్నాను, ఆస్థిలో సమాన భాగం స్త్రీల హక్కుగా చట్టం చేయవలసిందిగా ఒక తీర్మానం చేసి యీ హౌస్ ద్వారా పంపించాలి. అలాగే, ప్రతి స్త్రీ ఆత్మ రక్షణ నిమిత్తం ఎన్.సి.సి. లాగా, స్కూల్సులో ఆత్మ రక్షణ కోర్సు ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. ఇదివరకు కూడా యీ విషయం చెప్పాము. అమలు చెయ్యలేదు.

ఇంక, మరుగుదొడ్ల సమస్య చాలా తీవ్రంగా వున్నది. ఇది పాముూషిక సమస్య, పంచాయితీకి అధికారం ఇవ్వండి, పంచాయితీకి డబ్బు కేటాయించి వారు మరుగు దొడ్లు కట్టేందుకు చర్యలు తీసుకోమనండి. అవయినా కట్టించ పోతే దేశంలోని ఆడవారి ఓట్లు పొయ్యిలో పెట్టి, మీపై రాళ్ళు వేస్తారు పూలు వెయ్యరు అని చెబుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ బి. సైదయ్య (గజ్వెల్) :—అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ను నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. గత సంవత్సరం బడ్జెట్ సమావేశ సమయంలో నాకు యాక్సిడెంట్ అయింది. బస్సులో చోటు

లేక లారీపై వస్తుండగా, లారీ బోల్తాపడింది. నా కాలు విరిగింది. గాంధీ హాస్పిటల్‌లో అయిదు నెలలు ఉన్నాను. క్వార్టర్సులో మూడు నెలలు వున్నాను. ఇంతవరకు నేను మాట్లాడడానికి అవకాశం లేకపోయింది. నా కాలిపై నిలబడడానికే అవకాశం లేకపోయింది. చనిపోయే వాడిని, మీ పెద్దల పుణ్యంవలన, భగవంతుని దయవలన బ్రతికాను. మళ్ళీ అసెంబ్లీకి వచ్చాను. ఈ సోషల్ వెల్ ఫేర్ డిమాండును బలపరుస్తున్నాను. హరిజనులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల వారికి సంబంధించిన కొన్ని విషయాలు ఈ సమయంలో మీ దృష్టికి తీసుకురావలయు ననుకుంటున్నాను. హరిజనులకు అధికారులు, ఊరిబయట అమ్మాంబాపతు భూములు ఇస్తున్నారు. మీరు కట్టిన 1800 ఇళ్లు నివశించడానికి పనికి రావు. దర్వాజాలు, సైన పెకులు పీక్కుపోయారు. ఊరిబయట కాకుండా, ఊరిలో, నివశించడానికి వీలయ్యే ఇళ్లు వారికి కట్టించ వలసిందిగా కోరుతున్నాను. నేను ఎప్పుడూ మాట్లాడలేదు. కొంచెం అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు ఇండ్ల స్థలాలపై రు. 1800 లు ఇస్తున్నారు. ఈ డబ్బుతో పనులు కావడంలేదు. డబ్బు ఇవ్వడంలేదు, ఇండ్లు శాశ్వతంగా ఉండడం లేదు. సోషల్ వెల్ఫేర్ నుంచి రు. 200 లు, సంచి బియ్యం మొత్తం రు. 400 లు ఇస్తున్నారు. సంతోషం. అవి ఊరికే పోతున్నాయి. వెంగళ రావు గారి సైం నుంచి నేను చెబుతున్నాను ప్రతి సంవత్సరం కొన్ని గ్రామాలు తీసుకుంటుంటే ఐదు సంవత్సరాల్లో పూర్తి అవుతుంది చెన్నారెడ్డి సాబ్ కాలంలో చదువుకున్న హరిజనులకు గిరిజనులకు ఉద్యోగం లేకపోతే రు. 70 లు కాని రు. 100 లు కాని ఇస్తామని చెప్పారు. రేడియోలోను పేపర్లలోను మాత్రమే ఇవన్నీ వస్తాయి. లిడ్‌కాప్ గురించి బాగా చెకింగ్ చేయండి. అందులో హరిజనులు ఎంతమంది ఉన్నారో చెకింగ్ చేయండి. మేనేజింగ్ డైరక్టరు హరినారాయణ అని ఉన్నారు. ఆయనకు తోళ్ల గురించి తెలుస్తుందా? ఇ అవు తోలా, బర్రె తోలా దేని తోలు ఆనేది తెలియని వాళ్లు అందులో ఉన్నారు. బావనాయనకు ఏమి తెలుస్తుంది? అందులో తప్పకుండా హరిజనుణ్ణి వేయాలి అని సూచిస్తున్నాను. వాళు ఈ సైం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వీరారెడ్డి (అమరచింత):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఎస్ టి ల సంక్షేమ, స్త్రీ సంక్షేమం పద్దులును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో జరుగుతున్న అవకతవకలు మీ దృష్టికి తెస్తున్నాను. రు. 3600 లు పర్మనెంటు ఎసెట్స్ ఉంటే ఎస్ సి లకు కాని ఎసి లకు కాని ఇండ్ల స్థలాలు ఇవ్వకూడదని ప్రస్తుతం అమలులో ఉన్నది. హడ్కో స్కీము కింద రు. 4000 లు ఇస్తున్నారు. నాలుగు గొర్రెలు, రెండు బర్రెలు ఉన్నా రు. 3600 లు చాటిపోతుంది. అటు వంటి వారికి కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వకూడదంటే న్యాయమైన విషయం కాదు. హడ్కో స్కీము కింద రు. 2000 లు స్వంతం, రు. 2000 లు లోను ఇచ్చి రు. 4000 లకు ఇల్లు కట్టుకునే అవకాశం ఇస్తున్నాము. ఇప్పుడున్న స్కీము

కింద రు. 1800 లు స్వంతంగా తెచ్చుకోవాలి. ఎక్కడనుంచి తెచ్చుకుంటారని ఈ రకంగా స్కీము తయారు చేసారని అడుగుతున్నాను. మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ఇండ్ల స్థలాలకు రు.8 కోట్లుకేటాయించారు. దానిని 15–20 కోట్లకు ఐనా పెంచాలని కోరుతున్నాను. అత్మకూరులో 15 సంవత్సరాలుగా ఎస్ సి హాస్టలు ఉంది. దానికి పర్మనెంటు భవనం మంజూరు చేయాలని కోరుతున్నాను. అది ఎప్పుడు పడిపోతుందో అని ఇన్‌మేట్స్ భయపడుతున్నారు. దాని రిపేర్సుకు 20 వేల రూపాయలు మంజూరు చేయాలని కోరుతున్నాను. లంబాడి తండాకు ఒక బోర్వెల్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వితంతువులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదు ఇది చాలా అన్యాయం కనుక భర్తలు కోల్పోయిన అనాధలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బి. తిరుమలయ్య:—అధ్యక్షా, సభ వారి యెదుట నున్న సాంఘిక సంక్షేమ, వెనుక బడిన తరగతుల సంక్షేమ, ఎన్‌టి సంక్షేమ, స్త్రీ సంక్షేమ పద్దులను నేను బలపరుస్తున్నాను. కొన్ని సూచనలు మాత్రం చేయదలచాను. హరిజనుల స్థితిగతులు అందరికి తెలిసినవే. ఈ సభలో ఎంతోమంది మాట్లాడుతూ హరిజనులకు సౌకర్యాలు కావాలని చెబుతారు. అవి హరిజనులకు మాత్రం అందడం లేదు. అన్నీ హరిజనులకే పోతున్నాయని పేపర్లలో వస్తున్నాయి. హరిజనులకు ఇంత బడ్జెటు ఎలాట్ ఐనదని పేరే కాని అక్కడకు పోయి చూస్తే ఏమి కనపడదు. ఇక్కడ మాట్లాడిన పెద్దలందరూ తమ తమ నియోజకవర్గంలో హరిజనులకు జరగవలసిన సౌకర్యాలు కరుగుతున్నాయా అనేది చూడాలని కోరుతున్నాను. హరిజనులు మానవులు కారా, హిందువులు కారా అని అడుగుతున్నాను.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

హరిజనులకు ఇచ్చే ఇండ్ల స్థలాలు ఎక్కడనో ఊరికి దూరంగా ఇస్తున్నారు. ఇచ్చేవి కూడా సక్రమమైన పద్ధతిలో ఇవ్వడం లేదు. మేము ఎన్‌సి వెళ్ళేరు కమిటీలో వెళ్లి చూసినప్పుడు మాకు ప్రత్యక్షంగా తెలిసింది. రు. 1800 లు పెట్టి కట్టిన ఇండ్లు కూలిపోయాయి. గిరిజనులను కాని సైంటిస్ట్స్ కాని ఎస్.సి. లకు కాని ఒక్క గ్రామంలో కూడా పూర్తిగా జరిగింది లేదు. ఎన్‌సి సైనాన్సు కార్పొరేషను మార్జిన్ మనీ ఇచ్చినా బాంకులు డబ్బు ఇవ్వడం లేదు. కొన్ని వందల మందిని కార్పొరేషనులో వేసారే కాని ఎన్‌సి లకు ప్రయోజనం కలగడం లేదు.

శ్రీ ఇ. అయ్యవు రెడ్డి:—ముఖ్య మంత్రి గారు ఏకగ్రీవంగా రామాయం పేట నియోజకవర్గం నుంచి ఎన్నికైనందున సభ వారి తరపున వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రతిపక్షాల వారికి మేము ఎంతో ధాంక్స్ చెప్పవలసిన అగత్యం ఉంది. పాపం ముఖ్యమంత్రి గారు ఏకగ్రీవంగా

r Grants.

-వడానికి సహకరించినందుకు మా పార్టీ తరపున అభినందనలు తెలుపు

Vol. III

No.

(శ్రీ టి. అంజయ్య(ముఖ్యమంత్రి):—నేను ఏమి చెప్పాలో తెలియడం లేదు.

(శ్రీ ఎం. ఓంకార్ :—ముఖ్యమంత్రిగారు చేయవలసిన వని సరిగా చేయండి, షంగా ఉండి, ప్రతిపక్షాల సహకారంతో ప్రజల సమస్యలను తీర్చండి.

(శ్రీ టి. అంజయ్య :—ఇది నంతోషమైన విషయమే. మా పార్టీ వారు 5-50 p.m.
అప్పొజిషన్ పార్టీస్ అందరూ కలిసి అన్‌ఆపోజ్‌గా నన్ను తీసుకువచ్చారు. దీనితో నా బాధ్యత యింకా పెరిగింది. ఎందుకనగా వారు కో ఆపరేషన్ యిచ్చినందుకు. నేను ముఖ్యమంత్రి పదవిని చేపట్టినప్పటి నుంచి ఆ ప్రయత్నం చేస్తున్నాను. అప్పొజిషన్ వైస్‌లీడర్ ఎంత అనే మాటను అన్నందుకు ఫీల్ చేశాను. అప్పొజిషన్ వారు 1,2 మంది వున్నా నిజమైన మాట వున్నట్లయితే, సత్యము మాట్లాడినట్లయితే, రూలింగ్ పార్టీ నుంచి ఎవరు మాట్లాడినా వానికి గౌరవం యివ్వాలి. అందరూ చెప్పిన వాటిని పరిష్కారం చేయడం నా బాధ్యత. శి టరమ్స్ అసెంబ్లీ సభ్యుడిగా వున్నాను. తరువాత ముషీరాబాద్ నియోజక వర్గం నుంచి నరసింహారెడ్డి గారి చేతిలోనే ఓడిపోయాను. 27 ఫిబ్రవరి నాడు ఓడిపోయాను మరల 27 మార్చికి ఆ దినము సోమవారం—ఇందిరాగాంధి గారు నన్ను రాజ్యసభ సభ్యుడిగా చేశారు, అపొజిషన్ వారు అన్నారు. ఆయన రాజ్యసభ మెంబరుగా వుండి ఎట్లా ఈ హౌస్‌లో పార్టిసిపేట్ అని అన్నట్లు పేపర్సులో చూశాను. ఫిబ్రవరి 16 నాడు రాజ్యసభా సభ్యత్వానికి రాజీనామా చేశాను. వారు అన్నదానిలో కరెక్టునెస్ కన్పించలేదు నాకు. ఈ హౌస్ కాకపూర్వమే రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేయాలనుకొన్నాను. 16 న రిజైన్ చేశాను. నా రిజిగ్నేషన్‌కి యాక్సెప్టు చేశారనేది తమకు కూడ తెలుసు. అన్ని పార్టీల వారు నన్ను అన్‌అపొజ్డుగా తీసుకువచ్చారు. అప్పొజిషన్ పార్టీల వారు నన్ను దూరం పెట్టినా నేను వారిని దూరం పెట్టేది లేదు. వారు అప్పుడప్పుడు గొడవ చేస్తేనే బాగుంటుందనుకొనడం బాగుండదు, గొడవ ఎందుకు చేయాలి? ప్రజాస్వామ్య పద్ధతిలో వారు వేది చెప్పినా అమలుకాకపోతే అమలు చేసే బాధ్యతను తీసుకొంటాను అని చెప్పాను.

మిస్టర్ స్పీకర్:— గొడవ లేకపోతే ప్రెస్ వారు బాధ పడతారు.

(శ్రీ టి. అంజయ్య :—వారు చెప్పే దానిలో సత్యము వున్నపుడు అన్నింటికీ యాటిచేషన్ అవసరం లేదు. నా బ్రతుకు అంతా ట్రేడ్ యూనియన్స్ లీడర్‌గా వుండి యాటిచేషన్స్ తీసుకువచ్చాను. ఏదైనా చెప్పినపుడు అమలు చేయడం వీలవుతుందా లేదా చూడాలి. ఆర్థిక పరిస్థితులు చూసుకోవలసి వుంటుంది. వారు చెప్పినవన్నీ మంత్రి కాని, ముఖ్యమంత్రి గాని చేయడానికి కాదు. సివిల్ అడ్మినిస్ట్రేషన్ వుంది. అందరినీ కాన్ఫిడెన్స్ లోకి తీసుకొని వారికి నచ్చచెప్పి చేయవలసిన అవసరం వుంది. వారి కోఆపరేషన్ తీసుకోంటూ

మాట్లాడుకొంటూ పోతున్నాము. వారి కో ఆపరేషన్ తప్పక తీసుకొంటూ మేము చేసే కార్యక్రమాలలో పాల్గొనాలని కోరుతున్నాను. ...కుంటారని

(చప్పట్లు)

శ్రీ వి.బి. తిరుమలయ్య:- ఎస్.ఎఫ్.డి.ఎ 20 పెర్సంటు మార్జిన్ మనీ యిస్తామన్నారు. ఖాదీ బోర్డు వారు సబ్సిడీ యిస్తామంటున్నారు. హరిజనులకు, గిరిజనులకు ఆర్థిక సహాయం అందించడానికి అధికారుల చుట్టూ తిరగవలసి వస్తున్నది. ఇండివిడ్యుల్‌గా 5 లేక 10 మందికో లోన్స్ యివ్వడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి):- అధ్యక్షా, వెనుకబడిన వారినుద్ధరించడం కోసం ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడం చాలా ప్రశంసనీయం. ఆదివాసీలుగా ఉండే చాకలి, మంగలి, మెదరి, గొల్లలు కూడా పారిధాన్యం ఇచ్చారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కొన్ని చోట్ల చాకళ్లు బట్టలు ఉతకడానికి కరువు పరిస్థితులలో నీరులేదు, వనపర్తిలో తాగడానికే నీరులేదు. అక్కడ 40, 50 చాకళ్లయిండ్లు వున్నాయి. వారికి అక్కడ దోబీఘాట్ కట్టాలని కోరుతున్నారు. మహిళా సంక్షేమం. వనపర్తిలో ఏ మహిళా సంక్షేమ కార్యక్రమం అమలుజరగడంలేదు. అక్కడ ఒక కుట్టుపని కేంద్రాన్ని పెట్టడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వం అక్కడి ప్రజల ప్రశంసాపాత్రమవుతుంది. ఆ ప్రకారం ఈ సంవత్సరం నిధులను కేటాయించాలి అని కోరుతున్నాను. సాంఘిక సంక్షేమం. ఎస్.సి. హాస్టల్స్ వున్నాయి. పద్మనాభరాజుగారు సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగావుండగా మధునాపురం, శ్రీరంగాపురం వెల్లటూరులలో 3 చోట్ల హాస్టల్స్ యిస్తామన్నారు. ఇప్పటి మంత్రి రంగారావుగారు యిస్తామన్నారు. ఆ హాస్టల్స్‌ని యిస్తే వారికి కృతజ్ఞతలు తెల్పుకొంటాను. ప్రభుత్వాన్ని అడిగి ఎందుకు హాస్టల్స్‌ని తీసుకురావడంలేదు అని అక్కడి మా ప్రజలు అంటున్నారు. ఈ మూడుచోట్ల ఎస్.సి. హాస్టల్స్ ఈ సంవత్సరమైనా యిస్తారని ఆశిస్తున్నాను. బలహీనవర్గాలవారు యిళ్లు కట్టుకొనడానికి యిస్తున్న రు.400 అను రు.1000 లకు పెంచారు నా శాలూకాలో 860 యిండ్లు కట్టారు. ఆన్నీగుడిపెలు. రు.1000 లు యిచ్చినందుకు అందరూ ప్రశంసిస్తున్నారు. మెచ్చుకొంటున్నారు. ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెల్పుతున్నాను. హోడ్‌కో స్కీము క్రింద కొత్త కోటలో 60 ఇండ్లు తీసుకొని ఆర్ అండ్ బి కి అప్పగించారు. వారు సక్రమంగా పని చేయడం లేదు. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటుకు అప్పగించి త్వరగా పని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ట్రైబల్ వెల్‌ఫేర్. నా దగ్గర 75 తండాలు వున్నాయి. ఒక్కొక్క దానిలో 100 ఇళ్లు వున్నాయి. 500 జనాభా వుంది. ఒక్క చోట పాఠశాల లేదు. ఆశ్రమ పాఠశాల పెట్టాలని కోరుతున్నారు. వనపర్తి ప్రూపరీ లో ఎస్.టి.హాస్టల్ పెట్టడానికి శ్రద్ధ తీసుకొని ఈ సంవత్సరమే మంజూరు యిస్తారని మనవిచేస్తున్నాను.